


నిత్యానుష్ఠాన వార్తల విజయానికి

# నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక

21st ANNIVERSARY 2004-2025 వసంతాల అక్షరోద్యమం

శుక్రవారం 13-02-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 21 సంచిక : 271 రూ॥ 6.00







# బండెడు బకాయిలు.. పిడికెడు వసూలు?




## సివిల్ సప్లై అధికారుల తీరు..మిల్లర్లకు రివాజు?



TELANGANA STATE CIVIL SUPPLIES CORPORATION LIMITED



మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి






చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888

## కమిషనర్ చౌహాన్ బదిలీకి కారణం ఆ నోటీస్ ఏనా?

- కొండలా పేరుకు పోతున్నా అధికారులు పట్టించుకోరు!
- కోడిగుడ్డంత వసూలు చేసి గొప్పలు చెప్పుకుంటారు?
- జీతాలు లక్షల్లో తీసుకుంటారు... కమీషన్లు కోట్లలో వెనకేసుకుంటారు?
- తిమింగాలాలటువంటి బకాయి మిల్లర్లపై కేసులు తక్కువ?
- చిన్న చిన్న బకాయి మిల్లర్లపై కేసులు ఎక్కువ?

- పై స్థాయిలో జరిగే నిర్ణయాలు మిల్లర్లకు లీక్ చేస్తుంటారు?
- పరోక్షంగా మిల్లర్లను కాపాడుతుంటారు?
- మన్నుతిన్న పాములా అమాయకం వెళ్లబోస్తుంటారు?
- తెలంగాణలో బాయిల్డ్, రా రైస్ మిల్లులు మొత్తం 3309!
- 12 సంవత్సరాల కాలంలో 800 మంది మిల్లర్లపై కేసులు నమోదు?
- కేసుల్లో వున్న కిరి కిరి విచిత్రం?
- అధికారులు చెప్పినట్టు అవినీతికి పాల్పడితే కేసులుండవు?
- నిజాయితీ గా ఉంటామనే మిల్లర్లపై కేసులు నమోదు?
- అధికారులకు సహకరించని వారిపైనే అధికంగా కేసులు నమోదు?
- అవినీతి అధికారులపై మిల్లర్లు వేసిన కేసులపై చర్యలుండవు?




## "మత్‌లబ్"క్యాహే"మంత్రి"జి?

### "మంత్రి గారు" జగిత్యాల జిల్లా మిల్లర్లపై ఎందుకంత ప్రేమ?

### 1000 కోట్ల బకాయిలు ఉండగా మళ్లీ 2025 2026 వానాకాలం పంట 700 కోట్ల వడ్లు ఎలా కేటాయించారు?

### ఆ కొంతమంది మిల్లర్ల పైనే ఎందుకు అంత ప్రేమ?

### త్వరలో మీ "నేటిధాత్రి"లో ఎక్స్‌క్లూజివ్‌గా

- 2022-2023 సంవత్సరంలో పెద్ద ఎత్తున బకాయి పడిన మిల్లర్లు 314 మంది
- కమిషనర్ చౌహాన్ తయారు చేసిన రిపోర్ట్ లో స్పష్టంగా చర్యలకు ఆదేశాలు?
- పర్యవ సానం కమీషనర్ చౌహాన్ బదిలీ?
- గతంలోనూ ఇదే జరిగింది..ఇద్దరు కమిషనర్ల కు స్థాన చలనం జరిగింది.
- 314 మంది మిల్లర్లు 540000 మెట్రిక్ టన్నుల ప్యాడి మాయం చేసినట్టు చౌహాన్ నివేదికలో తెలిపారు.
- వారిపై 25% పెనాల్టీతో రికవరీ చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.
- బకాయిలు చెల్లిస్తేనే వడ్లు ఇవ్వాలని సూచించారు?
- నివేదిక తయారుకు కమిషనర్ చౌహాన్ కు బహుమానం స్థాన చలనం!

**హైదరాబాద్, నేటిధాత్రి:**

సివిల్ సప్లయ్ శాఖను గాడిలో పెట్టలేరా? పెట్టే అవకాశంలేదా? ఆ శాఖను గాడిలో పెట్టడం పాలకుల వల్ల కావడం లేదా? గత పదేళ్లు అంతే, ఇప్పుడూ అంతేనా? సివిల్ సప్లై శాఖ ఏమైనా తేనె తుట్టెనా? కదిలిస్తే, పాలకులకు ఏమైనా ఇబ్బందా? రైస్ మిల్లర్లు, అధికారుల కలిసి ఆడుతున్న నాటకాలు పాలకులకు తెలియదా? ముఖ్యంగా ఆ శాఖ మంత్రులకు తెలియదా? సివిల్ సప్లై శాఖ అంటే అంత ఉదాసీనత ఎందుకు? రైతులను మోస్తున్నారు? ఇటు ప్రభుత్వాన్ని మోసం చేస్తున్నారు? అయినా పాలకులకు కనిపించడం లేదా? జరుగుతున్న వ్యవహారం చూస్తూ వదిలేస్తున్నారా? ఇబ్బడి ముబ్బడిగా పెరుగుతున్న బకాయిలు కనిపించడం లేదా? కొండలా పెరుగుతున్నా వసూలు చేయడం ఇష్టం లేదా? ప్రభుత్వానికి జోక్యం చేసుకునే సమయం లేదా? అధికారులు పాలకులను తప్పుదారి పట్టిస్తున్నారా? ఇంతకూ ఏం సివిల్ సప్లైశాఖలో ఏం జరుగుతోంది? ఆరా తీసేవారే లేరా? ఆ శాఖ మీద దృష్టిపెట్టిన కమీషనర్లకు ఎందుకు స్థాన చలనాలు జరగుతున్నాయి. అసలు ఆ శాఖలో వున్న లోతులు తెలుసుకునే లోపే కమీషనర్లను ఎందుకు మార్చుతున్నారు. తాజాగా కమీషనర్ చౌహాన్‌ను కూడా ఇదే పరిస్థితుల్లో మార్చారా? ఒకప్పుడు సివిల్ సప్లై శాఖ అంటే ఉద్యోగులకు అంత క్రేజ్ లేదు. పాలకులు అంత దృష్టిపెట్టాల్సిన పని లేదు. కాని ఇప్పుడు రెవిన్యూ శాఖను మంచి పోయిన సివిల్ సప్లై గురించి పాలకులు కావాలనే పట్టించుకోవడం లేదా? గతంలో లాగానే అందులో ఏమీ లేదనుకుంటున్నారా? సివిల్ సప్లై మీద లోతుగా అద్యయనం చేయాలన్న ఆలోచన కూడా పాలకులులేదా? ఎందుకంటే గత పదేళ్ల కాలం నుంచి సివిల్ సప్లైశాఖలో బకాయిలు కొండలా పేరుతుకుపోతున్నాయి. సుమారు 25 వేల కోట్ల రూపాయల వరకు బకాయిలున్నట్లు తెలుస్తోంది. ఆ బకాయిలు వసూలు చేస్తే రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడానికి వీలౌతుంది. రాష్ట్ర ప్రభుత్వం మిగులు బడ్జెట్‌లోకి వెళ్తుంది. అయినా పాలకులు ఆ దిశగా దృష్టిపెట్టడం లేదు? కారణం తెలియడం లేదు? తెలంగాణ వాప్తంగా సుమారు 3వేలకు పైగా రైస్ మిల్లులున్నాయి. అందులో మెజార్టీ రైస్ మిల్లులు పారాబాయిల్డ్ మిల్లులున్నాయి. కొన్ని దశాబ్దాలుగా పాతుకపోయిన ఆ మిల్లర్లదే హవా. తెలంగాణలో సాగు విస్తీర్ణం గణనీయంగా పెరిగిన తర్వాత పంటలు విపరీతంగా దిగుబడులు రావడంలో అనేక మిల్లుల ఏర్పాటు జరిగింది. సంవత్సం మొత్తం పని వుండేంత వరి పండుతోంది. అలా అటు ప్రభుత్వానికి ఎంతో ఆదాయం సమకూరుతుంది. కాని అది ఖజానాకు చేరడం లేదు. కేవలం మిల్లర్లు, అధికారుల జేబుల్లోకి చేరుతోంది. ఇదంతా బహిరంగ రహస్యమే? అయినా ఎటు వంటి చర్యలు వుండవు. అసలు ఆ దిశగా


మిగతా 12లో




# నేటిధాత్రి

తెలుగు వార్తా పత్రిక

21st ANNIVERSARY 2004-2025 వసంతాల అక్షరోద్యమం

శుక్రవారం 13-02-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 21 సంచిక : 271 రూ॥ 6.00







- గతంలో మిశ్రమ ఫలితాలిచ్చిన సర్వేలు
- వార్డు స్థాయిలో ఓటర్ల మనోగతం తెలుసుకోవడం కష్టం
- సర్వేలు సాధారణంగా రాష్ట్రవ్యాప్త ట్రెండ్‌నే సూచిస్తాయి
- మహిళా ఓటింగ్ పెరగడం కాంగ్రెస్‌కు అనుకూలం కావచ్చు
- ఉచితబస్సు, మహిళలను కోటీశ్వరులను చేసే పథకాలు పనిచేసే అవకాశం




చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888


# సర్వే ఫలితాలు ఎంతవరకు నిజమవుతాయి?

- గెలుపు శాతం పెరగకపోతే వచ్చే రేవంత్ జాగ్రత్త పడక తప్పదు
- బీఆర్ఎస్ రైజింగ్ ఎంతవరకు సాధ్యమో తేల్చనున్న ఫలితాలు
- గత ఎన్నికల్లో 90శాతం బీఆర్ఎస్ కైవసం
- స్థానిక ఫలితాలు సాధారణంగా అధికార పార్టీకే అనుకూలం
- బీజేపీకి వచ్చేదీ, పోయేదీ ఏమీ లేదు
- అనుకున్న విజయం సాధిస్తే రేవంత్‌కు ఢోకా వుండదు

హైదరాబాద్, నేటిధాత్రి:

అధికశాతం పోలింగ్ నమోదైనప్పుడు ప్రజల్లో ప్రజాస్వామిక చైతన్యం అత్యధికంగా వున్నట్లు అ ర్థం. ఇదే సమయంలో అధికారంలో వున్న పార్టీ పట్ల వ్యతిరేకత కూడా అధిక పోలింగ్ శాతం నమోదుకు కారణమనేది సాధారణ అంచనా. అంటే తక్కువశాతం ఓట్లు పోలయ్యాయంటే అధికారంలో వున్న ప్రభుత్వ పనితీరుపై ప్రజల్లో సంతృప్తి వ్యక్తమవుతున్నట్టు పరిగణించడం సర్వసాధా రణం. అయితే ఇది అన్ని సందర్భాల్లో నిజమవుతుందనుకోవడానికి వీల్లేదు. చాలా సందర్భాల్లో అత్యధికశాతం ఓట్లు పోలయినప్పుడు, అధికార పార్టీ థంపింగ్ మెజారిటీతో మళ్లీ అధికార పగ్గాలు చేపట్టిన సంఘటనలు మనదేశంలో చాలా సందర్భాల్లో జరిగాయి. ఇప్పుడు అసలు విషయానికి వస్తే, ఫిబ్రవరి 11న తెలంగాణలో మొత్తం 123 పట్టణ స్థానిక సంస్థలకు జరిగిన ఎన్నికల్లో మొత్తం 73.01% ఓటింగ్ నమోదైంది. మొత్తం మహిళా ఓటర్లలో 73.39%, పురుష ఓటర్లు 72.63% తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. 2020లో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో మొత్తం ఓటింగ్ 70.26% నమోదు కాగా, వీరిలో సుమారు 69.94% మహిళా ఓటర్లు, 70.26% పురుష ఓటర్లు. పోలింగ్‌శాతం పరంగా పరిశీలిస్తే గత ఎన్నికలకంటే ఈసారి సుమారు మూడుశాతం ఎక్కువ పోలింగ్ జరిగింది. ఇక మహిళల ఓటింగ్‌ను పరిశీలిస్తే 3.45% పెరగడం ఇక్కడ కీలకం. అదేవిధంగా పురుష ఓటర్లు కూడా 2.89% అధికంగా గతంతో పోలిస్తే ఓటింగ్‌లో పాల్గన్నారు. మొత్తంమీద పరిశీలిస్తే ఓటింగ్ పరంగా ప్రజల్లో ప్రజాస్వామ్య చైతన్యం పెరుగుతున్నదనేది సుస్పష్టం! ఇదొక సానుకూల పరిణామం.

ఎన్నికలు జరిగిన వెంటనే పోల్‌సర్వేలు ప్రకటించడం పరిపాటి. ఎవరి అంచనాలు వారివి. ఎవరు అనుసరించే విధానం వారిది! కొన్ని సందర్భాల్లో సర్వేలన్నీ ముక్త కంఠంతో చెప్పిన అంచనాలు తారుమారైన సందర్భాలు చాలానే వున్నాయి. అందువల్ల సర్వే ఫలితాలను కేవలం ఒక "హెచ్చరిక"గా పరిగణించడం సముచితం. సర్వేలు అనుకూలంగా వచ్చిన పార్టీలు ఆనందం వ్యక్తం చేయడం, ప్రతికూలంగా వచ్చిన పార్టీలు వాటిని తప్పుల తడకలుగా కొట్టిపారేయడం సహజమే. ఉదాహరణకు 2021లో వరంగల్, ఖమ్మం జిల్లాలోని పట్టణ స్థానిక సంస్థలకు జరిగిన మినీ ఎన్నికల్లో అప్పటి అధికార టీఆర్ఎస్ (బీఆర్ఎస్)దే ఆధిపత్యమని చెప్పిన అంచనా నిజమైంది. 2020లో 120 మున్సిపాలిటీల్లో టీఆర్ఎస్ హవా నడుస్తుందని పేర్కొన్న సర్వే అంచనా ప్రకారం109 స్థానాల్లో పార్టీ విజయం సాధించింది. ఆవిధంగా ఈ రెండు సందర్భాల్లో సర్వే అంచనాలునిజమయ్యాయి. అదే 2020 జీహెచ్ఎంసీ ఎన్నికల్లో వీటి అంచనాలు తల్లక్రిందులు కావడం గమ నార్హం. టీఆర్ఎస్‌కు తిరుగులేదని ఇవి అంచనా వేయగా, అప్పటివరకు 4సీట్లు మాత్రమే వున్న బీజేపీ ఏకంగా 48 స్థానాల్లో గెలుపొందడం, బీఆర్ఎస్ 99 నుంచి 55కు పడిపోవడం చరి త్ర. ఈ సర్వేలు జీహెచ్ఎంసీ ఓటర్లలో వస్తున్న మార్పును పసికట్టలేకపోవడం గమనార్హం.

ఎందుకని ఈవిధంగా సర్వే అంచనాలు ఒక్కోసారి తల్లక్రిందులవుతాయన్న ప్రశ్న ఉదయించడంసహజమే. తెలంగాణ సమాజంపై నిర్వహించిన ఒక సర్వే ప్రకారం, ఓటర్లపై మద్యం పంపిణీ 62%, డబ్బు పంపిణీ 32% బలీయమైన ప్రభావం చూపుతున్నాయని వెల్లడైంది. ఇవి సరిగ్గా పోలింగ్‌కు ఒక్కరోజు ముందు చోటుచేసుకోవడం వల్ల సర్వేలు ఓటర్లలో వచ్చే ఈ మార్పును పసికట్టలేవు. ఇక మున్సిపల్ ఎన్నికలు వార్డుల వారీగా జరుగుతాయి. ఒక్కోవార్డు విస్తీర్ణం చాలా తక్కువ. ఇక్కడ తిరుగుబాటు అభ్యర్థులు పార్టీల కతీతంగా వ్యక్తిగతంగా మంచి పలుకుబడి వున్న అభ్యర్థులు, వార్డుల్లో నెలకొన్న స్థానిక పరిస్థితులు ఓటర్లను ప్రభావితం చేస్తాయి. అదీకాకుండా సర్వేలు నిర్వహించినప్పుడు చాలా మంది పట్టణ ప్రాంత వోటర్లు తమ మనోగతం బయటకు వెల్లడించరు. పైకి ఒకటి చెప్పినా వ్యక్తిగత అభిప్రాయం భిన్నంగా వుండవచ్చు. ఇటువంటి వారి నాడిని పసికట్టడం కష్టం. అందువల్ల సర్వేలను ప్రస్తుత ట్రెండ్ ఏవిధంగా వున్నదనేదాన్ని విశాలదృక్పథంతో అవగాహన చేసుకోవాలి తప్ప, ఇవే నిజమని గుడ్డిగా విశ్వసించడం సమంజసం కాదు. గ్రామీణ స్థాయి నుంచి రాజధాని వరకు ఓటర్లకు ఒకేవిధమైన ఆలోచనాధోరణి వుండదు. పల్లెల్లో ఓటర్లపై స్థానిక అభ్యర్థి పలుకుబడితో పాటు సంక్షేమ కార్యక్రమాల అమలు ప్రభావం చూపితే, మున్సిపల్ పరిధిలో ఓటర్లు మౌలిక సదుపాయాలు, పారిశుద్ధ్యం వంటి అంశాలకు ప్రాధాన్యమిస్తారు. అదే కార్పొరేషన్లలో మౌలిక వసతులు, రవాణా సదుపాయాలపై దృష్టి కేంద్రీకరి స్తారు. జీహెచ్ఎంసీ స్థాయిలో రవాణా, వైద్యసదుపాయాలు, నీటి సరఫరా వంటి అంశాలు ప్రాధాన్యత వహిస్తాయి.

2026 మున్సిపల్ ఎన్నికల్లో అత్యధికంగా 73.01% పోలింగ్ జరగడం, ముఖ్యంగా మహిళా ఓటర్ల సంఖ్య గతంలో కంటే 3.45%, ఇదే సమయంలో పురుషులకంటే ఎక్కువ నమోదు కావడం ఈ సారి ఎన్నికల్లో కీలకం. మొత్తం ఓటింగ్ గతం కంటే మూడుశాతం ఎక్కువ నమోదైంది. సర్వే ఫలితాలు సాధారణంగా రాష్ట్రవ్యాప్తంగా వున్న వేవ్‌ను వెల్లడిస్తాయి తప్ప, వార్డు స్థాయిలో ఓడర్ల నాడిలోని గతిశీలతను అంచనా వేయడం కష్టం. ముఖ్యంగా తటస్థ ఓటర్ల నాడిని పట్టడంచాలా కష్టం. గ్రామీణ ఓటర్లతో పోలిస్తే పట్టణ ఓటర్లు తమ అభిప్రాయాలను అంత తేలిగ్గా బ హిర్గతం చేయరు. దీనికి తోడు ధనబలం ఎట్లాగూ వున్నది. చివరిక్షణంలో అప్పటివరకు వున్న గాలివాటును ఒక్కసారిగా మార్చివేయగలదు. ఈసారి యాదాద్రి భువనగిరి జిల్లాల్లోని చౌటుప్పలల్ మున్సిపాలిటీలో అత్యధికంగా 91.91 ఓట్లు పోలవగా, నందికొండ మున్సిపాలిటీలో అతి త క్కువ అంటే 59.68% ఓట్లు పోలయ్యాయి. కార్పొరేషన్లలో అతితక్కువ ఓట్లు 59.12% పోలయింది నిజామాబాద్ కార్పొరేషన్‌లో! ఈసారి ఓటింగ్‌లో ఒక విచిత్ర ట్రెండ్ కనిపిస్తోంది. కార్పొ రేషన్ స్థాయిల్లో తక్కువ ఓట్లు పోలయితే, మున్సిపల్ స్థాయిల్లో అత్యధిక ఓటింగ్ నమోదవడం గమనార్హం.

మొత్తంమీద సర్వేల సారాంశం కాంగ్రెస్‌కు పూర్తి అనుకూలంగా వుండగా, ఉత్తర తెలంగాణలో ముఖ్యంగా కరీంనగర్, నిజామాబాద్‌ల్లో బీజేపీకి విజయావకాశాలున్నట్లు తేల్చాయి. 9 కార్పొరేషన్లలో ఏడు కాంగ్రెస్ హస్తగతం చేసుకుంటుందని స్పష్టం చేశాయి. మున్సిపాలిటీల్లో కూడా 65- 85 వరకు కాంగ్రెస్ కిందికే వెళతాయని సర్వేల అంచనాలు. ఇక బీజేపీ రెండు కార్పొషన్లలో గెలిచే అవకాశముండగా, ఏఐఎంఐఎం కింగ్‌మేకర్ కానున్నదని సర్వేలు తేల్చాయి. బీఆర్ఎస్‌కు ఒక్క కార్పొరేషన్ కూడా దక్కే అవకాశం లేదని వీటి అంచనా. గత ఎన్నికల్లో దాదాపు 90% సీట్లను ఈ పట్టణ ప్రాంతాల్లో గెలుచుకున్న బీఆర్ఎస్ ఆ పట్టును ఇంకా కొనసాగించాలని గట్టిగా ప్రయత్నించింది. ఈ ప్రయత్నంలో ఆ పార్టీ ఎంతమేర విజయం సాధిం స్తుందనేది 13వ తేదీ కౌంటింగ్‌లో తేలనుంది. ఈసారి పురుషులకంటే అత్యధికంగా మహిళలు అధికంగా ఓటింగ్‌లో పాల్గనడం రేవంత్ ప్రభుత్వం కల్పించిన ఉచితబస్సు సౌకర్యం, మహిళలను కోటీశ్వరులను చేయాలన్న ఉద్దేశంతో స్వయం సహాయక గ్రూపులకు పెట్రోల్ బంకుల ఏర్పాటు, ఆర్టీసీ అద్దె బస్సుల కొనుగోళ్లలో సహాయం చేయడం వంటివి సానుకూల ఫలితాలిచ్చాయని చెప్పాలి. మహిళా ఓటర్ల సంఖ్య పెరిగిందంటే కచ్చితంగా అది అధికారపార్టీకి సానుకూల సంకేతంగా పరిగణించాలన్నది చరిత్ర చెబుతున్న సత్యం. అయితే ఇక్కడ ఒక్క సత్యాన్ని గుర్తుంచుకోవాలి. అధికారంలో

ఉన్నపార్టీకే స్థానిక ఎన్నికల ఫలితాలు అనుకూలంగా వుంటాయి. కాకపోతే ఈ సానుకూలతా శాతా న్ని బట్టి రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో అధికార పార్టీ భవితవ్యాన్ని కొంతమేర అంచనా వేయవచ్చు. మరోమాటలో చెప్పాలంటే ప్రస్తుత ఓటర్ల నాడిని బట్టి భవిష్యత్తులో అది ఏవిధంగా మార బోతున్నదనేది అంచనా వేసుకొని ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవచ్చు.

ఈ ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు చాలా కీలకం. బీఆర్ఎస్ గెలిస్తే, మరింత ఉత్సాహంతో రేవంత్ ప్రభుత్వంపై తమ దాడులను మరింత పెంచి, వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపునకు వ్యూహాత్మకంగా ముందుకెళ్లవచ్చు. ఒకవేళ ఫలితాలు ప్రతికూలంగా వస్తే, రాష్ట్రంలో క్రమంగా తెలంగాణ సెంటిమెంట్ తగ్గుతోందని, హరీష్, కేటీఆర్‌ల నాయకత్వ పటిమ అధికా రాన్ని కైవసం చేసుకునే స్థాయికి చేరుకోలేదన్న స్పష్టమవుతుంది. అధికారంలో ఉన్న కాంగ్రెస్‌కు పరిస్థితి సానుకూలంగా వుంటుంది కనుక అధిక స్థానాలకంటే, ఎన్నిశాతం స్థానాల్లో విజయం సాధించామన్నది ప్రధానాంశంగా వుంటుంది. పంచాయతీల్లో మాదిరిగానే 50-60శాతంగా ఇవి వున్నట్లయితే, రాబోయే అసెంబ్లీ ఎన్నికలకు పార్టీని మరింత బలోపేతం చేసుకోక తప్పదు. 80-85 శాతం మధ్య విజయం సాధిస్తే, ప్రస్తుతం సానుకూలత ఉన్నదని, దీన్ని ఇలాగే కొనసాగేలా వ్యవహరించాలన్న సూచన ఇమిడి వుంటుంది. రెండు కార్పొరేషన్లలో విజయావకాశాలున్న బీజేపీకి వచ్చింది లేదు పోయిందీ లేదు. ఎంఐఎం కొన్ని కార్పొరేషన్లలో కింగ్‌మేకర్ కావడం, ఆ పార్టీ క్రమంగా ఎదుగుదలను సూచిస్తోంది. ఏ స్థానమైనా ఒక్కసారి ఎంఐఎం సొంతంగా గెలుచుకు న్నదంటే, ముస్లిం అనుకూల విధానాలు అనుసరించే కాంగ్రెస్ కూడా అక్కడ కాలు మోపడం కష్టం. ఇది అర్థం చేసుకోకుండా ఇంకా బుజ్జగింపు రాజకీయాలు చేయడం కాంగ్రెస్ పార్టీ దౌర్భాగ్యం.

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి,చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి


"నేటిధాత్రి" 21వ వసంతపు తోరణం

చరిత్రను చెప్పాలన్నా, ఆ చరిత్రను నిక్షిప్తం చేయాలన్నా కావాల్సింది "అక్షరం"

"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో "20 మైలు రాళ్లు" దాటుకొని ముందుకు సాగుతూ, తెలుగు రాష్ట్రాల గుండెను వింపుకొని, తడి ఆరని అక్షరాలు మోసుకుంటూ పత్రికా ప్రయాణం సాగిస్తూ "21 వ వసంతం" లోకి దిగ్విజయంగా అడుగిడుతుందని సగర్వంగా చెబుతున్నాము.

"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో మీరు ఇప్పటివరకు అందించిన, అందిస్తున్న సహాయ, సహకారాలు మునుముందు కూడా ఇలాగే కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ....

మీ కట్టా శివ సుబ్రహ్మణ్యం, సీఈఓ, నేటిధాత్రి డిజిటల్ మీడియా, 8520007444

21st ANNIVERSARY 2004-2025 వసంతాల అక్షరోద్యమం

మీ కట్టా రాఘవేందర్ రావ్, సీఈఓ, నేటిధాత్రి దినపత్రిక, 9908658888, 8297779999



# నేటిధాత్రి

తెలుగు వార్త పత్రిక

శుక్రవారం 13-02-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 21 సంచిక : 271 రూ॥ 6.00



## న్యాయవాదులకు ఆహ్వానం

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రెండు తెలుగు రాష్ట్రాలలో 21 సంవత్సరాల అనుభవం కలిగిన "నేటిధాత్రి" పత్రికలో "లీగల్ టీం" లో చేరడానికి జిల్లాల వారీగా ఐదు సంవత్సరాల అనుభవం కలిగిన ఆశావాహులైన న్యాయవాదులకు ఆహ్వానం.

ఆసక్తి కలిగిన న్యాయవాదులు బయోడేటాను కింది నెంబర్లకు వాట్సఅప్ ద్వారా పంపించగలరు.

"నేటిధాత్రి" కార్యాలయము. రోడ్ నెం. 3, బంజరహిల్స్,హైదరాబాద్

9908658888, 9989138678, 6281849354


# మామునూరు ఎయిర్‌పోర్టు పనులు ప్రారంభించండి

- తెలంగాణ ఎయిర్‌పోర్టులకు అనుమతులు ఇవ్వండి
- కేంద్రమంత్రి రామ్మోహన్‌కు సీఎం రేవంత్ వినతి








న్యూఢిల్లీ, నేటిధాత్రి:
వరంగల్ మామునూరు ఎయిర్‌పోర్టు పనులు త్వరగా ప్రారంభించాలని సిఎం రేవంత్ రెడ్డి కేంద్రాన్ని కోరారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనలో బిజీబిజీగా ఉన్నారు. ఇందులో భాగంగా కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడితో ముఖ్యమంత్రి భేటీ అయ్యారు. రాష్ట్రంలో నాలుగు కొత్త ఎయిర్‌పోర్టుల అభివృద్ధి కోసం అవసరమైన అనుమతులు, సహాయం కోరారు. భేటీలో మామూనూరు , కొత్తగూడెం, అంతర్గాం, ఆదిలాబాద్ ఎయిర్ పోర్టు లకు సంబంధించిన పలు అంశాలు చర్చకు వచ్చాయి. మామూ నూరు విమానాశ్రయానికి భూ సేకరణ పూర్తి కావడంతో, అవస రమైన నిర్మాణ పనులు వెంటనే చేపట్టాలని కేంద్ర మంత్రికి సీఎం రేవంత్ రెడ్డి వినతి చేశారు. అలాగే, కొత్తగూడెం ఎయిర్‌పోర్ట్ కోసం పాల్వంచలో స్థలం గుర్తించినందున, ఆబ్‌స్ట్రక్షన్ లిమిట్ సర్వే, ఫీజిబిలిటీ స్టడీలు త్వరగా నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. అంతర్గాం ఎయిర్‌పోర్ట్ కోసం ప్రత్యామ్నాయ స్థలం గుర్తించినట్లు తెలిపిన సీఎం.వెంటనే అనుమతులు మంజూరు చేయాలని కేంద్రమంత్రిని కోరారు. ఆదిలాబాద్ ఎయిర్‌పోర్ట్ విషయంలో అదనంగా 249.82 ఎకరాల భూమి కేంద్ర ప్రభుత్వానికి సిద్ధంగా ఉందని సీఎం తెలియజేశారు. ఈ ఎయిర్‌పోర్ట్ నిర్మాణాన్ని ఒక సంవత్సరంలో పూర్తి చేసి, ఎయిర్‌బస్ సర్వీసులు ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. సిఎం వెంట ఎంపిలు కడియం కావ్య, మల్లు రవి తదితరులు ఉన్నారు.



## కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో రేవంత్ భేటీ

- గాంధీసరోవర్ ప్రాజెక్ట్ శంకుస్థాపనకు ఆహ్వానం
- రక్షణ భూముల బదలాయింపు చేయాలని వినతి

న్యూఢిల్లీ, నేటిధాత్రి:
మూసీ పునరుద్ధరణలో భాగంగా హైదరాబాద్‌లో నిర్మించబోతున్న గాంధీ సరోవర్ ప్రాజెక్ట్‌కు హాజరు కావాలని కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను సిఎం రేవంత్ రెడ్డి కోరారు.అలాగే ఈ ప్రాజెక్టుకు అవసరమైన రక్షణ భూములను బదలాయించాలని వేడుకున్నారు. ఢిల్లీలో సీఎం రేవంత్‌రెడ్డి రెండో రోజు పర్యటన కొనసాగుతోంది. గురువారం ఉదయం దేశ రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. ఫిబ్రవరి చివరి వారంలో నిర్వహించే గాంధీ సరోవర్ ప్రాజెక్టు శంకుస్థాపన కార్యక్రమానికి హాజరు కావాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు. ఈసా.. మూసీ నదుల సంగమ స్థలంలో కార్యక్రమం చేపడుతున్నట్లు రక్షణ మంత్రికి సీఎం వివరించారు. 1948 ఫిబ్రవరిలో మహాత్ముని చితభస్మాన్ని ఈసా.. మూసీ సంగమ స్థలిలో నిమజ్జనం చేశారని కేంద్ర మంత్రికి తెలిపారు. మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టులో భాగంగా గాంధీ సరోవర్ ప్రాజెక్టు చేపడుతున్నట్లు కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు వివరించారు. బాపూఘాట్‌ను ప్రపంచ స్థాయి విద్యా, సాంస్కృతిక, ఆధ్యాత్మిక, పర్యావరణ చిహ్నంగా నిలపనున్నట్లు కేంద్ర మంత్రికి వివరించారు.అంతకు ముందు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో భేటీ అయ్యారు. రాష్ట్ర రాజకీయాలు, పరిపాలన అంశాలపై పార్టీ పెద్దలతో చర్చించారు. దావోస్ పర్యటన, హార్వర్డ్ శిక్షణ, మున్సిపల్ ఎన్నికలకు సంబంధించిన విషయాలను వివరించారు. రేవంత్ రెడ్డి కొందరు కేంద్రమంత్రులను కలిసి రాష్ట్రానికి సంబంధించిన సమస్యలను వారి దష్టికి తీసుకెళ్తారని అధికార వర్గాలు తెలిపాయి. పార్లమెంటుకు వెళ్లి ఎంపీలను కలిసే అవకాశం ఉన్నట్లు వెల్లడించారు.



## పార్టీ వెన్నెముక కార్యకర్తలే

- ఎన్ని కార్పోరేషన్‌లు అయినా ఎగిరేది గులాబీ జెండాయే
- శేరిలింగంపల్లి నేతలతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్, నేటిధాత్రి:
హైదరాబాద్ మహానగరంలో రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో ఒకటి కాదు, ఎన్ని కార్పొరేషన్లు చేసినా ఎగిరేది

04లో

## గ్రామ పంచాయతీలకు కేంద్రం శుభవార్త..



హైదరాబాద్, నేటిధాత్రి:
గ్రామ పంచాయతీలకు 15వ ఆర్థిక సంఘం కింద రూ.387 కోట్లని కేంద్ర ప్రభుత్వం విడుదల చేసింది. మొదటి విడతగా ఇప్పటికే రూ. 259.36 కోట్లు విడుదలైన విషయం తెలిసిందే. తాజా విడతతో కలిపి మొత్తం నిధులు రూ. 646.36 కోట్లు విడుదలయ్యాయి. తెలంగాణకు 15వ ఆర్థిక సంఘం కింద సుమారు రూ. 3,000 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయి. గ్రామపంచాయతీ ఎన్నికలు పూర్తి చేసి, కేంద్రం కోరిన సమాచారాన్ని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ సమర్పించింది. ఇందుకు అనుగుణంగా విడతలవారీగా కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. ఇంకా సుమారు రూ. 2,400 కోట్లు విడుదల కావాల్సి ఉంది. గ్రామాల అభివృద్ధి కోసం పెండింగ్ నిధులను వెంటనే విడుదల చేయాలని కేంద్రానికి తెలంగాణ పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క విజ్ఞప్తి చేశారు.

## సింగరేణి సంస్థ ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన సీనియర్ ఐఏఎస్ అధికారి



హైదరాబాద్, నేటిధాత్రి:
సింగరేణి సంస్థ చైర్మన్ , ఎండీగా నియమితులైన సీనియర్ ఐఏఎస్ అధికారి డాక్టర్ జ్యోతి బుద్ధ ప్రకాష్ గురువారం హైదరాబాద్ సింగరేణి భవన్‌లో అధికారిక బాధ్యతలు స్వీకరించారు. 2002 బ్యాచ్ తెలంగాణ కేడర్‌కు చెందిన బుద్ధ ప్రకాష్ గతంలో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖకు ప్రభుత్వ కార్యదర్శిగా పనిచేశారు. రవాణా, భూమి రికార్డులు , సామాజిక సంక్షేమంలో విస్తృత అనుభవం ఆయనకు ఉంది. రిజిస్ట్రేషన్ అండ్ స్టాంపుల కమిషనర్ , ఇన్‌స్పెక్టర్ జనరల్, సర్వే సెటిల్మెంట్లు అండ్ ల్యాండ్ రికార్డ్స్ కమిషనర్ , భూభారతి ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వహించారు.









# నా పక్క పైరవీకారులు లేరు.. ఉద్యమకారులే ఉన్నారు : కవిత



## ఉద్యమకారుల కోసం మరో ఉద్యమం తప్పదు

### త్వరలోనే కొత్త రాజకీయ పార్టీ : కల్వకుంట్ల కవిత





హైదరాబాద్, నేటిధాత్రి:
తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ఉద్యమకారుల ఆత్మగౌరవ సభ చారిత్రక ఆర్టీసీ కళ్యాణ మండపంలో ఘనంగా జరిగింది. పదికి పైగా ఉద్యమ సంఘాలు, పెద్ద సంఖ్యలో ఉద్యమ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కల్వకుంట్ల కవిత కీలక వ్యాఖ్యలు చేశారు.

**"తెలంగాణ వచ్చాక కూడా ఉద్యమకారులకు అన్యాయం"**

తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ఉద్యమకారులు, అమరవీరుల కుటుంబాలకు తీరని అన్యాయం జరిగిందని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రం రాగానే ఉద్యమకారులకు గౌరవం, ఆర్థిక భద్రత, రాజకీయ అవకాశాలు వస్తాయని భావించామని, కానీ ఆ ఆశలు నెరవేరలేదని తెలిపారు.

**"బీఆర్ఎస్ లో ఉండి కూడా బాధపడ్డాను"**

"మీరు బయట ఉండి బాధపడితే, నేను బీఆర్ఎస్ లో ఉండి బాధపడ్డాను. జీ హుజుర్ అంటే అక్కడే ఉండేదాన్ని... క్యా హుజుర్ అన్నందుకే ఇక్కడ ఉన్నాను" అంటూ వ్యాఖ్యానించారు. కేసీఆర్‌ను విమర్శించాలనే ఉద్దేశం లేదని చెప్పినా, పదేళ్లు అవకాశం వచ్చినప్పుడు ఎందుకు న్యాయం చేయలేదో ప్రశ్నించాల్సిందేనన్నారు.

**రేవంత్ పై విమర్శలు**

ఉద్యమ సోయి లేని వ్యక్తి ముఖ్యమంత్రి కావడం తెలంగాణ దౌర్భాగ్యమన్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చకపోతే ప్రజలే గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఉద్యమకారుల గుర్తింపు, సంక్షేమ బోర్డు ఏర్పాటు బడ్జెట్‌లో ప్రొవిజన్ పెట్టాలని డిమాండ్ చేశారు.

**కోదండరాం, ఆకునూరి మురళిపై ప్రశ్నలు**

కాంగ్రెస్‌పై ప్రజలు నమ్మకం ఉంచడానికి కారణమైన ప్రొఫెసర్ కోదండరాం, ఆకునూరి మురళి గారు ఇప్పుడు ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. ప్రభుత్వం హామీలు అమలు చేయకపోతే స్పందించాలని సూచించారు.



**"మాది ఫక్తు రాజకీయ పార్టీ కాదు"**

త్వరలోనే కొత్త రాజకీయ పార్టీని ప్రకటించబోతున్నామని కవిత వెల్లడించారు. "మాది ఫక్తు రాజకీయ పార్టీ కాదు. తెలంగాణ అస్తిత్వాన్ని కాపాడే రాజకీయ పార్టీ. ఉద్యమకారుల అజెండాతో ముందుకు సాగుతాం" అని స్పష్టం చేశారు.

**ఉద్యమ చరిత్రను స్మరించిన కవిత**

1860లో గోండు రామ్ జీ ఉరితీయడం నుంచి, కొమురం భీమ్ పోరాటం, 1942 దొడ్డి కొమురయ్య అమరత్వం, 1969 తెలంగాణ ఉద్యమం వరకు జరిగిన చారిత్రక సంఘటనలను స్మరించారు. తెలంగాణ గడ్డ పోరాటాల గడ్డ అని పేర్కొన్నారు.

**విగ్రహాలు, గుర్తింపులపై అసంతృప్తి**

జయశంకర్ సార్ విగ్రహం కేబీఆర్ పార్క్ వద్ద పెట్టలేకపోయామని, గద్దర్, సుద్దాల హన్మంతు వంటి ప్రముఖులకు సరైన గౌరవం ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

**ప్రైవేట్ ఉద్యోగాల్లో 20% రిజర్వేషన్ డిమాండ్**

ప్రైవేట్ సంస్థల్లో తెలంగాణ బిడ్డలకు 20 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. ఉద్యమకారుల పిల్లలకు ఉద్యోగ అవకాశాలు రావడం లేదన్నారు.

**ఉద్యమకారుల గుర్తింపు కోసం యాప్**

ఉద్యమకారులను గుర్తించేందుకు ప్రత్యేక యాప్ సిద్ధం చేశామని తెలిపారు. యాప్‌లో నమోదు చేసుకున్న ప్రతి ఉద్యమకారుడి కుటుంబానికి జాగృతి తరఫున హెల్త్ ఇన్సూరెన్స్ కల్పిస్తామని హామీ ఇచ్చారు.

**"మరో ఉద్యమం చేయాల్సిందే"**

ఉద్యమకారుల కోసం మరో ఉద్యమం తప్పదని స్పష్టం చేశారు. "ఉద్యమకారులపై లాఠీ పడాలంటే ముందుగా నా మీద పడాలి. బుల్లెట్ తగలాలంటే నన్ను దాటి వెళ్లాలి" అంటూ పోరాట సంకల్పాన్ని ప్రకటించారు.

# ఢిల్లీ రిపబ్లిక్ డే పరేడ్‌లో వరంగల్ గర్ల్స్ కీర్తి పతాకం

## ఎనిమిదవ తెలంగాణ గర్ల్స్ బెటాలియన్‌లో క్యాడెట్లకు ఘన సన్మానం




నేటిధాత్రి, వరంగల్:
హనుమకొండ నగరంలోని ఎనిమిదవ తెలంగాణ గర్ల్స్ బెటాలియన్‌కు చెందిన నలుగురు క్యాడెట్లు 77వ గణతంత్ర దినోత్సవ పరేడ్‌లో న్యూఢిల్లీలో ప్రతిష్టాత్మకంగా పాల్గొని తిరిగి వచ్చిన సందర్భంగా బెటాలియన్ ప్రాంగణంలో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ డి.వి. సంతోష్ మెహర్ క్యాడెట్లను అభినందించి సత్కరించారు.
దేశ రాజధాని ఢిల్లీలో అత్యంత వైభవంగా నిర్వహించే రిపబ్లిక్ డే పరేడ్‌లో వరంగల్ గర్ల్స్ ఎంపిక కావడం గర్వకారణమని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రపతి, ప్రధానమంత్రి, త్రివిధ దళాల ఉన్నతాధికారులు, విదేశీ ప్రతినిధులు హాజరైన ఈ ప్రతిష్టాత్మక వేడుకలో తమ బెటాలియన్‌కు చెందిన క్యాడెట్లు పాల్గొనడం విశేషమని తెలిపారు.
పరేడ్‌లో పాల్గొన్న క్యాడెట్లు వేలాదిమంది గర్ల్స్ క్యాడెట్లకు ఆదర్శంగా నిలుస్తారని, భవిష్యత్తులో ఆర్మీ అధికారులుగా ఎదగాలనే వారి లక్ష్య సాధనకు ఈ అనుభవం దోహదపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. దేశ రక్షణలో భాగస్వాములు కావాలనే సంకల్పంతో కఠోర శిక్షణ పొందిన ఈ క్యాడెట్ల కృషి ప్రశంసనీయమని తెలిపారు.
ఈ కార్యక్రమంలో లెఫ్టినెంట్ డాక్టర్ సబిత, అసోసియేట్ ఎన్‌సీసీ ఆఫీసర్, పింగళి కళాశాల ఎన్సీసీ కేర్‌టేకర్ బండారి సువర్ణ, జీసీఐలు మరియు పీఐ సిబ్బంది పాల్గొని క్యాడెట్లను సత్కరించారు.
రిపబ్లిక్ డే పరేడ్ లో పాల్గొన్న క్యాడెట్లు:
సీనియర్ అండర్ ఆఫీసర్ జి. వెంకట లక్ష్మి -- పింగిల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (కర్తవ్యపథ్ పరేడ్)
సీనియర్ అండర్ ఆఫీసర్ కె. రుత్విక -- వాగ్దేవి డిగ్రీ కళాశాల (కర్తవ్యపథ్ పరేడ్)
క్యాడెట్ బి. త్రిష -- పింగిల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (ప్రధానమంత్రి ర్యాలీ)
క్యాడెట్ ఎ. భార్గవి -- పింగిల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (ఫ్లాగ్ ఏరియా)
ఈ సందర్భంగా బెటాలియన్ తరఫున క్యాడెట్లకు అభినందనలు తెలియజేస్తూ, భవిష్యత్తులో మరిన్ని జాతీయ స్థాయి కార్యక్రమాల్లో పాల్గొని బెటాలియన్‌కు మరింత కీర్తి తేవాలని ఆకాంక్షించారు.




# పోలీసులపై దురుసు ప్రవర్తన

## కాంగ్రెస్ నేత జగ్గారెడ్డిపై కేసు నమోదు

హైదరాబాద్, నేటిధాత్రి:
టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, కాంగ్రెస్ నేత జగ్గారెడ్డిపైసంగారెడ్డి పోలీసులు కేసు నమోదు చేశారు. మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ఎన్నికల విధులకు ఆటంకం కలిగించారంటూ ఆయనపై కేసు నమోదు చేశారు పోలీసులు. రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) ఆదేశాల మేరకు ఈ చర్య తీసుకున్నారు. జగ్గారెడ్డిపై సంగారెడ్డి పోలీస్‌స్టేషన్‌లో బీఎన్ఎస్ 223, 351, 352, 132, 329 సెక్షన్ల కింద కేసు నమోదు అయ్యింది.
జగ్గారెడ్డి వివరణ...
నిన్న (బుధవారం) సంగారెడ్డి పోలింగ్ బూత్ వద్ద జరిగిన సంఘటనపై ప్రెస్‌నోట్‌లో వివరణ ఇచ్చారు జగ్గారెడ్డి. నిన్న సంగారెడ్డి మున్సిపల్ ఎన్నికల్లో పోలింగ్ బూత్ వద్ద కాంగ్రెస్ నాయకుడిని సీఐ గల్లా పట్టుకొని ఈడ్చుకొచ్చి కొట్టారని తెలిపారు. తన పార్టీ నాయకుడిని రక్షించుకోవడానికి బూత్‌కు వెళ్లి సీఐని తిట్టాల్సి వచ్చిందని ఆయన పేర్కొన్నారు. ప్రత్యర్థి పార్టీ అభ్యర్థికి మద్దతుగా సీఐ... తమ పార్టీ నాయకుడిని అవమానించారని తెలిపారు. కావాలని లా అండ్ ఆర్డర్ దెబ్బతినేట్లు చేసిన సీఐని తిట్టడం జరిగిందని జగ్గారెడ్డి వివరించారు. ఈ విషయంపై పోలీసు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయవచ్చని.. కానీ పది మంది మధ్యలో తమ పార్టీ నాయకుడికి సీఐ చేసిన అవమానం పోగొట్టడానికి బూత్ దగ్గరకు వెళ్లాల్సి వచ్చిందని జగ్గారెడ్డి తెలిపారు. ఎన్నికల నిబంధనలను సీఐ లేదా తాను ఉల్లంఘించినా.. అధికారులు తగిన చర్యలు తీసుకుంటారని చెప్పారు. అందరూ దానిని స్వాగతించాలని అన్నారు. న్యాయస్థానంలో ఎవరి తప్పు, ఎవరి ఒప్పు తేలుతుందని పేర్కొన్నారు. ఈ సంఘటనను నిన్న సాయంత్రం 5 గంటలకే వదిలేశానని చెప్పారు. మరోవైపు, నిన్న సంగారెడ్డిలో జరిగిన సంఘటనను కేటీఆర్, హరీశ్ రావు, బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియాలో తిప్పారని మండిపడ్డారు. అధికారులపై జగ్గారెడ్డి దాడి చేస్తున్నారంటూ పదేపదే ప్రచారం చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే ఆరోపించారు. 'గతంలో కేటీఆర్ ఒక పోలీసు అధికారిని బూతు పదజాలంతో తిట్టారు. తెలంగాణ పోలీసులను తన్ని, తిట్టి, 'ఆంధ్రోళ్లకు పుట్టారా' అంటూ హరీశ్ రావు నీచంగా మాట్లాడారు' అని గుర్తు చేశారు. బీఆర్ఎస్ సోషల్ మీడియా ముందుగా కేటీఆర్, హరీశ్ రావు తిట్టిన విషయాలకు సమాధానం చెప్పి, ఆ తర్వాత తన గురించి మాట్లాడితే బాగుంటుందని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి హితవుపలికారు.

# రాష్ట్రంలో 44వేలకు పైగా జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు

## పారదర్శకంగా అర్హులందరికీ న్యాయం - మంత్రి పొంగులేటి



హైదరాబాద్, నేటిధాత్రి:
రాష్ట్రంలో అర్హత కలిగిన ప్రతి జర్నలిస్టుకూ అక్రిడిటేషన్ కార్డు అందేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం పూర్తి నిబద్ధతతో పనిచేస్తోందని పేర్కొన్నారు.
అక్రిడిటేషన్ కార్డుల జారీ విధానం, అక్రిడిటేషన్ కమిటీ ఏర్పాటు తదితర అంశాలపై గురువారం సచివాలయంలోని తన కార్యాలయంలో సమాచార పౌరసంబంధాల శాఖ కమిషనర్ సిహెచ్. ప్రియాంక, ముఖ్యమంత్రి సిపిఆర్‌వో జి. మల్సూర్‌లతో మంత్రి సుదీర్ఘంగా చర్చించారు. ప్రక్రియ పారదర్శకంగా, వేగవంతంగా సాగేందుకు తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు.
అక్రిడిటేషన్ కార్డుల జారీకి సంబంధించి ప్రభుత్వం ముందుగా జి.ఓ. 252 జారీ చేసినట్లు మంత్రి తెలిపారు. అనంతరం జర్నలిస్టు సంఘాలతో సమావేశమై వారి సూచనలు, అభిప్రాయాలను సవివరంగా పరిగణనలోకి తీసుకొని అవసరమైన సవరణలు చేసి జి.ఓ. 103ను జారీ చేసినట్లు వెల్లడించారు. ఈ సవరణల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా మరియు డిజిటల్ మీడియా విభాగాల్లో మొత్తం 44,706 అక్రిడిటేషన్ కార్డులు పొందే అవకాశం కలుగుతుందని తెలిపారు.
గతంలో సుమారు 23 వేల మందికి మాత్రమే అక్రిడిటేషన్ కార్డులు ఉండగా, తాజా నిర్ణయంతో దాదాపు 21 వేలకు పైగా కార్డుల సంఖ్య పెరుగుతుందని మంత్రి వివరించారు.

**విభాగాల వారీగా కార్డుల కేటాయింపు ఇలా:**
2.50 లక్షల పైగా సర్క్యులేషన్ ఉన్న 8 పత్రికలకు -- 6,256
75 వేల నుండి 2.50 లక్షల వరకు సర్క్యులేషన్ ఉన్న 24 పత్రికలకు -- 17,784
25,001 నుంచి 75 వేల వరకు సర్క్యులేషన్ ఉన్న 30 పత్రికలకు -- 3,390
15,001 నుంచి 25,000 వరకు సర్క్యులేషన్ ఉన్న 169 చిన్న పత్రికలకు -- 11,661
15 వేలలోపు సర్క్యులేషన్ ఉన్న 113 చిన్న పత్రికలకు -- 226
పీరియాడికల్స్‌కు -- 624
20 న్యూస్ ఏజెన్సీలకు -- 68

**ఎలక్ట్రానిక్ మరియు డిజిటల్ మీడియా:**
21 శాటిలైట్ ఛానళ్లకు -- 4,431
8 జాతీయ ఛానళ్లకు -- 32
100 లోకల్ కేబుల్ ఛానళ్లకు -- 200
డిజిటల్ మీడియా విభాగానికి -- 10
మొత్తం 44,706 కార్డుల్లో రాష్ట్ర మరియు జిల్లా స్థాయిలో 16,056, నియోజకవర్గ మరియు మండల స్థాయిలో 28,650 కార్డులు మంజూరు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు.
అక్రిడిటేషన్ కార్డుల జారీ ఒక నిరంతర ప్రక్రియ అని, అవసరాన్ని బట్టి మరోసారి సమావేశమై తదుపరి చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యంలో నాలుగో స్థంభంగా ఉన్న మీడియా ప్రతినిధుల గౌరవం, భద్రత, సంక్షేమం ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.

# పార్టీ వెన్నెముక కార్యకర్తలే




హైదరాబాద్, నేటిధాత్రి:
హైదరాబాద్ మహానగరంలో రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో ఒకటి కాదు, ఎన్ని కార్పొరేషన్లు చేసినా ఎగిరేది మాత్రం ఖచ్చితంగా గులాబీ జెండానేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. శేరిలింగంపల్లి నియోజకవర్గానికి చెందిన యువ నాయకుడు విజయ్ కుమార్ రెడ్డి తన అనుచరులతో కలిసి గురువారం బీఆర్ఎస్‌లో చేరారు. తెలంగాణ భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలోకేటీఆర్ వారికి గులాబీ కండువా కప్పి పార్టీలో చేరారు.
ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపారు. ఎమ్మెల్యేలు పోయినా.. పార్టీ వెన్నెముక కార్యకర్తలేనన్నారు. శేరిలింగంపల్లి ఎమ్మెల్యే పార్టీని వీడినా, కార్యకర్తలు మాత్రం చెక్కుచెదరకుండా కేసీఆర్ నాయకత్వంలోనే ఉన్నారని ప్రశంసించారు. మొత్తం హైదరాబాద్‌లోనే శేరిలింగంపల్లి నియోజకవర్గం పార్టీకి నంబర్ వన్ కోటగా నిలిచింది. స్వార్థ ప్రయోజనాల కోసం కొందరు వెళ్లినా, బంగారం వంటి కొత్త నాయకులు వందల సంఖ్యలో పార్టీలో చేరుతున్నారు. శేరిలింగంపల్లిలోని 24 డివిజన్లలో క్లీన్ స్వీప్ చేసే సత్తా మనకుందని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు.

### తెలంగాణకు కేసీఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష..

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అబద్ధపు హామీలతో అరిచేతుల వైకుంఠం చూపి అధికారం దక్కించుకుందని కేటీఆర్ విమర్శించారు. మరోవైపు బీజేపీ 12 ఏళ్లుగా తెలంగాణకు 12 పైసల పని కూడా చేయలేదని, అది 'పూజకు పనికిరాని పువ్వు' అని ఎద్దేవా చేశారు. 'వెట్టి పనికైనా, మట్టి పనికైనా మనోడే ఉండాలి' అన్న నానుడిని గుర్తు చేస్తూ, తెలంగాణకు కేసీఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష అని కేటీఆర్ పేర్కొన్నారు. నగరంలో శాంతిభద్రతలు అదుపు తప్పాయని కాంగ్రెస్ పాలనలో హైదరాబాద్ ప్రతిష్ట దెబ్బతింటోందని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. పట్టపగలే సుల్తాన్ బజార్ ఎస్‌బీఐ బ్రాంచ్‌లో దోపిడీలు, చందానగర్‌లో జ్యువెలరీ షాపులపై దాడులు, హత్యలు జరుగుతున్నాయని మండిపడ్డారు. రాష్ట్రంలో వ్యాపారాలు, వాణిజ్య సంస్థలు కుదేలయ్యాయని, కొత్త కొలువులు రాకపోగా ఉన్నవి పోయే పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు.

### డివిజన్ల వారీగా సమావేశాలు..

త్వరలో రాబోయే కార్పొరేషన్ ఎన్నికల కోసం డివిజన్ల వారీగా సమావేశాలు నిర్వహించి పార్టీని మరింత పటిష్టం చేస్తామన్నారు కేటీఆర్. ఎమ్మెల్యే లేదని భయపడకండి, మీకు అండగా నేను, తలసాని శ్రీనివాస్ యాదవ్, అరికెపూడి, కృష్ణారావు ఉంటాం. ఏ అవసరమొచ్చినా మేము అందుబాటులో ఉంటాం" అని కేటీఆర్ హామీ ఇచ్చారు.
తప్పుడు ఓటు వేస్తే ఐదేళ్ల పాటు శిక్ష అనుభవించాల్సి వస్తుందని, ఓటు వేసే ముందు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని.. ముఖ్యంగా మహిళా లోకానికి కేటీఆర్ విన్నవించారు. చదువుకున్న యువత రాజకీయాల్లోకి రావడం శుభపరిణామమని, విజయ్ కుమార్ రెడ్డి వంటి యువకులు పార్టీకి ఆస్తి అని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు తలసాని శ్రీనివాస్ యాదవ్, జగదీష్ రెడ్డి, పలువురు ఎమ్మెల్యేలు , నేతలు పాల్గొన్నారు.

# కార్మికుల హక్కుల పరిరక్షణకు పోరాటం కొనసాగుతుంది






●సార్వత్రిక సమ్మెకు వరంగల్‌లో విశేష స్పందన..
●ఆటోలో ర్యాలీగా వెళ్లి సంఘీభావం తెలిపిన ఎమ్మెల్యే నాయిని..

హన్మకొండ, నేటిధాత్రి:
కార్మికుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ కోసం ఎప్పుడూ అండగా ఉంటానని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ కార్మికుల హక్కులను బలహీనపరుస్తున్నాయని విమర్శిస్తూ వాటి రద్దు కోసం పోరాటం కొనసాగిస్తానని స్పష్టం చేశారు.
దేశవ్యాప్తంగా కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు నిర్వహించిన సార్వత్రిక సమ్మెకు వరంగల్‌లో విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా బాలసముద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, కార్మిక సంఘాల నాయకులు, కార్యకర్తలు వందలాది బైక్‌లతో ఆర్ట్స్ కాలేజీ ఆడిటోరియం వరకు ర్యాలీగా చేరుకున్నారు. అక్కడ నుంచి వేలాదిమంది కార్మికులు కలెక్టరేట్ వరకు మహా ప్రదర్శన నిర్వహించారు. ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి స్వయంగా ఆటో నడుపుతూ ర్యాలీలో పాల్గొనడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.
ర్యాలీ మొత్తం బీజేపీ ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోదీ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలతో మార్మోగింది. కలెక్టరేట్ వద్ద జరిగిన ధర్నా కార్యక్రమంలో పలువురు కార్మిక సంఘాల ప్రతినిధులు కేంద్ర ప్రభుత్వ విధానాలపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, లేబర్ కోడ్స్ అమలుతో ఉద్యోగ భద్రత తగ్గిపోవడం, ఫిక్స్‌డ్ టర్మ్ ఎంప్లాయ్‌మెంట్ విధానం విస్తరించడం, కాంట్రాక్ట్ వ్యవస్థ పెరగడం వంటి పరిణామాలు కార్మికుల జీవన భద్రతను దెబ్బతీస్తాయని అన్నారు. సమ్మె హక్కును పరిమితం చేయడం, యాజమాన్యాలకు అధిక అధికారాలు ఇవ్వడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు.
కార్మికుల ప్రధాన డిమాండ్లు అయిన 8 గంటల పని దినం అమలు, స్థిర ఉద్యోగాలు కల్పించడం, ఫిక్స్‌డ్ టర్మ్ ఎంప్లాయ్‌మెంట్ విధానాన్ని రద్దు చేయడం, కనీస వేతనం రూ.26 వేలుగా చట్టబద్ధంగా అమలు చేయడం, ప్రతి కార్మికుడికి ఈఎస్ఐ, పీఎఫ్, ప్రమాద భీమా వంటి సామాజిక భద్రతా పథకాలు అందించాల్సిన అవసరం ఉందన్నారు. కార్మికుల సమస్యలను రాష్ట్ర అసెంబ్లీ వేదికగా ప్రస్తావించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.
అంగన్వాడి, ఆశా, మున్సిపల్, యూనివర్సిటీ, ఆటో, భవన నిర్మాణ, మెడికల్ రిప్రజెంటేటివ్స్, మధ్యాహ్న భోజన, హాస్పిటల్ కార్మికులు తదితర రంగాలకు చెందిన వేలాదిమంది ఈ సమ్మెలో పాల్గొన్నారు. కార్మికులు, రైతులు కలిసి పోరాడుతున్న ఈ ఐక్యత ప్రభుత్వానికి స్పష్టమైన సందేశమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను వెంటనే ఉపసంహరించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.
ఈ కార్యక్రమంలో మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, కూడ చైర్మన్,డీసీసీ అధ్యక్షులు ఇనుగాల వెంకట్రామ్ రెడ్డి , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగుల రమేష్,సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి శ్రీనివాసరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏం. చుక్కయ్య, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి రాజు గౌడ్, ఐఎఫ్టియు నాయకులు అప్పారావు, రాజేందర్, ఎంసిపిఐ జిల్లా కార్యదర్శి హంసారెడ్డి, ఏఐసిటియు జిల్లా కార్యదర్శి వి.ఎస్. రావు, ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షులు కూర వెంకటేశ్వర్లు, సిఐటియు జిల్లా అధ్యక్షులు టి. ఉప్పలయ్య, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు వేల్పుల సారంగపాణి, సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రే బిక్షపతి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సారంపల్లి వాసుదేవరెడ్డి, ఐద్వా జిల్లా కార్యదర్శి దీప తదితర నాయకులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మరియు వేలాదిమంది కార్మికులు పాల్గొన్నారు.

# రైతుల సమస్యకు తక్షణ పరిష్కారం

## ఉదయం ఫిర్యాదు... సాయంత్రానికే చర్యలు



●చెరువు తూము సమస్యతో రైతులకు ఇబ్బందులు
●సర్పంచ్, ఉప సర్పంచ్ ప్రత్యక్షంగా పరిశీలన
●శాశ్వత పరిష్కారానికి హామీ
●గ్రామ సర్పంచ్ జక్కి అనిత శ్రీకాంత్‌కు, ఉప సర్పంచ్ మేకల దేవేందర్‌కు రైతుల అభినందనలు

వర్ధన్నపేట , నేటిధాత్రి:
నల్లబెల్లి గ్రామంలోని చెరువు తూము సమస్యపై రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులకు గ్రామ సర్పంచ్ జక్కి అనిత శ్రీకాంత్ తక్షణమే స్పందించి సమస్యను పరిష్కరించారు. ఉదయం రైతులు సమస్యను వివరించగా, అదే రోజు సాయంత్రంలోపే చర్యలు తీసుకోవడం విశేషం.
గ్రామంలోని చెరువు తూము సమస్యను కొంతమంది దుండగులు సృష్టించడం వల్ల రైతులు తీవ్రంగా ఇబ్బంది పడ్డారు. ఈ విషయాన్ని తెలుసుకున్న వెంటనే సర్పంచ్ జక్కి అనిత శ్రీకాంత్, ఉప సర్పంచ్ మేకల దేవేందర్ సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు.
తాత్కాలిక పరిష్కారం... శాశ్వత చర్యలకు హామీ
ప్రస్తుతం తాత్కాలికంగా సమస్యను పరిష్కరించామని, త్వరలోనే శాశ్వత పరిష్కారం కోసం చర్యలు చేపడతామని సర్పంచ్ తెలిపారు. రైతులకు ఎప్పుడూ అండగా నిలుస్తామని, వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు.
రైతుల కృతజ్ఞతలు



సమస్యపై వెంటనే స్పందించి పరిష్కారం చూపినందుకు రైతులు సర్పంచ్ జక్కి అనిత శ్రీకాంత్, ఉప సర్పంచ్ మేకల దేవేందర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# పరిశ్రమలలో అగ్ని ప్రమాదాలపై అప్రమత్తం


## ●అధికార యంత్రాంగం పటిష్ట చర్యలు తీసుకోవాలి ●ముందు జాగ్రత్త చర్యలపై అధికారులతో సీఎస్ సమీక్ష



హైదరాబాద్, నేటిధాత్రి:
భారీ పరిశ్రమలలో అగ్ని ప్రమాదాల నివారణకు, కార్మికుల భద్రతకు ప్రభుత్వ యంత్రాంగం పటిష్ట చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణరావు ఉన్నతాధికారులను ఆదేశించారు. అగ్ని ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన ముందు జాగ్రత్తలు, చర్యలపై స్పష్టమైన ఒక మాన్యువల్ ను సిద్ధం చేయాలని సి.ఎస్ ఆదేశించారు. గురువారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో సిగాచి ఇండస్ట్రీస్‌లో జరిగిన దుర్ఘటన పై ఇప్పటి వరకు తీసుకున్న చర్యలను సంబంధిత అధికారులతో సి.ఎస్ సమీక్షించారు. ఈ ప్రమాదంలో మరణించిన కార్మికుల, బాధిత కుటుంబాలకు ఎక్స్ గ్రేషియా చెల్లింపులు, కోర్టు కేసుల పురోగతిపై సంబంధిత విభాగాల ఉన్నతాధి కారులతో సి.ఎస్ సమీక్ష చేశారు.
ఈసందర్భంగా సి.ఎస్ మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా భారీ, మధ్యతర, చిన్నతరహా పరిశ్రమలలో రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయిలలో వివిధ విభాగాలు సమన్వయంతో తనిఖీలు నిర్వహించుకోవడానికి జాయింట్ ఇన్స్పెక్షన్ టీమ్స్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. పరిశ్రమలలో అగ్ని ప్రమాదాల నివారణకు రెగ్యులర్ మానిటరింగ్ ఉండే విధంగా అధికారులతో తనిఖీ నిర్వహించాలని అన్నారు. జిల్లా స్థాయిలో రెవెన్యూ, పోలీస్, పరిశ్రమలు, కార్మిక, వైద్య ఆరోగ్య, అగ్నిమాపక, కాలుష్య నియంత్రణ మండలి శాఖల అధికారులతో కూడిన తనిఖీ బృందాలను ఏర్పాటు చేయాలని అన్నారు. ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించి ఆ వివరాలను ఆన్ లైన్ లో పొందుపరిస్తే అన్ని విభాగాల అధికారులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడానికి అవకాశం ఉంటుందని సి.ఎస్ అన్నారు. పరిశ్రమలలో భద్రతా ప్రమాణాలు, భద్రతా ఆడిట్, అలాగే కార్మికుల భద్రతకు సంబంధించి శిక్షణా కార్యక్రమాలు చేపట్టాలని సి.ఎస్ సూచించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టం చేశారు. సమావేశంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు అరవింద్ కుమార్, సంజయ్ కుమార్, దాన కిషోర్, సర్వీస్స్ డైరెక్టర్ జనరల్ విక్రమ్ సింగ్ మాన్, సంగారెడ్డి కలెక్టర్ ప్రవీణ్య, ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ (ఈఅఆం) కమిషనర్ శశాంక, కాలుష్య నియంత్రణ మండలి మెంబర్ సెక్రటరీ రవి, ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

# నావార్డు కుటుంబ సభ్యులందరికీ ధన్యవాదాలు

**7వ వార్డు అభ్యర్థి సునీల్ పావుశెట్టి**



**పరకాల,నేటిధాత్రి:** ఈ నెల 11న జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో నాపై నమ్మకంతో నా వెంటే ఉండి మీ అమూల్యమైన ఓటుతో నన్ను ఆశీర్వదించిన మా 7వ వార్డు ప్రజలందరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని పావుశెట్టి సునీల్ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నన్ను గెలిపించేందుకు నా కోసం తపన పడిన నా వార్డు ఓటర్ల రుణం తీర్చుకునే అవకాశం ఇస్తారని ఆశిస్తున్నాను. నా గెలుపు కోసం కష్టపడ్డ ప్రతి అక్క,అన్న,చెల్లి,తమ్ముడు, అమ్మ,నాన్న,అమ్మమ్మ, నానమ్మ,తాతయ్య లు నా వెంటే నిలబడ్డ ప్రతి ఒక్కరిని నేను ఎప్పటికి మరచిపోను అభివృద్ధి,సంక్షేమ పథకాలను ఇప్పించడంతో పాటువార్డు ప్రజల కష్టసుఖాల్లో వారికి అండగా వారి మనిషిగా ఉంటాను.మీకు మరింత సేవ చేసే అవకాశం నాకు కల్పిస్తారని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని అన్నారు.

## భూపాలపల్లిలో స్తంభించిన బొగ్గు గనులు



**భూపాలపల్లి, నేటిధాత్రి:** కేంద్ర ప్రభుత్వం మొండిగా అమలు చేయాలని చూస్తున్న నాలుగు లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా కార్మిక లోకం భగ్గుమంది. దేశవ్యాప్త సమ్మెలో భాగంగా భూపాలపల్లి కెటిల్పి 8 ఇంక్లైన్ వద్ద ఐఎన్టియుసి, ఏఐటియూసి, ఏఐఎఫ్టియు సంఘాల ఆధ్వర్యంలో కార్మికులు కదం తొక్కారు. గురువారం ఉదయం నుంచే కార్మికులు విధులను బహిష్కరించి, కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా భారీ నినాదాలతో హోరెత్తించారు. ఈ సందర్భంగా కార్మిక నాయకులు మాట్లాడుతూ... దశాబ్దాల పోరాటాల ద్వారా సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దు చేసి, యాజమాన్యాలకు కొమ్ముకాసేలా 4 కోడ్ లుగా మార్చడం దుర్మార్గమని ధ్వజమెత్తారు. “ఈ చట్టాలు అమలైతే కార్మికులకు పని గంటల గ్యారంటీ ఉండదని, కనీస వేతనాలు అడిగే హక్కు కూడా కోల్పోతామని” వారు ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రం తన పద్ధతి మార్చుకోకపోతే పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు .?కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను తక్షణమే రద్దు చేయాలనీ,కార్మికుల సామాజిక భద్రతను కేంద్రం గాలికొదిలేసిందనీ, అన్నారు .రాజకీయాలకు అతీతంగా సంఘాలన్నీ ఏకతాటిపైకి వచ్చి సమ్మెను సక్సెస్ చేశాయనీ, హక్కులను కాపాడుకునే వరకు విశ్రమించమనే నినాదంతో భూపాలపల్లి గని ప్రాంతం మారుమోగింది. ఈ పోరాటంలో కార్మిక నాయకులు చంద్రగిరి శంకర్, సంగం శీను, గుడుగుల శంకర్, పులి కృష్ణ ,గాజర్ల హరికృష్ణ, కృష్ణారెడ్డి, ఈగ శీను,?లింగయ్య, రాము, భోగి రాజయ్య, వినోద్ వందలాది మంది కార్మికులు ఈ సమ్మెలో పాల్గొని విజయవంతం చేశారు.

## వేంపల్లిలో బేటి బచావో బేటి పడావో కార్యక్రమం



**మల్లాపూర్, నేటిధాత్రి:** మల్లాపూర్ మండల కేంద్రంలోని వేంపల్లి గ్రామంలో బేటి బచావో బేటీ పడావో కార్యక్రమం వేంపల్లి గ్రామంలో ప్రైమరీ స్కూల్లో బేటి బచావో బేటి పడావో కార్యక్రమం నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుడ్డవత్ రాజేందర్ వెంకట్రావుపేట సర్పంచ్ కనుమల వెంకటేష్ పోస్ట్ మాస్ సుమతి మల్లాపూర్ మండల బిఆర్‌సి ఈ డీఓలు గ్రామపంచాయతీ పాలకవర్గం స్కూల్ టీచర్లు విద్యార్థినులు అలాగే వివిధ ఆఫీసర్లు పాల్గొన్నారు.

## దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె



**యాదగిరిగుట్ట, నేటిధాత్రి:** యాదగిరిగుట్ట పట్టణంలోని సింహద్వారం వద్ద యాదగిరిగుట్ట మండలంలోని కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ వర్కర్లు మరియు అమాలి సంఘాలు కలిసి నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలి, వి బి జి రామ్ జి చట్టం రద్దు చేయాలి, విద్యుత్ సవరణ బిల్లును రద్దు చేయాలి, విత్తన చట్టమును రద్దు చేయాలి అంటూ మోదీ ప్రభుత్వం వి కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలంటూ నిరసన వ్యక్తం చేశారు. 2026 ఫిబ్రవరి 12 దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె లో పాల్గొని యాదగిరిగుట్ట సింహద్వారం నుంచి పాత బస్టాండ్ వరకు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి బస్టాండ్ ముందు రాస్తారోకో నిర్వహించారు. రాస్తారోకోవలన వాహనదారులు ఇబ్బందులకు గురి కావాల్సి వచ్చింది. దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో పెద్ద సంఖ్యలో శ్రీమేజర్ ఎక్స్‌ప్లోజివ్ లిమిటెడ్ పెద్దకందుకూర్ కార్మికులు మరియు CITU INTUC AITUG MMS TUCI IFTU TNTUC BRTU AIUTU SKM HMS సంఘాల నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# ప్రశాంతంగా ముగిసిన మున్సిపల్ ఎన్నికలు



**నర్సంపేట మున్సిపాలిటీలో పోలింగ్ 85.21 శాతం... వర్ధన్నపేట మున్సిపాలిటీలో పోలింగ్ 86.23 శాతంగా నమోదు.... వరంగల్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**నర్సంపేట, నేటిధాత్రి:** వరంగల్ జిల్లాలోని నర్సంపేట, వర్ధన్నపేట మున్సిపాలిటీలలో బుధవారం జరిగిన మున్సిపల్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో ముగిసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు.నర్సంపేట మున్సిపాలిటీలోని 30 వార్డులకు సంబంధించిన 60 పోలింగ్ కేంద్రాలలో 85.21 శాతం పోలింగ్ నమోదైంది. మొత్తం 40,968 మంది ఓటర్లలో 34,908 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని తెలిపారు.వర్ధన్నపేట మున్సిపాలిటీలోని 12 వార్డుల పరిధిలో ఉన్న 20 పోలింగ్ కేంద్రాలలో 86.23 శాతం పోలింగ్ నమోదైంది. మొత్తం 10,526 మంది ఓటర్లలో 9,077 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారని వెల్లడించారు. రెండు మున్సిపాలిటీలలోని మొత్తం 80 పోలింగ్ కేంద్రాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి, కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నుండి వెబ్‌కాస్టింగ్ ద్వారా పోలింగ్ ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించినట్లు తెలిపారు. గుర్తించిన ఆరు సమస్యాత్మక పోలింగ్ ప్రాంతాలలో ప్రశాంతంగా పోలింగ్ నిర్వహణకు 17 మంది సూక్ష్మ పరిశీలకులను నియమించినట్లు చెప్పారు. పోలింగ్ ముగిసిన అనంతరం నర్సంపేట మున్సిపాలిటీకి చెందిన బ్యాలెట్ బాక్సులు, ఎన్నికల సామగ్రిని కట్టుదిట్టమైన పోలీసు భద్రత మధ్య నర్సంపేట వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌కు తరలించారు. అదేవిధంగా వర్ధన్నపేట మున్సిపాలిటీకి చెందిన



బ్యాలెట్ బాక్సులు మరియు పోలింగ్ సామగ్రిని సంబంధిత వర్ధన్నపేట మునిసిపల్ కార్యాలయంలోని స్ట్రాంగ్ రూమ్‌కు భద్రతా ఏర్పాట్ల నడుమ సురక్షితంగా చేర్చినట్లు తెలిపారు.ఎన్నికల నిర్వహణలో సహకరించిన ఎన్నికల సిబ్బంది, పోలీసు శాఖ, అధికారులు, ముఖ్యంగా ప్రజాస్వామ్య పండుగలో భాగస్వాములైన ఓటర్లకు జిల్లా ఎన్నికల అధికారి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేసేలా అధిక శాతం పోలింగ్ నమోదు కావడం సంతోషకరమని కలెక్టర్ పేర్కొన్నారు.

## అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేసిన సర్పంచ్



**నిజాంపేట, నేటిధాత్రి:** నిజాంపేట మండలం రాంపూర్ గ్రామంలో గల అంగన్వాడి కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ పొన్నబోయిన ప్రవీణ్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం పిల్లలకు, గర్భిణీ స్త్రీలకు అందుతుందనే అంశాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రభుత్వం గర్భిణీలకు, పసిపిల్లలకు పాలు, గుడ్లు, పప్పు దినుసులు పౌష్టికాహారాన్ని అందిస్తుందని పేర్కొన్నారు. గర్భిణీ స్త్రీలు పసిపిల్లలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ పై అవగాహన



**నిజాంపేట, నేటిధాత్రి:** షన్ టెన్త్ క్లాస్ ప్రోగ్రాం.... శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్... నిజాంపేట మండల కేంద్రంలోని జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్లో ,నస్కల్ గ్రామంలోని జడ్పిహెచ్ఎస్ హైస్కూల్లో ప్రోగ్రామ్ నిర్వహించడం జరిగింది. శ్రీ రామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ పేద, మధ్యతరగతి విద్యార్థులకు అందించే ఒక గొప్ప ఆర్థిక బహుమతి అందరూ దీనిని సద్వినియోగం చేసుకోగలరని చెప్పడం జరిగింది. దీనిలో భాగంగా ఈ కార్యక్రమంలో స్కూల్ హెచ్ఎం గారు మరియు బ్రాంచ్ మేనేజర్ నాగరాజు అదేవిధంగా డెవలప్మెంట్ ఆఫీసర్ మురళి గారు అదేవిధంగా ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది

## రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో ఆశ వర్కర్ల నిరసన కార్యక్రమం.



**చిట్యాల, నేటిధాత్రి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలో గురువారం రోజున కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్మిక రైతు ప్రభుత్వ వ్యతిరేక విధానాలు నశించాలి దేశ వ్యాపిత్త స్వరత్రిక సమ్మె విజయవంతం చేయాలని, లితెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి చింతల రజనీకాంత్ ఆధ్వర్యంలో ఆశ వర్కర్లతో నిరసన కార్యక్రమం తెలపడంజరిగిందిలిఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 4 లేబర్ కోడులను రద్దు చేయాలి.వి బి జి రామ్ ఈ చట్టాన్ని రద్దు చేయాలి.నూతన జాతీయ విత్తన చట్టాన్ని రద్దు చేయాలి,విద్యుత్ టసవరణఊ బిల్లు - 2025 ను రద్దు చేయాలి.ఇన్సూరెన్స్ రంగంలో 100% ఎఫ్ డి ఐ ని రద్దు చేయాల,ప్రభుత్వ రంగ సంస్థలను పరిశ్రమలను ప్రైవేటీకరించరాదు,కనీస వేతనం 26,000గా నిర్ణయించాలి.స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించాలి,కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరినీ పర్మినెంట్ చేయాలిలి. ఎం వి యాక్ట్ - 2019 సవరించాలి అని అన్నారు, ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు రమాదేవి.సాయి,వేద, కౌసల్య, సుమలత, రజిత,స్వప్న, ఆదిలక్ష్మి,సుమలత,డి సుజాత, జ్యోతి లక్ష్మి, విశాల, సునీత, విజయ, కృష్ణవేణి, సరోజన,నాగరాణి, కోమల తదితరులు పాలుగోన్నారు.

## ఉపాధి హామీ కార్యక్రమంలో భాగంగా రోడ్డు మరమ్మత్తులు

**తంగళ్ళపల్లి, నేటిధాత్రి:** తంగళ్ళపల్లి మండల అంకుసాపూర్ గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద రోడ్డు మరమ్మత్తు పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలోనీ. చంద్రవంక మొదటి కాల్వ నుండి గడ్డం అంజయ్య పొలం వరకు ఉన్న రహదారికి .మొరం పోయడంతోపనులను ప్రారంభించారు. ఈ పనుల ద్వారా గ్రామ ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగుపడశీ తోపాటు రైతులకు వ్యవసాయ కార్యకలాపాలకు. వచ్చే పోయే వారికి అసౌకర్యం లేకుండా ఉండడంతోపాటు వర్షాకాలంలో ఎదురయ్యే రహదారి సమస్యలకు ఇది శాశ్వత పరిష్కారంగా మారుతుందని. ఇట్టి కార్యక్రమాన్ని .అంకుసాపూర్ గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద



అభివృద్ధి పనులను ప్రారంభించామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఇట్టి ప్రారంభోత్సవ కార్యక్రమంలో. గ్రామ సర్పంచ్ అచ్చ శ్రీనివాస్ రెడ్డి. ఉప సర్పంచ్ రాజేశం. గ్రామ సెక్రెటరీ సంతోష్. ఫీల్డ్ అసిస్టెంట్ స్వామి. గ్రామ వార్డు సభ్యులు.సవా వణపల్లిబాలయ్య. కార్యం పరిస.రాములు. తుమ్మల కనకయ్య. రేగులశ్రీనివాస్. రోడ్లమధు. కోడి కనకయ్య. గ్రామ ప్రజలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# పరకాలలో ఏఐసీసీటీయూ నిరసన ర్యాలీ



**పరకాల, నేటిధాత్రి:** సార్వత్రిక జాతీయ సమ్మెను విజయవంతం చేయాలనే ఉద్దేశంతో పరకాలలో ఏఐసీసీటీయూ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో తెలంగాణ వ్యవసాయ మార్కెట్ అనుబంధ సంస్థ హమాలి యూనియన్ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేబర్ కోడ్లు కార్మిక వ్యతిరేకమని,అవి అమలైతే కార్మికుల హక్కులు దెబ్బతింటాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. తమ డిమాండ్లు నెరవేరకపోతే పోరాటాన్ని మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

ఈ ర్యాలీలో ఏఐసీసీటీయూ తో పాటు ఏఐటియుసి అనుబంధ సంస్థ హమాలి యూనియన్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని సమ్మెను విజయవంతం చేశారు. బడుగు బలహీన వర్గాలకు జరుగుతున్న అన్యాయాలను ప్రజలకు వివరించారు. కష్టపడి పనిచేసే కార్మికుల జీవితం ఎలా దుర్భరంగా మారుతోందో తెలియజేస్తూ సమ్మెలో పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్లు కార్మికుల జీవనాధారాన్ని దెబ్బతీస్తాయని పేర్కొంటూ, వాటిని వెంటనే రద్దు చేయాలని నాయకులు డిమాండ్ చేశారు.లేదంటే పోరాటాన్ని మరింత బలోపేతం చేస్తామని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కార్మికుల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తంగళ్ళపల్లి మండల కేంద్రంలో ఉపాధి హామీ కార్మికులతో నిరసన



**తంగళ్ళపల్లి, నేటిధాత్రి:** తంగళ్ళపల్లి మండల కేంద్రంలో ఉపాధి హామీ కార్మికులతో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేస్తూ. దేశవ్యాప్త సార్వత్రికసమ్మెలో భాగంగా తంగళ్ళపల్లి మండల కేంద్రంతోపాటు మండల జిల్లెల్ల గ్రామంలో ఉపాధి హామీ కార్మికులతో నిరసన కార్యక్రమం చేయడం జరిగిందని. ఈ సందర్భంగా ప్రభుత్వాలు ఉపాధి హామీని వెంటనే కొనసాగించాలని. ఉద్యోగ ఉపాధి భద్రత కల్పించాలని. రైతు పండించిన పంటలకు మద్దతు ధర ఇవ్వాలని. 8 గంటల పని విధానాన్ని అమలు చేయాలని. 2025.వ. విద్యుత్ సవరణ .బిల్లురద్దుకై. ప్రభుత్వ రంగ పరిశ్రమల .పరిరక్షణకై కనీసవేతనాల . పెంపుకై. మతోన్మాద. కార్పొరేట్ రాజకీయాలకు .వ్యతిరేకంగా అమాలి కార్మికుల సంక్షేమం బోర్డు ఏర్పాటు చేయాలని. మధ్యాహ్నం భోజనం పథకాన్ని ప్రైవేటుపరం చేయకుండా ఉండాలని. ప్రధానంగా. ఉపాధి హామీ పథకంలో. దేశవ్యాప్తంగా 12 కోట్లమంది.పనిచేసుకునే. జీవనోపాధి .పొందుతున్నారని. మన రాజన్న సిరిసిల్ల జిల్లాలో 90 వేల మంది ఉపాధి కార్మికులు జీవనోపాధి పొందుతున్నారని. 2005లో వామపక్షాలు కాంగ్రెస్ ప్రవేశపెట్టగా. గ్రామీణ ప్రాంతంలో వలస నివారణకు పట్టెడు అన్నం దొరికే అవకాశం ఉన్న పథకం ఉపాధి హామీ పథకం అని. ఈ పథకంలో .12 కోట్లమంది. పనిచేయగా. ఈ పథకాన్ని బిజెపి ప్రభుత్వం నిర్వీర్యం. చేయడానికి ఈ పథకానికి 1,50,000 కోట్ల బడ్జెట్ అవసరం ఉండగా కేవలం 85 కోట్ల బడ్జెట్తో కొనసాగించడం మూలంగా ఉపాధి హామీ కార్మికులకు సరైన వేతనాలులేక సమయానికి బకాయిలు పెండింగ్ ఉండడం మూలంగా ఉపాధి హామీ కార్మికులకు తీవ్ర నష్టం జరుగుతుందని. సంవత్సరంలో 200 రోజుల పరిధిలో కల్పించాలని రోజుకు 600 రూపాయలు ఇవ్వాలని. తెలియజేస్తూ .బిజెపి ప్రభుత్వం .ఈజీఎస్.పథకాన్ని రద్దుచేసి. కార్పొరేట్ శక్తులకు ఉపయోగ పడే విధంగా చట్టాన్ని .తీసుకువచ్చిందని. ఈ సంవత్సరంలో 125. రోజుల పని కల్పిస్తామని బిజెపి ప్రభుత్వం డొల్లమాటలు చెబుతుందని. ఒక 100. 25 రోజుల. పని కల్పిస్తామని చెబుతుందని. పని కల్పిస్తే 3 లక్షల కోట్ల బడ్జెట్ అవసరం అవుతుందని సంవత్సరంలో 100 రోజులు ఆ పని కల్పిస్తే 1.50.000. కోట్ల బడ్జెట్ పెట్టండి. బీజేపీ ప్రభుత్వం మరియు 125 రోజుల పని దినాలను ఎట్లా .కూర్చుతుందో ఆ బిజెపి మాటలు .డొల్లతనం అని .తెలియజేస్తుందని. కేంద్ర ప్రభుత్వము 90 శాతం నిధులు తోటి ఈజీఎస్ పథకం పూర్తిస్థాయిలో అమలు చేయాల్సి ఉంది కానీ. బిజెపి ప్రభుత్వం కొత్త చట్టంలో 60 శాతం నిధులు కేంద్ర ప్రభుత్వం 40% నిధులు రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాలని దుర్మార్గమైన నిర్ణయం చేస్తుందని. ఉపాధి హామీ చట్టాన్ని .నిర్వీరం చేయడానికి తెలుగు రాష్ట్రాల పైన 2900. కోట్ల భారం పడి ఇప్పటికే ఆర్థిక భారంతో కొట్టు ముట్టాడుతున్న. రాష్ట్రాల పైన మరొక భారం పడడం. ఇది తక్షణమే. వి.పి.జి. రద్దు చేయాలి. ఉపాధి హామీ పథకాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయాలని. తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘ రాష్ట్ర నాయకులు గుంటి వేణు. మధ్యాహ్న భోజన పథకం జిల్లా కార్యదర్శి మీసం లక్ష్మణ్. సిపిఐ మండల నాయకులు బచ్చపల్లి శంకర్. రాజేందర్. బాలయ్య. రాములు. మల్లయ్య. శంకర్. ఆనందు. రవి. నరసయ్య. గోవిందు. తదితరులు పాల్గొన్నారు

## వేంకటపతి నగర్ అభివృద్ధిపై తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డికి వినతిపత్రం సమర్పించిన..

**మాజీ లెఫ్టినెంట్ కల్నల్ కడియాల శ్రీనివాసులు...**



**తిరుపతి, నేటిధాత్రి:** తిరుపతి రూరల్ మండల పరిధిలోని వేంకటపతి నగర్ కాలనీ ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి, ఆ ప్రాంతాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని కోరుతూ మాజీ లెఫ్టినెంట్ కల్నల్ కడియాల శ్రీనివాసులు శనివారం తుడా కార్యాలయంలో తుడా చైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి ని కలిశారు. ఈ సందర్భంగా కడియాల శ్రీనివాసులు కాలనీలోని మౌలిక సదుపాయాలు, వీధి దీపాలు, పాడైన రోడ్ల సమస్యలను,చేపట్టవలసిన పనులను చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. మాజీ లెఫ్టినెంట్ కల్నల్ శ్రీనివాసులు విన్నపాన్ని సావధానంగా విన్న తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. తిరుపతి పరిసర ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన పేర్కొన్నారు. వేంకటపతి నగర్ సమస్యలపై తక్షణమే క్షేత్రస్థాయి పరిశీలన జరపాలని అధికారులను ఆదేశిస్తామని, నిధుల లభ్యతను బట్టి దశలవారీగా పనులు చేపడతామని హామీ ఇచ్చారు.



## ఓట్ల లెక్కింపు ప్రక్రియను పారదర్శకంగా, ప్రశాంతంగా నిర్వహించాలి : కలెక్టర్ మనూ చౌదరి

**ఓట్ల లెక్కింపు సెంటర్ల పరిశీలన కలెక్టర్**

**మేడ్చల్ , నేటిధాత్రి:** పురపాలక సంస్థల ఓట్ల లెక్కింపు ప్రక్రియను పారదర్శకంగా, ప్రశాంతంగా నిర్వహించాలని కలెక్టర్ మనూ చౌదరి అన్నారు. ఓట్ల లెక్కింపు కోసం అలియాబాద్ మున్సిపాలిటీకి మజీద్ పూర్ లోని శ్రీ చైతన్య హై స్కూల్, మూడు చింతలపల్లి మున్సిపాలిటీకి సంబంధించిన జగ్గంగూడ తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్, ఎల్లంపేట్ మున్సిపాలిటీకి సంబంధించి బైబిల్ కాలేజ్లో ఏర్పాటు చేసిన కౌంటింగ్ సెంటర్లును గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి రౌండ్ లెక్కింపు పూర్తయ్యే సరికి ఫలితాలను సమగ్రంగా నమోదు చేసి, సంబంధిత అభ్యర్థుల ఏజెంట్ల సంతకాలు తీసుకోవాలని, తదుపరి



పరిశీలకుల అనుమతితో విజేతలను ప్రకటించాలని అధికారులకు సూచించారు. ఎన్నికల సంఘం నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. లెక్కింపు కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టినట్లు తెలిపారు. గుర్తింపు కార్డు కలిగిన వ్యక్తులకు మాత్రమే అనుమతి ఉంటుందని తెలిపారు. సిబ్బంది ఉదయం 7 గంటల వరకు లెక్కింపు కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. సీసీ కెమెరాల పర్యవేక్షణలో కౌంటింగ్ ప్రక్రియ కొనసాగుతుందని, అనుమతి పొందిన వ్యక్తులకే ప్రవేశం కల్పించబడుతుందని స్పష్టం చేశారు. ఓట్ల లెక్కింపు కేంద్రంలో అనుసరించాల్సిన నియమావళి, ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, టేబుల్‌వైజ్ కౌంటింగ్ విధానం, బాలెట్ పేపర్లు వేరు చేయుట, పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు విధానం తదితర అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు. రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, కౌంటింగ్ సూపర్ వైజర్లు పాల్గొన్నారు.

# లాటరీ టిక్కెట్ల కేసులో రిమాండ్

**▶▶రాజమండ్రి జైలుకు అంబటి తరలింపు**

**గుంటూరు,నేటిధాత్రి:** వైసీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబుకు కోర్టు మరోసారి 14 రోజుల రిమాండ్ విధించింది. ఈ మేరకు గుంటూరు స్పెషల్ ప్రిన్సిపల్ కోర్టు న్యాయమూర్తి ఆదేశాలు జారీ చేశారు. సంక్రాంతి పండగ వేళ.. సత్తెనపల్లిలో లక్కీ డ్రా పేరుతో బలవంతంగా టికెట్లు కొనుగోలు చేసేలా వ్యవహరించిన కేసులో అంబటి రాంబాబుకు న్యాయమూర్తి ఈ రిమాండ్ విధించారు. ఈ నేపథ్యంలో రాజమహేంద్రవరం సెంట్రల్ జైలుకు అంబటి రాంబాబును భారీ బందోబస్తు నడుమ తరలించారు. సంక్రాంతి పండగ వేళ సత్తెనపల్లిలో లక్కీ డ్రా పేరుతో టికెట్లు విక్రయించారు. వీటిని ప్రజలకు వైసీపీ నేత అంబటి రాంబాబు బలవంతంగా విక్రయించేలా చర్యలు చేపట్టినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో ఆయనపై జనసేన పార్టీకి చెందిన నేతలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దాంతో అంబటిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఇటీవల సీఎం చంద్రబాబుపై అంబటి రాంబాబు తీవ్ర అభ్యంతరకర వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. దాంతో రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో అంబటిపై పోలీసులకు ఫిర్యాదులు వెల్లువెత్తాయి. ఈ మేరకు అంబటిపై పోలీసులు కేసు నమోదు చేసి అరెస్ట్ చేశారు. అనంతరం రాజమహేంద్రవరం సెంట్రల్ జైలుకు తరలించారు. తాజాగా లక్కీ డ్రా కేసులో ఈ రోజు గుంటూరు కోర్టులో అంబటిని సత్తెనపల్లి పోలీసులు హాజరుపరిచారు. ఆయనకు 14 రోజుల రిమాండ్ విధిస్తూ.. స్పెషల్ ప్రిన్సిపల్ కోర్టు న్యాయమూర్తి ఆదేశాలు జారీ చేశారు. దాంతో గుంటూరు నుంచి రాజమహేంద్రవరం సెంట్రల్ జైలుకు ఆయన్ని తరలించారు.

# గవర్నర్ ప్రసంగంపై చర్చ ప్రారంభం

**▶▶ఉభయ సభలు నేటికి వాయిదా**

**అమరావతి, నేటిధాత్రి:** ఆంధ్రప్రదేశ్ శాసనసభ, శాసన మండలి వాయిదా పడ్డాయి. శాసనసభ వాయిదా పడిన కొద్దిసేపటికే శాసనమండలి సైతం శుక్రవారానికి వాయిదా పడింది. గురువారం ఉదయం రెండు సభలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఇరు సభల్లో గవర్నర్ ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ జరిగింది. ఇక శాసన మండలిలో అధికార, విపక్ష సభ్యుల మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. మంత్రి పార్థసారథి, వైసీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ మధ్య మాటల యుద్ధం చోటు చేసుకుంది. ఒకానొక దశలో ఈ ఇరువురు ఒకరిపై ఒకరు ఛాలెంజ్ చేసుకునే వరకు పరిస్థితి వెళ్లింది. దాంతో సభలో తీవ్ర గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో శాసన మండలి శుక్రవారానికి వాయిదా వేస్తున్నట్లు ఛైర్మన్ మోషేన్ రాజు ప్రకటించారు. సమావేశాల ప్రారంభం వేళ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ప్రసంగించారు. ఈ సమావేశానికి వైసీపీ ఎమ్మెల్యేలు మొత్తం 11మంది హాజరయ్యారు. ఈ సందర్భంగా సభలో పెద్దపెట్టున వారు నినాదాలు, నిరసనలు తెలిపారు. సభ ప్రారంభమైన కొన్ని నిమిషాలకే వైసీపీ సభ్యులంతా వాకౌట్ చేశారు. గవర్నర్ ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై గురువారం చర్చ జరిగింది. అనంతరం సభ శుక్రవారానికి వాయిదా పడింది. మరోవైపు బుధవారం నాడు అసెంబ్లీలో వైసీపీ ఎమ్మెల్యేలు అనుసరించిన తీరు పట్ల స్పీకర్ అయ్యన్నపాత్రుడు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. వైసీపీ వాళ్లకి 11 అసెంబ్లీ సీట్లు వచ్చాయని.. అసెంబ్లీకి 11వ తేదీన వచ్చారని.. కేవలం 11 నిమిషాలపాటు సభలో వారు ఉన్నారంటూ స్పీకర్ వ్యంగ్యంగా పేర్కొన్నారు.

# కోనసీమ జిల్లాలో అగ్నిప్రమాదం

**▶▶11 తాటాకు పూరిళ్లు దగ్ధం**

**అంబేద్కర్ కోనసీమ, నేటిధాత్రి:** మామిడికుదురు మండలంలోని ఆల్ కాస్ట్ కాలనీలో గురువారం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో 11 తాటాకు ఇళ్లు పూర్తిగా దగ్ధమయ్యాయి. ప్రమాదం వల్ల 13 కుటుంబాలు నిరాశ్రయులయ్యాయి. సమాచారం అందిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. మిక్కిన్ని ఇళ్లకు మంటలు వ్యాపించకుండా త్వరితగతిన మంటలను అదుపుచేశారు. ప్రమాదంలో 13 కుటుంబాలకు చెందిన విలువైన గృహోప కరణాలు, వస్తువులు అగ్నికి ఆహుతయ్యాయి. ఓ వ్యక్తి గ్యాస్ సిలిండర్ వెలిగించే సమయంలో ఈ ప్రమాదం జరిగినట్లు సమాచారం. అగ్నిమాపక శాఖ అధికారులు ప్రస్తుతం ఆస్తి నష్టాన్ని అంచనా వేస్తున్నారు. పరిహారం, పునరావాసం కోసం సంబంధిత అధికారులు చర్యలు చేపట్టనున్నట్లు తెలుస్తోంది. అగ్నిప్రమాద ఘటనతో స్థానికుల్లో ఆందోళన నెలకొంది.

# పోలీస్ పెట్రోలింగ్ కారు ఢీకొని యువతి మృతి

**▶▶రెండేళ్ల తరవాత జాహ్నవికి భారీ పరిహారం**

**కర్నూలు, నేటిధాత్రి:** అమెరికాలో ఓ బాధ్యత గల పోలీసు అధికారి నిర్లక్ష్యం వల్ల రోడ్డు ప్రమాదంలో మరణించిన కర్నూలు యువతి కందుల జాహ్నవి(23) అనే యువతి కుటుంబానికి న్యాయం జరిగింది. నిర్లక్ష్యంగా వ్యవహరించిన పోలీస్ అధికారిని విధులనుండి తొలగించడంతో పాటు మృతురాలు కుటుంబానికి అక్కడి ప్రభుత్వం రూ. 262 కోట్ల భారీ పరిహారాన్ని ఇవ్వనున్నట్లు ప్రకటించింది. కర్నూలు జిల్లాకు చెందిన జాహ్నవి పై చదువుల కోసం అమెరికా వెళ్లింది. 2023 జనవరిలో సియాటెల్ నగరంలో రోడ్డు దాటుతున్న జాహ్నవిని పోలీస్ పెట్రోలింగ్ కారు ఢీకొట్టిన విషయం తెలిసిందే. ఈ ప్రమాదంలో జాహ్నవి అక్కడికక్కడే మృతి చెందింది. ఈ ప్రమాదానికి కారణమైన డేనియల్ అడరర్ అనే పోలీసు అధికారి కేసును బాధ్యతగా వ్యవహరించక పోగా ఎగతాలిగా మాట్లాడారు. ఆమె చనిపోయింది, ఆమె చాలా మాములు మనిషి, 11 వేల డాలర్లు ఇస్తే సరిపోతుంది హహహా ' అంటూ ఎగతాలిగా మాట్లాడారు. కారుతో ఢీకొట్టి కనీసం పశ్చాత్తాపం లేకుండా వెకిలిగా ప్రవర్తించిన అధికారిపై సియాటెల్ నగర యంత్రాంగ చర్యలు తీసుకుంది

# పాతబస్తీలో రౌడీ గ్యాంగ్ హల్‌చల్

**▶▶వ్యాపారిపై తల్వార్‌తో దాడి**

**హైదరాబాద్, నేటిధాత్రి:**

హైదరాబాద్ పాతబస్తీలో రౌడీషీటర్ల ఆగడాలు మితిమీరుతున్నాయి. తాజాగా కాలాపత్తర్ ప్రాంతంలో రౌడీషీటర్ అసద్, అతని గ్యాంగ్ చేసిన దాడి స్థానికంగా తీవ్ర భయాందోళనలు సృష్టించింది. చట్టాన్ని, పోలీసులను ఏమాత్రం లెక్కచేయకుండా వారు జరిపిన ఈ దాడి దృశ్యాలు సీసీటీవీ కెమెరాల్లో రికార్డయ్యాయి. కాలాపత్తర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఫాతిమా ఆస్పత్రి వద్ద ఈ దారుణం చోటుచేసుకుంది. రౌడీషీటర్ అసద్ తన అనుచరులతో కలిసి ఒక షాప్ యజమానిపై కత్తితో దాడికి తెగబడ్డాడు. షాప్ యజమాని తన మోటార్ సైకిల్‌పై కూర్చుని ఉండగా, అసద్ గ్యాంగ్ ఆకస్మికంగా తల్వార్లతో విరుచుకుపడింది. దాడి చేసిన అనంతరం, వారు షాపులోని ఫ్రిడ్జ్‌ను ధ్వంసం చేశారు. అంతేకాకుండా షాప్ అద్దాలను కూడా పగలగొట్టి హంగామా సృష్టించారు. ఈ ఘటనతో స్థానికులు భయంతో వణికిపోతున్నారు. అయితే, ఈ రౌడీషీటర్ పాత నేరస్తుడని పోలీసులు చెబుతున్నారు. రౌడీషీటర్ అసద్ ఆగడాలపై అప్పటి నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ గతంలోనే పీడీ యాక్ట్ నమోదు చేశారు. అసద్ నేర ప్రవృత్తిని పరిగణనలోకి తీసుకున్న పోలీసులు, అతనిపై రాష్ట్ర బహిష్కరణ విధించారు. రాష్ట్ర బహిష్కరణ ఉత్తర్వులు ఉన్నప్పటికీ అసద్ పాతబస్తీలో ఎలా తిరుగుతున్నాడు..?, ఈ దాడికి గల కారణాలేమిటి..? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా కేసు నమోదు చేసి, నిందితుల కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. రౌడీషీటర్ల వరుస దాడులతో పాతబస్తీ ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావడానికి భయపడుతున్నారు. శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు మరింత కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.


# చెరుకు రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి..




**▶▶రైతు సంఘాల నాయకుల విజ్ఞప్తి...**

**తిరుపతి, నేటిధాత్రి:** గత ప్రభుత్వానికి ఎన్నిసార్లు వినతి పత్రాన్ని అందించిన తమను పట్టించుకోలేదని, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు చెరుకు రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని రైతాంగం పై ప్రభుత్వం చదవచోపాలని రైతుబకాయిలను వెంటనే చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రిని కోరుతున్నామన్నారు. చిత్తూరు జిల్లా,నింద్ర మండలం వద్ద ఉన్న నేటమ్స్ షుగర్ ఫ్యాక్టరీ యజమాన్యం 2019-20 సంవత్సరంలో క్రషింగ్ సీజన్ కు రైతులకు చెల్లించవలసిన సుమారు 35.5నుండి 37 కోట్ల చెరకు రైతులకు పెండింగు ఉందని నేతాజీ చెరుకు రైతుల సంఘం బి నారాయణస్వామి రెడ్డి చెప్పారు.గత ఐదు సంవత్సరాలుగా నేతాజీ చెరుకు రైతు సంఘం ధర్నాలు,రాస్తారోకోలు చేసిన ఫలితం లేదని గురువారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో చెప్పారు.గత ప్రభుత్వంలో గ్రీవెన్స్,కలెక్టర్ అర్జీల రూపంలో సుమారు 96 అర్జీలు ఇచ్చినా తమకు న్యాయం జరగలేదు అని,అధికారులకు విన్నవించిన పరిష్కారం కాలేదన్నారు.నగిరి ఎమ్మెల్యే రోజా చెరకు రైతుల అసలపై స్వయంగా అసెంబ్లీలో ప్రస్తావించిన న్యాయం జరగలేదన్నారు.గతంలో చెరుకు బకాయిలు చెల్లించేందుకు కలెక్టర్ ఆర్ ఆర్ యాక్ట్ అమలు చేసి ఫ్యాక్టరీ ఆస్తులను వేలం వేసేందుకు ప్రకటనలు ఇచ్చారని, ఫ్యాక్టరీ ఆస్తులు కొనుగోలు చేసేందుకు ఎవరు ముందుకు రావడం లేదని, ప్రభుత్వం రైతులను దృష్టిలో ఉంచుకొని 180 ఎకరాలు ఫ్యాక్టరీ ఆస్తులను ప్రభుత్వం స్వాధీనం చేసుకుని రైతులకు ప్రభుత్వం ద్వారా బకాయిలను చెల్లించాలని కోరారు. 2019-24 ఏలక్షన్ ప్రచారంలో భాగంగా చంద్రబాబు నాయుడు మేము అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు రావలసిన బకాయిలు చెల్లిస్తామని, చిత్తూరు, రేణిగుంట సహకార చక్కెర కర్మాగారాలను పున:ప్రారంభిస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. లోకేష్ యువగళం పాదయాత్రలో కూడా లోకేష్ ఇదే అంశాన్ని ప్రస్తావించి రైతులకు ఆదుకుంటామని హామీ ఇచ్చారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సుమారు 18 నెలలు గడుస్తున్నా ఆ దిశగా ప్రయత్నాలు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు తెచ్చిన డబ్బులకు వడ్డీలు కట్టలేక, చెరుకు బిల్లులు రాక, రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, రైతులకు రావలసిన బకాయిలను ఇచ్చి ఆదుకోవాలని పోరారు. చెరుకు రైతులకు చట్టాలు బాగానే ఉన్నా అమలు చేయడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని పేర్కొన్నారు.గాజుల మణ్యం షుగర్ ఫ్యాక్టరీకి సంబంధించి సుమారు 1250 కోట్ల ఆస్తి ఉందని, దీని ద్వారా సుమారు పదివేల కుటుంబాలు ఆధారపడి బతుకుతున్నాయన్నారు. చొరవ తీసుకొని ఫ్యాక్టరీలను తెరిపించాలని, రైతులకు రావలసిన బకాయిలు చెల్లించాలని గాజుల మన్యం సహకార షుగర్ ఫ్యాక్టరీ సభ్యులు పట్టాభిరామిరెడ్డి కోరారు. రైతులు ఏ పంట వేసిన గిట్టుబాటు ధర లేక రైతులు నష్టపోతూనే ఉన్నారని, నష్టాలు వచ్చి, అప్పులు తీర్చలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.షుగర్ ఫ్యాక్టరీ ఉద్యోగస్తులకు14 కోట్ల13 లక్షల 23 వేల రూపాయలు బకాయిలు ఉన్నాయని, త్వరితి గతిన వాళ్లకి రావాల్సిన బకాయిలు ఇచ్చి ఆదుకోవాలని ఉద్యోగి మధుసూదన్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ప్రభుత్వం చెరుకు రైతులను దృష్టిలో ఉంచుకొని బకాయిలు చెల్లించుటకు తగు చర్యలు తీసుకోవాలని చెరుకు రైతులు కోరారు.ఈ సమావేశంలో నేతాజీ చెరుకు రైతు సంఘం కార్యదర్శి శ్రీనివాస్ యాదవ్,కె. బాలయ్య, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# విశ్వ విశ్వానిలో అట్టహాసంగా ప్రారంభమైన ఆక్టేవ్ - 2026



**మేడ్చల్, నేటిధాత్రి:** "ఇన్నోవేట్, ఇంటిగ్రేట్, ఇన్‌స్పైర్" అనే థీమ్ చుట్టూ కేంద్రీకృతమై, ఆక్టేవ్ - 2026 విద్యార్థులు తమ ప్రతిభ, సృజనాత్మకత మరియు నాయకత్వ నైపుణ్యాలను ప్రదర్శించడానికి ఒక డైనమిక్ వేదికను అందించడం లక్ష్యంగా పెట్టుకుందని, సాంస్కృతిక, సాహిత్య, నిర్వహణ-ఆధారిత కార్యక్రమాల సమ్మేళనం ద్వారా ఆవిష్కరణ, సహకారం, సమగ్ర అభివృద్ధిని పెంపొందించడానికి ఈ ఫెస్ట్ రూపొందించబడిందని విశ్వ విశ్వాని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సిస్టమ్స్ అండ్ మేనేజ్‌మెంట్ డైరెక్టర్ డాక్టర్ జయశ్రీ వెలుతాక్కాల్ అన్నారు. విశ్వ విశ్వాని ఇన్నిట్యూట్ ఆఫ్ సిస్టమ్స్ అండ్ మేనేజ్‌మెంట్ (వి వి ఐ ఎస్ ఎమ్) వార్షిక ఇంటర్- కాలేజీ సాంస్కృతిక, నిర్వహణ ఉత్సవం ఆక్టేవ్ - 2026ను నిర్వహించనుంది, ఇది ఫిబ్రవరి 12, 13వ తేదీల్లో తుంకుంట క్యాంపస్‌లో గురువారం అట్టహాసంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా శ్రీ మాట్లాడుతూ "ఆక్టేవ్ విద్యార్థులలో ఆవిష్కరణ, సృజనాత్మకత నాయకత్వాన్ని పెంపొందించడానికి నిబద్ధతను సూచిస్తుందన్నారు. ఈ వేదిక ద్వారా, యువత జ్ఞానాన్ని అభ్యాసంతో అనుసంధానించడానికి, వాస్తవ ప్రపంచ సవాళ్లను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్న నమ్మకమైన నిపుణులుగా ఉద్భవించడానికి మేము ప్రేరేపించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఖచ్చితమైన ప్రణాళిక, ఉత్సాహభరితమైన విద్యార్థుల భాగస్వామ్యంతో, ఆక్టేవ్ - 2026 ప్రతిభ, ఆలోచనలు, యువత స్ఫూర్తి యొక్క శక్తివంతమైన వేడుకగా ఉంటుందని హామీ ఇస్తుందని, విశ్వ విశ్వని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సిస్టమ్స్ అండ్ మేనేజ్‌మెంట్ వివిధ కళాశాలల నుండి విద్యార్థులను ఈ గొప్ప వేడుకలో భాగం కావాలని, రెండు రోజుల అభ్యాసం, సృజనాత్మకత మరియు ప్రేరణను అనుభవించాలని హృదయపూర్వకంగా ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అపోలో హెల్త్ అండ్ లైఫ్‌స్టైల్ లిమిటెడ్ లెర్నింగ్ ఉ ఆర్గనైజేషనల్ డెవలప్‌మెంట్ హెడ్ డాక్టర్ ఎల్టన్ రోను నాతన్, బ్యాంక్ ఆఫ్ బరోడా డిప్యూటీ జనరల్ మేనేజర్ మరియు రీజినల్ హెడ్ శనిల్ కుమార్, ప్రముఖులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బతుకుదెరువు కోసం వెళ్తే మృత్యువు వెంటాడింది



**కొత్తగూడ, నేటిధాత్రి:** మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం ముష్మి గ్రామానికి చెందిన వాంకుడోతూ వినోద (భర్త సోమ్లా) దంపతులు కొంతకాలంగా హైదరాబాద్‌లో వలస కూలీలుగా పనిచేస్తున్నారు. సొంత ఊరిలో సరైన ఉపాధి లేక, వ్యవసాయం ఉన్నా, సాగునీరు, సరైన వనరులు లేక రెక్కాడితే గానీ డొక్కాడని పరిస్థితి.. నెలకొంది... ఆకుటుంబం పొట్ట చేతపట్టుకుని నగరానికి వలస వెళ్లారు క్రమంలో ఒక ఐదు అంతస్తుల భవనంపై వినోద నీళ్లు పడుతుండగా (క్యూరింగ్ చేస్తూ) పైపును గట్టిగా లాగింది. ఆ వేగానికి అదుపు తప్పి ఒక్కసారిగా ఐదో అంతస్తు పైనుంచి కింద పడిపోయింది. తీవ్ర గాయాలవ్వడంతో వినోద అక్కడికక్కడే మృతి చెందింది. కళ్ల ముందే భార్య ప్రాణాలు కోల్పోవడంతో భర్త సోమ్లా, కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరయ్యారు. మృతి చెందిన వినోదకు చిన్నపిల్లలు కూడా ఉన్నారు దీంతో ముష్మి గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి.

# కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తున్న కేంద్ర ప్రభుత్వం



**▶▶ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్**

**భూపాలపల్లి, నేటిధాత్రి:** కార్మికులు ఎన్నో ఏళ్ల నుండి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను 4 కొడ్ లుగా విభజించి కార్మిక హక్కులను కాలరాస్తున్న నరేంద్ర మోడీ నాలుగు కార్మిక వ్యతిరేక కొడ్ లను తక్షణమే రద్దు చేయాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న బిజెపి ప్రభుత్వం పై కార్మిక సంఘాలు సమ్మెకు పిలుపునిచ్చాయి. భూపాలపల్లి ఏరియాలోని అన్ని మైన్స్, డిపార్ట్మెంట్, వర్క్ షాప్, ఏరియా హాస్పిటల్ అన్ని విభాగాల్లో సమ్మె నిర్వహించారు. దీంతో కార్మిక లోకం ఒక్కసారిగా సమ్మె కు కదం తొక్కడంతో ఉత్పత్తి నిలిచిపోయింది. సమ్మెలో అన్ని కార్మిక సంఘాలు పాల్గొని విజయవంతం చేశారు.అందులో భాగంగా భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో కార్మిక సంఘాల జేఏసీ నిర్వహించిన నిరసన కార్యక్రమంలో రాజ్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక నూతన నాలుగు కోడ్లను తెచ్చి కార్మిక హక్కులను కాల రాస్తుందని అన్నారు.కార్పొరేట్ శక్తులకు దేశ సంపదను దోచిపెట్టడం కోసమే కార్మిక వ్యతిరేక కోడ్ లను తెస్తుందన్నారు. లాభాల్లో నడుస్తున్న ప్రభుత్వ రంగ సంస్థలను ఎల్ఐసి, రైల్వే, పోస్టల్, సింగరేణి లాంటి అనేక ప్రభుత్వ రంగ సంస్థలను ఆదాని ,అంబానీలకు కట్టబెడు తుందని మండిపడ్డారు. కార్మికులకు నష్టం చేసే నాలుగు కోడులను కేంద్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని లేదంటే సింగరేణి వ్యాప్తంగా కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున సమ్మె చేసి బొగ్గు ఉత్పత్తి నిలిచే విధంగా కార్మిక శక్తిని చూపెడతామని ఈ సందర్భంగా రాజ్ కుమార్ కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి మోటపలుకుల రమేష్, ఆసిఫ్ పాషా, జి శ్రీనివాస్, గణేష్, సిఐటియు కార్మిక నాయకులు కంపేటి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల ప్రీమియర్ లీగ్ ఘనంగా ప్రారంభం




**▶▶ముఖ్య అతిథిగా హాజరైన టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి...**

**తిరుపతి, నేటిధాత్రి:** మూడు తరాల తిరుమలను కలిపేందుకు అందరూ కలుద్దాం-తీపి జ్ఞాపకాలను పంచుకుంటాం అనే సంకల్పంతో తిరుమల కు సంబంధించిన స్థానికులు అందరూ ఏకమయ్యారు. ఈ కార్యక్రమం విజయవంతం చేయడానికి గురువారం మూడు తరాలకు చెందిన స్థానికులు తిరుపతిలోని తుమ్మలగుంట మైదానానికి విచ్చేసి పండుగ వాతావరణంలో టోర్నీని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమానికి టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి ప్రారంభించారు. దాదాపు 14 టీమ్ లు టి పి ఎల్ క్రికెట్ టోర్నమెంట్ లో పాల్గొన్నారు. ఈ ముఖ్యఅతిథిగా విచ్చేసిన అదనపు ఈవో తిరుమలలో ఎప్పుడు భక్తులతో మమేకమయ్యే స్థానికులు ఆటవిడుపుగా ఈ కార్యక్రమం నిర్వహించడం శుభ పరిమాణం అన్నారు ఈ నిర్వహణ చేపడుతున్న ఆర్గనైజర్స్ కు ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు స్థానికులతో పాటు కొంత సమయం ఆయన కూడా క్రికెట్ ఆడుతూ అందరిని ఉత్సాహపరిచారు మూడు రోజులకు నిర్వహించే ఈ కార్యక్రమం లో స్థానికులు డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం, శ్రీధర్ వర్మ, రాజు యాదవ్, ఆర్ వి గిరి, బద్దల సురేష్, త్యాగరాజులు, కే.ఎం.చంద్ర, కొయ్యల శ్రీనివాస్, ఎం.వేలాయుధం, ఆవుల బాలసుబ్రమణ్యం, ఇతర తిరుమల స్థానికులు పెద్ద ఎత్తున కుటుంబ సమేతంగా పాల్గొన్నారు..

# దేవాలయం మీద పెత్తనం కోసం కోర్టు మెట్లు

**▶▶ఆలయ వ్యవహారాల్లో ఆధిపత్య పోరాటం? కొత్త కమిటీ రాగానే కోర్టు హడావిడి ఎందుకు? ▶▶దళిత యువకుడు, పేద మహిళలకు చోటు కల్పించడంపై అభ్యంతరాలా? ▶▶కార్పొరేటర్ మాటల వైఖరిపై సోషల్ మీడియాలో విమర్శల వెల్లువ? ▶▶కోర్టు ఆదేశాల పేరుతో అడ్డంకులు సృష్టిస్తున్నారనే ఆరోపణలు**

**▶▶సమాన ప్రాతినిధ్యానికి అడ్డుకట్ట వేయాలనే ప్రయత్నాలా? ▶▶కాశీబుగ్గ రాజకీయాలు ఆ నలుగురి చేతిలోనే? ▶▶శివరాత్రి వేళ కాశీబుగ్గ గుడిలో రాజకీయ వేడి..**

**▶▶నూతన కమిటీ ఏర్పాటుపై తీవ్ర వివాదం**



**కాశీబుగ్గ, నేటిధాత్రి:** కాశీబుగ్గలో రాజకీయాలు కొద్ది మంది చేతుల్లోనే కేంద్రీకృతమయ్యాయనే విమర్శలు మళ్లీ తెరపైకి వచ్చాయి. ముఖ్యంగా శ్రీ కాశీవిశ్వేశ్వర ఆలయ నూతన కమిటీ ఏర్పాటు నేపథ్యంలో చోటుచేసుకున్న పరిణామాలు "నాలుగు స్థంభాల నాటకాలు" బట్టబయలయ్యాయనే చర్చకు దారితీశాయి. ఆలయ కమిటీలో యువత, దళితులు, పేద మహిళలకు ప్రాధాన్యం కల్పించడంపై అభ్యంతరాలు వ్యక్తమవడం వెనుక అసలు ఉద్దేశం ఏమిటన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. కొత్త కమిటీ ఏర్పాటవుతుందనే సమాచారం వెలువడగానే కోర్టు ఆదేశాల పేరుతో అడ్డంకులు సృష్టించడం రాజకీయ వ్యూహమా? అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. "ఇన్నాళ్లు ఆలయ కార్యక్రమాలు జరిగినప్పుడు ఎలాంటి అభ్యంతరాలు లేవు. ఇప్పుడు మాత్రం కొత్త ముఖాలు ముందుకు వస్తేనే హడావిడి ఎందుకు?" అని యువత ప్రశ్నిస్తోంది. ఆలయం ఎవరి స్వంతం కాదని, ఇది ప్రజల ఆధ్యాత్మిక స్థలమని స్థానికులు స్పష్టం చేస్తున్నారు. దళిత యువకుడికి కమిటీలో స్థానం ఇవ్వడాన్ని వ్యతిరేకించడం సమానత్వ స్ఫూర్తికి విరుద్ధమని దళిత సంఘాలు మండిపడుతున్నాయి. పాత రాజకీయాలు కొనసాగాలనే ఉద్దేశంతోనే ఈ వివాదం రగిలించబడుతోందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. స్థానికుల అభిప్రాయం ప్రకారం, కొత్త తరం ముందుకు రావడం కొందరికి అసహనంగా మారిందని, అదే కారణంగా ఆలయ వ్యవహారాలను రాజకీయ రంగంలోకి లాగుతున్నారని చెబుతున్నారు. ఇప్పటికైనా ఆలయ పరిపాలన పారదర్శకంగా, అన్ని వర్గాలకు న్యాయం జరిగేలా కొనసాగాలని భక్తులు కోరుతున్నారు. కాశీబుగ్గ రాజకీయాల్లో "నాలుగు స్థంభాల నాటకం"కి తెరపడాలనే డిమాండ్ గట్టిగా వినిపిస్తోంది.



**వివరాల్లోకి వెళితే....** మహాశివరాత్రి పర్వదినం సమీపిస్తున్న వేళ కాశీబుగ్గ శ్రీ కాశీవిశ్వేశ్వర ఆలయం చుట్టూ రాజకీయ వాతావరణం వేడెక్కుతోంది. ఆలయ నూతన కమిటీ ఏర్పాటు నేపథ్యంలో నెలకొన్న వివాదం రోజురోజుకు ముదురుతోంది. ముఖ్యంగా కమిటీలో ఒక దళిత యువకుడికి, ఇద్దరు పేద మహిళలకు అవకాశం కల్పించడాన్ని వ్యతిరేకిస్తూ ఓ కార్పొరేటర్ అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ చేసిన ఆరోపణలు వినిపిస్తున్నాయి. యువత, దళిత సంఘాలు, పలువురు భక్తులు దీనిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆలయ నిర్వహణలో పారదర్శకత, యువతకు ప్రాధాన్యం, అన్ని వర్గాలకు సమాన ప్రాతినిధ్యం కల్పించాలనే ఉద్దేశంతో నూతన కమిటీ ఏర్పాటు చేసినట్లు యువకులు చెబుతున్నారు. అయితే దీనిని రాజకీయ కోణంలో చూడటం సరికాదని వారు స్పష్టం చేస్తున్నారు.

**కోర్టు ఆదేశాల వెనుక రాజకీయాలా....** నూతన కమిటీ ఏర్పాటుతో తన ప్రభావం తగ్గిపోతుందనే ఆందోళనతోనే సంబంధిత కార్పొరేటర్ కోర్టు ఆర్డర్లు తెచ్చారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. "ఇన్నాళ్లు జరిగిన పండుగల సమయంలో కోర్టు ఆదేశాలు గుర్తుకు రాలేదా? ఇప్పుడు మాత్రం కొత్త కమిటీ వస్తేనే ఎందుకు?" అని యువత ప్రశ్నిస్తోంది. కోర్టు పేరుతో కమిటీ సభ్యులకు అడ్డంకులు సృష్టిస్తున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. దసరా వేడుకల సమయంలో ఎలాంటి కోర్టు ఆదేశాలు తీసుకురాలేదని, ఇప్పుడు మాత్రం శివరాత్రి ఉత్సవాల ముందు కోర్టు పేరుతో అడ్డుపడటాన్ని స్థానికులు అనుమానాస్పదంగా చూస్తున్నారు.

**"ఇది ఎవరి స్వంత గుడి కాదు"....** కమిటీలో దళిత యువకుడికి చోటు ఇవ్వడాన్ని వ్యతిరేకించడం సమానత్వ స్ఫూర్తికి విరుద్ధమని దళిత సంఘాలు మండిపడుతున్నాయి. "మూడు రోజుల పాటు ఒక దళిత యువకుడు కమిటీలో ఉంటే ఏమవుతుంది? ఇది ఎవరి స్వంత గుడి కాదు. ఇది ప్రజల ఆలయం" అంటూ యువత ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. గతంలో అదే యువకుడికి రాజకీయ కార్యక్రమాల్లో మద్దతుగా నిలిచిన నాయకులు, ఇప్పుడు ఎందుకు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారనే సందేహాలు కూడా వ్యక్తమవుతున్నాయి.

**పాత వ్యవహారాలపై కొత్త ప్రశ్నలు....** ఇందిరాగాంధీ విగ్రహం వద్ద ఉన్న షట్టర్ల కిరాయి కొందరు కాంగ్రెస్ నాయకులు వసూలు చేసే వ్యవహారం, గత పండుగల నిర్వహణలో జరిగిన ఖర్చుల వివరాలు వంటి అంశాలపై కూడా ప్రశ్నలు లేవనెత్తుతున్నట్లు సమాచారం. అయితే ఈ అంశాలపై స్పష్టమైన స్పందన రాకపోవడం గమనార్హం.



**ఆలయం ఐక్యతకు ప్రతీకగా నిలవాలి.....** "ఆలయం సామాజిక ఐక్యతకు ప్రతీకగా ఉండాలి గానీ, వ్యక్తిగత రాజకీయాల వేదికగా మారకూడదు" అని భక్తులు అభిప్రాయపడుతున్నారు. కొత్త తరం ముందుకు రావడం కొందరికి ఇష్టం లేకపోవచ్చని, అదే కారణంగా నూతన కమిటీపై అపప్రచారం జరుగుతోందని స్థానికులు చెబుతున్నారు. కమిటీలో దళిత యువకుడికి చోటు ఇవ్వడాన్ని వ్యతిరేకించడం సమానత్వ స్ఫూర్తికి విరుద్ధమని దళిత సంఘాలు మండిపడ్డాయి.వివాదం మరింత ముదరకముందే సంబంధిత అధికారులు జోక్యం చేసుకుని పరిస్థితిని సమీక్షించాలని భక్తులు కోరుతున్నారు. సమాజంలోని అన్ని వర్గాలకు సమాన అవకాశాలు కల్పించడం ద్వారానే ఆలయం నిజమైన ఆధ్యాత్మిక కేంద్రంగా నిలుస్తుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.


# ఆడబిడ్డల పెళ్లికి ఆర్థిక భరోసా

**ప్రతి ఆడబిడ్డల పెళ్లికి కానుకగా రూ.21వేలు సర్పంచ్ షరీఫ్ పెళ్లిలో పాల్గొని 21 వేలు అందజేసిన సర్పంచ్ షరీఫ్ ఇచ్చిన హామీ మాట నిలబెట్టుకుంటూన్న సర్పంచ్ షరీఫ్ సర్పంచ్ షరీఫ్ చేసే కృషికి హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామస్థులు**



**జహీరాబాద్,నేటిధాత్రి:** ఝరాసంగం మండల పరిధిలోని సిద్ధాపూర్ గ్రామ సర్పంచ్ షరీఫ్ మా గ్రామంలో వివాహం చేసుకునే ప్రతి ఆడబిడ్డకు మేనమామలా పెద్దగా ఉండి ఆర్థికంగా 21 వేలు ఇచ్చి అండగా ఉంటానని సర్పంచ్ షరీఫ్ అన్నారు .సర్పంచ్ షరీఫ్ ఇచ్చిన మాట నిలబెట్టుకొని సోమవారం రాత్రి గ్రామంలో జరిగిన వివాహ వేడుకకు ఆయన హాజరై వధూవరులను ఆశీర్వదించడమే కాకుండా తన వంతు బాధ్యతగా రూ.21 వేల ఆర్థిక సాయాన్ని అందజేసి ఉదారతను చాటుకున్నారు.సర్పంచ్ షరీఫ్ “నేటి ధాత్రి” న్యూస్ ప్రతినిధితో మాట్లాడుతూ ఆడబిడ్డల పెళ్ళిళ్లు తల్లిదండ్రులకు భారం కాకూడదన్నదే తన సంకల్పమని, అందుకే ప్రతి ఆడబిడ్డ వివాహానికి ఈ ఆర్థిక భరోసా కల్పిస్తున్నట్లు చెప్పారు . ఈ పెళ్లి కార్యక్రమంలో వారితో పాటు నాయకులు మోసిన్ భాయ్, రాంరెడ్డి, మొయిజ్లు ప్రజా సంక్షేమమే అక్ష్యంగా సర్పంచ్ షరీఫ్ చేస్తున్న కృషికి అభినందనీయమని కొనియాడారు.

# గుర్రం డ్యాన్స్ అదిరింది



**జహీరాబాద్,నేటిధాత్రి:** సంగారెడ్డి జిల్లా ఝరాసంగంమండలం బర్దిపూర్ గ్రామంలోని ఊరీస్ షరీఫ్ హజరత్ షానూరే ఇమామ్ దర్గాలో ఉర్సు ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. భక్తిశ్రద్ధల నడుమ జరుగుతున్న ఈ పవిత్ర ఉత్సవాల్లో భాగంగా బుధవారం రాత్రి 10 గంటల నుంచి గురువారం ఉదయం 5:30 గంటల వరకు సర్కారీ గంధం ఊరేగింపును వైభవంగా నిర్వహించారు. గుర్రం, ఒంటెల పై గంధం, పూలతో అలంకరించి భక్తిపూర్వకంగా ఊరేగింపు నిర్వహించారు. భాజాభజంత్రీల సన్నాయి మేళాల మధ్య సాగిన ఈ కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణాన్ని మరింత మధురంగా మార్చింది. ఊరేగింపులో గుర్రం చేసిన నృత్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. గుర్రంతో పాటు ఒంటె కూడా డప్పు చప్పుళ్లకు తగినట్లుగా అడుగులు వేయడంతో భక్తులు ఆనందభరితులయ్యారు. జహీరాబాద్, ఝరాసంగం, న్యాల్ కల్ చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఉత్సవాలను వీక్షించేందుకు తరలివచ్చారు. ఈ దృశ్యాలను వీక్షించి పరవశించిపోయారు. దర్గాలో ప్రార్థనలు నిర్వహించుకుంటూ ఉర్సు ఉత్సవాలు భక్తి, ఐక్యత, ఆధ్యాత్మిక చైతన్యానికి ప్రతీకగా కొనసాగుతున్నాయి.

# వినయం, పవిత్రత మరియు స్వచ్ఛత స్త్రీకి అలంకారం

**జహీరాబాద్లో GIO బహుమతి పంపిణీ కార్యక్రమం.**




**జహీరాబాద్,నేటిధాత్రి:** జహీరాబాద్ బరూరి నామా కర్ గ్రాడ్ ఇస్లామిక్ అర్కల కన్ అబాద్ లిప్ మీడియా బారి టోబి ఇరామ్ మాట్లాడుతూ, ప్రసంగం యొక్క జీవిత సందర్భంలో ఒక ప్రచారం ప్రారంభించబడిందని, ఇది ప్రత్యేక పోటీ ఆధారంగా, ఈ విషయంపై విజయవంతమైన విమర్శ నిర్వహించబడిందని అన్నారు. తరువాత, పోటీలో విజయం సాధించిన విద్యార్థులకు ప్రత్యేక అతిథి నాసిర్ మరియు జమాతû-,-ఇస్లామి బులంద్ ప్రతినిధుల సభ మాజీ సభ్యుడు అలెం ఇతరులు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా, ఆయన తన ప్రసంగంలో వినయం పవిత్రత స్త్రీకి ఆభరణాలని అన్నారు. ప్రతి ఒక్కరూ తమ పవిత్రత గురించి గర్వపడాలని ఆయన సూచించారు ప్రతి ఒక్కరూ తమ పవిత్రత గురించి గర్వపడాలని సలహా ఇచ్చారు. వ్యాస రచనలో మొదటి బహుమతి ఆర్థిక మరియు ఆర్థిక రచనలో రెండవ బహుమతి. ఈ వ్యాసాన్ని నౌషిన్ నజీమా ఆయేషా ఫాతిమా మీర్జాదేహ్ రూపొందించారు.పోటీలో, సంస్థ యొక్క శాఖలను ఇస్రా ఫాతిమా, సుబ్ ఫాతిమాలకు అప్పగించారు జట్టు యొక్క ఆర్డర్‌ను హదీకి ఇచ్చారు. అఫ్లాస్ లీగ్ నాయకురాలు వితర్ జుమానీతో కార్యక్రమం ప్రారంభమైంది మరియు అందమైన అధ్యక్షురాలు అల్-షర్ అల్-జమీలా మాటలను IO, అల్-మాకర్ బారి, సయ్యద్ సాదా చైనీయుల కోసం శోధించడం ద్వారా పరిచయం చేశారు, ఆ తర్వాత ఖోబి ఇరామ్, మీడియా ఇన్‌చార్జ్ ముహమ్మద్ ఖైసర్ ఘోరి, స్థానిక జమాత్-ఇ-ఇస్లామి, తమీంY-m-అబాద్ అమీర్, సంగరియా వెస్ట్ అధిపతి బండా టేకం ఖలై, ఉత్తర మహిళా విభాగం స్థానిక అధిపతి జా తావర్, హలా అధిపతి మిన్హాజ్ నయీమా, నాగనా జిల్లా భద్రతా అధికారి సామియా అలీ కూడా దీనిని నమ్మదగినదిగా భావించారు. ఈ పోటీలలో 80 మంది మహిళలు పాల్గొన్నారు, పెద్ద సంఖ్యలో IO సభ్యులు పాల్గొన్నారు,

# కేతకీలో బ్రహ్మోత్సవాలు ప్రారంభం

**దేవుళ్లకు నంది స్వాగతం...ధ్వజారోహణంతో మొదలైన ఉత్సవాలు..ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న ఆర్డీవో**



**జహీరాబాద్,నేటిధాత్రి:** ఝరాసంగం కేతకి సంగమేశ్వర స్వామి ఆలయఆవరణలో పుట్టకు ప్రత్యేక పూజలు చేశారు. గర్భగుడి లోని పార్వతీ సమేత శ్రీ కేతకి సంగ మేశ్వరస్వామికి అభిషేకం, కుంకుమార్చన చేసి శిఖర పూజ నిర్వహించారు. మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలకు భక్తులు విచ్చేసి



జయప్రదం చేయాలని ఆలయ చైర్మన్ చంద్రశేఖర్ తెలిపారు. అష్టతీర్థాల సంగమం, దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన ఝరాసంగం కేతకి సంగమేశ్వర దేవాలయంలో మహాశివ రాత్రి నవాహ్నిక బ్రహ్మోత్సవాలు బుధవారం ధ్వజారోహణంతో వీరశైవ ఆగమశాస్త్ర ప్రకారం ఘనంగా ప్రారంభమయ్యాయి. వేద పండితులు, అర్చకులు లోక కల్యాణార్థం ఆలయంలో బ్రహ్మోత్సవ శివసంకల్పం నిర్వ హించారు. దేశం శాంతి, సౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రజలం దరూ ఆయురారోగ్య ఐశ్వర్యా లతో ఉండాలని కాంక్షిస్తూ వేద పండితులు మహాసంకల్పం చేశారు. కేతకి వనంలో సేకరిం చిన పుట్టమట్టిని ఆలయానికి తీసుకొచ్చి నవ ధాన్యాలను పుట్టమట్టిలో వేసి అంకురార్పణ చేశారు. ధ్వజస్తంభం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి నూతన వస్త్రంపై నంది చిత్రప టాన్ని దేవస్థానం చైర్మన్ చంద్రశేఖర్, ఆలయ కార్యనిర్వహణ అధికారి శివరుద్రప్ప, ప్రధాన అర్చకులు బసయ్య స్వామి, అంజయ్య స్వాములు ఆవిష్కరించారు. సకల దేవతలను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానిస్తూ ధ్వజారోహణం చేశారు. విఘ్నేశ్వర పూజ, స్వామివారికి రుద్రాభిషేకం, అమ్మవారికి కుంకుమార్చన నిర్వహిం చారు. అనంతరం ఉదయం




11:49 గంటలకు కేతకి సంగమేశ్వర స్వామి ప్రధాన ఆలయ శిఖర పూజను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. తొమ్మిది రోజుల పాటు కొనసాగనున్న ఈ బ్రహ్మోత్సవాలకు జిల్లా కలెక్టర్ ప్రావీణ్య నేతృత్వంలో ఇప్పటికే పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. తెలంగాణతోపాటు కర్ణాటక, మహా రాష్ట్రల నుంచి లక్షలాదిగా తరలివచ్చే భక్తుల కోసం మంచినీటి సౌకర్యం, చలువ పందిళ్లు, ప్రత్యేక స్నానపు గదులు ఏర్పాటు చేశారు. జహీరాబాద్ ఆర్డీవో దేవుజా స్వయంగా ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. అద్భుతమైన విద్యుత్ దీపాలంకరణతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు హనుమంతరావు పాటిల్, ధర్మకర్తలు మల్లయ్యస్వామి, నవాజ్ రెడ్డి, సంగమేశ్వర్ పాటిల్, గాలప్ప పాటిల్, నాగేశ్వర్, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా మున్సిపాలిటీ ఎన్నికలు

**ఎన్నికల ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్**




**మేడ్చల్,నేటిధాత్రి:** మేడ్చల్ జిల్లాలోని మూడు మున్సిపాలిటీలకు జరిగిన ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. మూడు మున్సిపాలిటీలోని రెండు చోట్ల మినహా ఇతర అన్నిచోట్ల పోలింగ్ సక్రమంగా జరిగింది. మొదట మందకోడిగా సాగిన పోలింగ్ ఆ తర్వాత పొంచుకుంది. 7:00 నుంచి 9 గంటల వరకు రెండు గంటల వ్యవధిలో 15% లోపు పోలింగ్ ఆ తర్వాత 11, ఒంటిగంట వరకు పోలింగ్ శాతం అంతకంతకు పెరుగుతూ వచ్చింది. ఒకటి గంటల వరకు మూడు మున్సిపాలిటీలో 50 శాతానికి మించి పోలింగ్ జరిగింది. గట్టి పోలీస్ బందోబస్తు మధ్య ఎన్నికలు జరిగాయి. పోలింగ్ కు మూడు రోజుల కిందట అలియాబాద్ మున్సిపాలిటీ లాల్ గడి మలక్పేట్ లో కాంగ్రెస్, బిఆర్ఎస్ల మధ్య జరిగిన గొడవతో బందోబస్తును మరింత పెంచారు. సమస్యాత్మక గ్రామాలుగా గుర్తించిన అద్రాస్ పల్లి, కొల్తూరు గ్రామాల్లో బందోబస్తును మరింత పెంచారు. సైబరాబాద్ పోలీస్ కమిషనర్ రమేష్ లాల్ గడి మలక్పేట్ ను సందర్శించి, బందోబస్తును పర్యవేక్షించారు. కాగా జిల్లా కలెక్టర్ మన చౌదరి, ఎన్నికల పరిశీల కురాలు విజయ కాంతి వెస్లీ తో కలిసి మూడు మున్సిపాలిటీల్లో ని పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి, ఓటింగ్ నిర్వాహణ, ఓటర్లకు కల్పిస్తున్న సౌకర్యాలను పర్యవేక్షించారు. ఎన్నికల అధికారులకు



పలు సూచనలు చేశారు. అడిషనల్ డిసిపి పురుషోత్తం, ఏసీపీ లు శ్రీనివాస్ రెడ్డి, బాలగంగి రెడ్డి, మేడ్చల్ జిల్లాలో జరుగుతున్న మునిసిపల్ ఎన్నికలను పరిశీలించారు. కేశవరం, కొల్తూరు, మూడు చింతలపల్లి, ఉద్దమర్రి గ్రామాలను సందర్శించి, భద్రత ఏర్పాట్లను కట్టుదిట్టం చేశారు. ఇది ఇలా ఉంటే అలియాబాద్ మున్సిపాలిటీ ఐదో వార్డులో బిజెపి అభ్యర్థి నకిలీ వెండి నాణేలను ఓటర్లకు అందజేసినట్టు ఆరోపణలు వచ్చాయి. విషయాన్ని గుర్తించిన ఓటరు సదరు అభ్యర్థిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే రావల్కోల్ లో ఓటు వేయడానికి వచ్చిన వారిపై డి ఐ కిరణ్ శాంతి భద్రతల విధుల్లో భాగంగా లాటీ ఛార్జ్ చేశారు. దీనీ పై సిపిఎం నేత నరేష్ తో పాటు ఓటర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. సాయంత్రం 5 గంటలకు పోలింగ్ ముగిసే సరికి ఎల్లంపేట్ మునిసిపల్ 83.28 %, అలియాబాద్ మునిసిపల్ 79.62 % మూడుచింతలపల్లి మునిసిపల్ 89.06 శాతం పోలింగ్ నమోదు అయినట్లు అధికారులు వెల్లడించారు.

# విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదు జిల్లా ఎస్పీ సంకీర్త్




**భూపాలపల్లి నేటిధాత్రి:** మున్సిపల్ ఎన్నికల ఫలితాల అనంతరం విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదు -- జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ మున్సిపల్ ఎన్నికల ఫలితాల అనంతరం ఎలాంటి విజయోత్సవ ర్యాలీలు, ఊరేగింపులు, బైక్ ర్యాలీలు, డీజేలు, టపాకాయలు కాల్చడం వంటి చర్యలకు అనుమతి లేదని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ తెలిపారు. గెలిచిన అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తనా నియమావళికి కట్టుబడి ఉండాలని సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తించే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.లెక్కింపు కేంద్రాల వద్ద శాంతిభద్రతలు కాపాడేందుకు పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రత్యేక బందోబస్తు, క్యూ.ఆర్.టి టీములు, డాగ్ స్క్వాడ్, బాంబ్ డిస్పోజల్ టీములు, స్ట్రైకింగ్ ఫోర్సులు సిద్ధంగా ఉంచినట్లు పేర్కొన్నారు.ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తప్పనిసరిగా పాటించాలి.ఫలితాల అనంతరం విజయోత్సవ ర్యాలీలు, ఊరేగింపులు, బైక్ ర్యాలీలు, డీజేలు, టపాకాయలు పూర్తిగా నిషేధం.శాంతిభద్రతలకు భంగం కలిగించే చర్యలు చేయరాదు.నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేసి రిమాండ్‌కు పంపించబడతారుర్యాలీలు, ఊరేగింపులు నిర్వహించాలంటే సంబంధిత అధికారుల అనుమతి మరియు వారు నిర్దేశించిన తేదీల్లో మాత్రమే నిర్వహించాలి.ప్రజలందరూ శాంతి, సామరస్య వాతావరణాన్ని కాపాడుతూ ఫలితాలను పరస్పర గౌరవంతో స్వీకరించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# రోడ్డు వేశారు నీరు మరిచారు



**కల్వకుర్తి,నేటిధాత్రి:** నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణంలో ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా పోస్ట్ ఆఫీస్ పక్కన ప్రధాన రహదారి నుండి మార్కెట్ రోడ్డు ప్రధాన రహదారి వరకు, గాంధీనగర్ లో కోట్ల రూపాయలు వెచ్చించి సీసీ రోడ్లు వేశారు కానీ రోడ్లు వేసిన తర్వాత రోడ్డు బలంగా పటిష్టంగా కావడానికి కనీసం 10 నుంచి 15 రోజుల వరకు నీరు పట్టాలి కానీ రోడ్డు వేసిన కాంట్రాక్టర్ ఒక్కసారి మాత్రమే ఆ రోడ్డుకు నీరు పట్టారు సంబంధిత శాఖ అధికారులు కూడా నిమ్మకు నీరెత్తి నట్టుగా చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు.కోట్ల రూపాయల ప్రజాధనంతో నిర్మాణాలు చేపట్టి ఇలా గాలికి వదిలేస్తే ప్రజాధనం వృథా అవుతుంది అని రోడ్డు నిర్మాణాలు పటిష్టత కోల్పోయి త్వరగా రోడ్లు చెడిపోతాయని పట్టణవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# యువతకు ఆదర్శంగా రాష్ట్ర యువజన కాంగ్రేస్ కార్యదర్శి కుంజా సూర్య గారు

**కన్నాయిగూడెం మండల ఇంచార్జి బుట్టాయిగూడెం (సర్పంచ్) జాడి రాంబాబు**



**ఏటూరునాగారం,నేటిధాత్రి** యువనేత మంత్రివర్యులు సీతక్క గారి తనయుడు కుంజా సూర్య గారి ఆదేశాలతో కన్నాయిగూడెం మండల వాలీబాల్ టీం కు డ్రస్ కోడ్ పంపిణీ చేసినా బుట్టాయిగూడెం సర్పంచ్ జాడి రాంబాబు గారుమహారాష్ట్ర ముక్కిడి గుట్టలో జరుగుతున్న వాలీబాల్ టోర్నమెంట్ కు వెళుతున్న కన్నాయిగూడెం మండల వాలీబాల్ టీం కు అల్ ది బెస్ట్ తెలియజేసి మంచి విజయంతో తిరిగి రావాలని కోరారు...అదే విధంగా సర్పంచ్ జాడి రాంబాబు గారు మాట్లాడు మండలంలోని యువతకు ఎటువంటి సమస్యలు ఉన్నా చదువుతో పాటు ఆటలు కూడా ముఖ్యం యువతకు ఎటువంటి స్పోర్ట్స్ వస్తువులు అవసరం అయినా యువనేత సూర్య గారికి తెలియజేసి నా వంతుగా యువతను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తా అని తెలియజేసారు అలాగే మారుమూలా ప్రాంతం అయినా కన్నాయిగూడెం మండలాన్ని యువనేత కుంజా గారు దత్తతు తీసుకోని యువతని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లడమే తమ కృషి పట్టుదల అని తెలియజేసారు....ఈ కార్యక్రమంలో కన్నాయిగూడెం మండల యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గాందర్ల నర్సింగరావు, మండల యూత్ ఉపాధ్యక్షులు కుమ్మరి వెంకట్, బుట్టాయిగూడెం యూత్ అధ్యక్షులు జనగాం వసంత రావు, బుట్టాయిగూడెం వార్డు మెంబెర్ మండల యూత్ నాయకులు కుమ్మరి కుమార్, మండల యూత్ నాయకులు జాడి నరేష్, బుట్టాయిగూడెం సీనియర్ నాయకులు జనగాం వెంకటయ్య,తదితరులు పాల్గొన్నారు

# బీఆర్ఎస్ విజయంలో కార్యకర్తలకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు

**జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు**




**జహీరాబాద్,నేటిధాత్రి:** జహీరాబాద్ మరియు కోహీర్ మున్సిపాలిటీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థుల గెలుపుకై కష్టపడిన ప్రతి కార్యకర్తకు ప్రతి నాయకుడికి కృతజ్ఞతలు.అధికార పార్టీ ప్రలోభాలకు లొంగకుండా బిజెపి కాంగ్రెస్ పార్టీల అసత్య ప్రచారాలను తిప్పి కొట్టినా బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియాకు కష్టకాలంలో పార్టీ కోసం పని చేసిన ప్రతి ఒక్క కార్యకర్తకు నాయకుడికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను ముఖ్యంగా ఓట్లు వేసి బీఆర్ఎస్ అభ్యర్థులను ఆశీర్వదించిన జహీరాబాద్ మరియు కోహీర్ మున్సిపాలిటీ ప్రజలకు నా హృదయపూర్వక ధన్యవాదాలు. తెలిపిన ఎమ్మెల్యే మాణిక్ రావు

# 4లేబర్ కోడ్స్, జిబి జీ రామ్ జి చట్టం రద్దు చేయాలి

**విజయవంతం అయిన జాతీయ సమ్మె**


**సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారపెల్లి మల్లేష్ డిమాండ్**




**భూపాలపల్లి,నేటిధాత్రి:** 4 లేబర్ కోడ్స్,జిబిజి రామ్ జి చట్టం, విత్తన చట్టం రద్దు చేయాలని,8 గంటల పని విధానాన్ని అమలు చేయాలని పిలుపు నిచ్చిన జాతీయ సమ్మె విజయవంతం అయ్యిందని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారపెల్లి మల్లేష్,ఆల్ ఇండియా సెంట్రల్ కౌన్సిల్ ఆఫ్ ట్రేడ్ యూనియన్ ( ఏఐసిసిటియు )జిల్లా కార్యదర్శి కన్నూరి దానియెల్ కోరారు. ఈ సందర్బంగా వారు టేకుమట్ల మండల కేంద్రంలో మాట్లాడుతూ దేశంలో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను, కేంద్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశ పెట్టిన 4లేబర్ కోడ్స్ రద్దు చేస్తూ కార్మికులు పోరాడి సాధించుకున్న 29 చట్టాలను కొనసాగించాలని, 8 గంటల పని విధానం అమలు చేయాలని, ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తూ జిబిజి రామ్ జి చట్టాన్ని రద్దు చేయాలని, జాతీయ విత్తన చట్టం, విద్యుత్ సవరణ బిల్లును రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వం కార్మికుల, ప్రజా వ్యతిరేక విధానాలు ఉపసంహరించు కోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమ్మెకు ఎమ్మార్పీఎస్ టిఎస్ జిల్లా అధ్యక్షులు ఎలుకటి రాజయ్య మాదిగ సంపూర్ణ మద్దతు తెలిపారు.కార్యక్రమంలో హమాలీ యూనియన్ నాయకులు మచ్చ రాజయ్య, మారపెల్లి కొమురయ్య, రామ్ కుమారస్వామి, రాం వర్ధన్, తిప్పనవేని యుగేందర్,సముద్రాల సరోత్తమ్, ఎలుకటి జంపయ్య, ఎలుకటి కుమార్, జీడీ ఈశ్వర్, మల్లా రెడ్డి, కనుమల్ల సారయ్య,ఇచ్చాంతుల కృష్ణ, ఆశా కార్యకర్తల మండల అధ్యక్షురాలు ఐరెడ్డి తిరుమల, సరిత, శాంత, రమ, విజయ తదితరులు పాల్గొన్నారు.

# 33 వ వార్డులో మున్సిపల్ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ నేతలపై దాడి పై

**జన సమితి జిల్లా అధ్యక్షులు ఎం ఏ ఖాదర్ పాషా ఖండన**




**వనపర్తి,నేటిధాత్రి:** వనపర్తి జిల్లా కేంద్రంలో బుధవారం 33 వ వార్డు గౌతమ్ మోడల్ స్కూల్ దగ్గర టిఆర్ఎస్ నేతలు కాంగ్రెస్ నేతలపై దాడులు చేశారని తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు ఎం ఏ ఖాదర్ పాషా సేల్ 83 28 15 89 49 తెలిపారు 33 వ వార్డు ప్లానింగ్ బోర్డ్ వైస్ చైర్మన్ డాక్టర్ జి చిన్నారెడ్డి ఏరియా దివంగత మాజీ ఎమ్మెల్యే జయరాములు ఇంటి దగ్గర నానా హంగామా సృష్టించారని ఆయన




ఖండించారు మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అండదండలతో వనపర్తి లో ప్రశాంతంగా ఎన్నికలు జరిగే 33 వ వార్డులో ఆర్యవైశ్య కాంగ్రెస్ అభ్యర్థి ఎస్ ఎల్ ఎన్ మాధవి రమేష్ పోటీ చేశారని వారి కుటుంబ సభ్యులను ఆర్యవైశ్య కులం పేరుతో దూషించారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు . ఇంకా వనపర్తి లో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అండదండలు చూసుకొని బీ ఆర్ ఎస్ నేతలు విర్రవీగిపోతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు వీడియో రికార్డ్స్ పోలీసులతో ఉన్నాయని వాటిని సేకరించి దాడులు చేసిన వారిపై కేసులు నమోదు చేయాలని ఆయన ప్రభుత్వ న్ని డిమాండ్ చేశారు ప్రశాంతంగా ఉన్న వనపర్తిని రాయలసీమ తరహాలో వనపర్తి లో 33 వ వార్డులో దాడులు చేశారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు ఏది ఏమైనా మున్సిపల్ ఎన్నికల్లో ప్రజా తీర్పును శిరసా వహించాల్సిందేనని ఖాదర్ పాషా విలేకరులకు తెలిపారు వనపర్తి లో ప్రశాంత త వాతావరణం నెలకొనుటకు ప్రజలకు రక్షణ కల్పించాలని ఆయన పోలీసు శాఖను కోరారు

# తిరుపతి తాగునీటి సమస్యకు హెచ్ ఎన్ ఎస్ ఎస్, జిఎన్ ఎస్ ఎస్ త్వరగా పూర్తి చేయండి

## అసెంబ్లీలో ఎమ్మెల్యే ఆరణి వినతి....



**తిరుపతి,నేటిధాత్రి:** తిరుపతి, తిరుమల తాగునీటి కొరత తీర్చేందుకు హంద్రీ–నీవా సుజల స్రవంతి పథకం ద్వారా కళ్యాణి డ్యాంకు నీరందించడంతోపాటు గాలేరు – నగరి సుజల స్రవంతి ద్వారా బాలాజీ రిజర్వాయర్ కు నీరు అందించాలని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ప్రభుత్వాన్ని కోరారు. తక్షిణ నీటి అవసరాల కోసం 85 కోట్లు మంజూరు చేయాలని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అసెంబ్లీలో గురువారం ఉదయం ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తిరుపతి, తిరుమల తాగునీటి కొరతపై మాట్లాడారు. తిరుపతి నగరానికి తాగునీరు అందించే వ్యవస్థ 30 ఏళ్ళ కిందటిదని ప్రభుత్వం దృష్టికి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తీసుకెళ్ళారు. నగర జనాభా త్వరితగతిన పెరిగి ప్రస్తుతం లక్ష పది వేల ఇళ్ళులే కాకుండా ఆస్పత్రులు, విద్యాసంస్థలు, హెటల్స్, హోమ్ స్టే, ఇతర వాణిజ్య సంస్థలు భారీగా పెరిగాయని ఆయన చెప్పారు. దీంతో తిరుపతిలో రెండు రోజులకు ఒకసారి తాగునీరు అందిస్తున్నామని ఆయన సభ దృష్టికి తీసుకెళ్ళారు. కాగా ప్రస్తుతం తిరుపతి 68 ఎంఎల్ డి , తిరుమలకు 20 ఎంఎల్ డి నీటిని తెలుగుగంగా, కళ్యాణి డ్యాం ద్వారా అందిస్తున్నట్లు ఆయన ప్రభుత్వానికి విన్నవించారు. తెలుగు గంగ నుంచి నీటి తరలింపు పెంపుకు ఎండి పుత్తూరు నుంచి మంగళం వరకు నిర్మంచ తలపెట్టిన రెండవ పైప్ లైన్ పనులకు టిటిడి నలభై కోట్లు కేటాయించగా ఐదు కోట్లు టిటిడి విడుదల చేసి 35 కోట్ల రూపాయల విడుదలను టిటిడి పెండింగ్ లో ఉంచిందని ఆయన తెలిపారు. ప్రస్తుతం ఉన్న పంపింగ్ మరియు డిస్ట్రిబ్యూషన్ వ్యవస్థ ఆధునీకరించి హయ్యర్ డయామీటర్ పైపులు, ట్యాంకుల సహాయంతో మిట్ట ప్రాంతాలకు కూడా తగిన ప్రెషర్ తో నీటిని అందించేందుకు టిటిడి ఇవ్వాల్సిన 35 కోట్లకు తోడు అదనంగా 50 కోట్లు మంజూరు చేయాలని అసెంబ్లీ ద్వారా ప్రభుత్వాన్ని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అభ్యర్థించారు. హంద్రీ–నీవా సుజల స్రవంతి ద్వారా కళ్యాణి డ్యాంకు నీటిని అందించే పనులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మూలపల్లి చెరువు వద్ద శంఖుస్థాపన చేశారని ఈ పనులను వీలైనంత వేగంగా పూర్తి చేయాలని ఆయన సభ దృష్టికి తీసుకెళ్ళారు. అలాగే గాలేరు--నగరి సుజల స్రవంతి పథకం ద్వారా బాలాజీ రిజర్వాయర్ కు నీటిని అందించే కార్యక్రమానికి సంబంధించి అటవీ శాఖ అనుమతులను పొందేందుకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాన్ చొరవ చూపి పరిష్కరించాలని ఆయన కోరారు. దీనిపై రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు సమాధానం ఇస్తూ పుణ్యక్షేత్రమైన తిరుపతి, తిరములకు తాగునీరు అందించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంకల్పించారని త్వరలో హెచ్ ఎన్ ఎస్ ఎస్ కు టెండర్లు పిలిచి కళ్యాణి డ్యాంకు నీరందించే ప్రక్రియను వేగవంతం చేస్తామని చెప్పారు. అలాగే జిఎన్ ఎస్ ఎస్ భూసేకరణ, అటవీ అనుమతుల సమస్య ఉన్నా బాలాజీ రిజర్వాయర్, మల్లెమడుగు రిజర్వాయర్ లకు నీరు నింపే పనులను వేగవంతం చేస్తామని మంత్రి తెలిపారు.

# ఎల్ఐసి కార్యాలయం వద్ద ఉద్యోగులు ఏజెంట్ల నిరసన




**నర్సంపేట, నేటిధాత్రి:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్లు వెంటనే రద్దు చేయాలని దేశవ్యాప్త సమ్మెలో భాగంగా నర్సంపేట బ్రాంచ్ ఆఫీస్ ముందు ఎల్ఐసి ఏఓఐ సంఘం ఆధ్వర్యంలో ఉద్యోగులు,ఏజెంట్లు ధర్నా చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సంఘ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కొత్తపెల్లి రాంనర్సయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్స్ లను వెంటనే రద్దుచేసి పాత కార్మిక చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేయడాన్ని ఆపాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు భిక్షపతి,నరేందర్,చంద్రమౌళి,సదానందం,రవీందర్,నర్సంపేట బ్రాంచి అధ్యక్షులు పొనుగోటీ సుధాకర్ రావు, నర్సంపేట బ్రాంచ్ సెక్రటరీ ఎండి సుభానుద్దీన్, జోనల్ నాయకులు మొద్దు రమేష్,గౌరవ అధ్యక్షులు పెండ్లి రవి, వర్కింగ్ ప్రెసిడెంట్ మర్థ గణేష్ గౌడ్, రాష్ట్ర నాయకులు సాంబరాతి శ్రీనివాస్,కోశాధికారి కందికొండ రవికుమార్, క్లియర్ అధ్యక్షుడు ఆర్ చంద్రమౌళి ప్రచార కార్యదర్శి అల్లి రవి, డివిజన్ నాయకులు బూర రమేష్, చందు,అమృ, రఘుపతి, కుసుంబ బాబూరావు,కడారి వెంకటేశ్వర్ రావు,ఆనంతుల రమేష్ ముఖ్య సలహాదారుడు నాంపల్లి కొమురయ్య తదితర ఏజెంట్లు పాల్గొన్నారు.

# నెక్కొండలో కార్మిక సంఘాల భారీ ర్యాలీ

## నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలంటూ హెచ్చరిక




**నెక్కొండ, నేటిధాత్రి:** మండల కేంద్రంలో ఏఐటీయూసీ--సిఐటియు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో గురువారం భారీ ర్యాలీ నిర్వహించారు. హైస్కూల్ సెంటర్ నుంచి రైల్వే స్టేషన్ మీదుగా అంబేద్కర్ సెంటర్ వరకు కార్మికులు నినాదాలతో ప్రదర్శన చేపట్టారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు లేబర్ కోడ్స్ విధానాన్ని రద్దు చేయాలని, కనీస వేతనం రూ. 26,000గా నిర్ణయించాలని డిమాండ్ చేశారు.ర్యాలీ అనంతరం జరిగిన సభలో ఏఐటీయూసీ జాతీయ నాయకులు పనస ప్రసాద్, సిఐటియు రాష్ట్ర నాయకులు చాగంటి వెంకటయ్య, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కందిక చెన్నకేశవులు మాట్లాడుతూ కార్మికుల హక్కులను కాపాడుకోవడానికి అన్ని సంఘాలు ఏకతాటిపైకి రావాలని పిలుపునిచ్చారు. స్కీం వర్కర్లను శాశ్వతీకరించాలని, 50 సంవత్సరాలు నిండిన హమాలి కార్మికులకు నెలకు రూ. 6,000 పింఛన్ ఇవ్వాలని, ఆశా, అంగన్వాడీ, స్కావెంజర్ కార్మికులకు వేతన స్కేలు మరియు పని భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.డిమాండ్లు నెరవేర్చే వరకు కార్మిక పోరాటం కొనసాగుతుందని నాయకులు హెచ్చరించారు. కార్యక్రమంలో వివిధ కార్మిక, రైతు సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కార్మిక సంఘాల నిరసన



**శాయంపేట,నేటిధాత్రి:** శాయంపేట మండల కేంద్రం లోని కూడలి వద్ద దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు మద్దతు తెలుపుతున్న కార్మిక సంఘా లు తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర కార్యదర్శి బీసీ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి తెలంగాణ కొమురయ్య, బహుజనసంఘ అధ్యక్షుడు జిల్లా అధ్యక్షుడు మర పెల్లి క్రాంతి మాట్లాడు తూ కేంద్ర బిఏ ప్రభుత్వం కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలు నశించాలి నాలు గు లేబర్ కోర్టులను రద్దు చేయాలి, కాంట్రాక్టు ఔట్సో ర్సింగ్ ఉద్యోగాలు అన్ని పర్మినెంట్ చేయాలి, ప్రభుత్వ రంగ సంస్థలను పరిశ్రమలను ప్రైవేటు వికరణ చేయరాదు, కనీస వేతనము 26,000 రూ లుగా నిర్ణయించాలి, ఈ సమ్మె నిరసన కార్యక్రమంలో కార్మిక నాయకులు మండల వైస్ ప్రెసిడెంట్ అక్కినపల్లి యాకయ్య మారుపేరు సూర్యం ,సిద్ధం, కొత్తపెల్లి రాజన్న రాజు విమల లక్ష్మి పుష్ప ఎలిసా సరోజన పద్మ రవీందర్ పాల్గొన్నారు

# గుండంపల్లి గ్రామంలో ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సు



**మల్లాపూం,నేటిధాత్రి:** రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆదేశానుసారం నిర్వహిస్తున్న ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల్లో భాగంగా మల్లాపూర్ మండలం గుండంపల్లి గ్రామంలో గురువారం కేడీసీసీ బ్యాంకు మల్లాపూర్ శాఖ వారు కేవైసీ సురక్షిత బ్యాంకింగ్ కు మీ తొలి అడుగు" అనే నినాదంతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్ బి ఐ)రూపొందించిన అవగాహన ప్రచార పోస్టర్ను గ్రామంలో గ్రామ సర్పంచ్ దప్పుల పద్మ నరసయ్య ఆవిష్కరించారు. బ్యాంకు మేనేజర్ భూక్య ప్రవీణ్ మాట్లాడుతూ ఖాతాదారులు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిబంధనలకు అనుగుణంగా తమ కేవైసీని అప్డేట్ చేసుకోవాలని పేర్కొన్నారు. డిజిటల్ లావాదేవీలు జరుగుతున్న ప్రస్తుత తరుణంలో ప్రతి ఒక్కరూ ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన కలిగి ఉండాలని అలాగే సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచనలు అందించారు. అదేవిధంగా కేడీసీసీ బ్యాంకు డిపాజిట్లపై అత్యధిక వడ్డీ రేటు ఇస్తుందని ఖాతాదారులు బ్యాంకులో ఫిక్స్ డిపాజిట్లు చేయాలని కోరారు. అదేవిధంగా గుండంపల్లి గ్రామ సర్పంచ్ పద్మా నరసయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సేవింగ్ ఖాతా కలిగి ఉండాలని , నగదు రహిత లావాదేవీల పట్ల అప్రమత్తతతో ఉండాలని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో మండల మార్కెట్ కమిటీ చైర్మన్ అంతడుపుల పుష్పలత నర్సయ్య, బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ శ్రీనివాస్, అసిస్టెంట్ మేనేజర్ నాగరాజు, సిబ్బంది శ్రావణ్, ప్రవీణ్ ,రంజిత్, మల్లాపూర్ మరియు సిర్పూర్ సొసైటీ సెక్రటరీలు పాదం భూమేష్, మామిడి రాజేశ్వర్ రెడ్డి , గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# బీరంగూడ లో మహా శివరాత్రికి సర్వం సిద్ధం

## పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అధికారులతో కలిసి ఏర్పాట్ల పరిశీలన




**చెరువు,నేటిధాత్రి:** రాష్ట్రంలోనే ప్రసిద్ధ శైవ క్షేత్రంగా విరాజిల్లుతున్న బీరంగూడ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి క్షేత్రంలో మహాశివరాత్రి సందర్భంగా భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తిస్థాయిలో ఏర్పాట్లు సిద్ధం చేశామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. బీరంగూడ డివిజన్ పరిధిలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయంలో మహాశివరాత్రి సందర్భంగా ఐదు రోజులపాటునిర్వహించనున్న, ఉత్సవాలనువురస్కరించుకొని గురువారం వివిధ శాఖల అధికారులతో కలిసి ఎమ్మెల్యే జిఎంఆర్ మరోమారు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలను స్వయంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివరాత్రి సందర్భంగా స్థానిక భక్తులతో పాటు వివిధ రాష్ట్రాలకు చెందిన సుమారు నాలుగు లక్షల మందికి పైగా భక్తులు స్వామివారిని దర్శించుకునే అవకాశం ఉందని తెలిపారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని సామాన్య భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా దర్శన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఐదు రోజులపాటు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసేందుకు ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ రూమ్ సైతం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. భక్తుల సంఖ్యకు అనుగుణంగా క్యూలైన్లు సైతం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. స్వామి దర్శనానికి వచ్చే భక్తులందరూ. అధికారి యంత్రాంగానికి సంపూర్ణ సహకార అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ పాండురంగారెడ్డి, మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, ఆలయ కమిటీ చైర్మన్ సుధాకర్ యాదవ్, తహసిల్దార్ వెంకటేష్, అమీన్పూర్ డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్, సిఐ నరేష్, ఆలయ ఈవో శశిధర్, ఆలయ కమిటీ సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.







# వనపర్తి మున్సిపల్ కౌంటింగ్ కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్



**వనపర్తి,నేటిధాత్రి:** వనపర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన మున్సిపల్ ఎన్నికల కౌన్సిలర్ల ఓట్లు లెక్కింపు కౌంటింగ్ సెంటర్ ని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి తనిఖీ చేశారు కలెక్టర్ వెంట డీఎస్పీ వెంకటేశ్వర్లు అధికారులు ఉన్నారు వనపర్తి జిల్లా లో 5 మున్సిపాలిటీ లకు సంబంధించిన ఓట్ల లెక్కింపు ఎదయం 8 గంటల క ప్రారంభ ము అయి.మధ్యాహ్నం వరకు మున్సిపల్ కౌన్సిలర్ల ఫలితాలు వెలువడు తాయని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురబి ఒక ప్రకటన లో విలేకరులకు తెలిపారు జిల్లాలో ఓట్ల లెక్కింపు కేంద్రలను కలెక్టర్ పరిశీలించారు ఓట్ల లెక్కింపు కేంద్రలలో గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని కలెక్టర్ తెలిపారు

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థుల క్షేత్ర పర్యటన




**నర్సంపేట,నేటిధాత్రి:** ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ నర్సంపేట వాణిజశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులు క్షేత్ర పర్యటనలో (జిజ్ఞాస విద్యార్థుల స్టడీ ప్రాజెక్ట్ లో) భాగంగా వాణిజ్య విభాగం ఆధ్వర్యంలో ఇండెల్ మనీ నర్సంపేట శాఖను సందర్శించారని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ తెలియజేశారు. ఈ క్షేత్ర పర్యటన ద్వారా బ్యాంకింగ్ మరియు ఫైనాన్స్ రంగానికి సంబంధించిన ప్రాయోగిక జ్ఞానం విద్యార్థులకు అందించడమే ముఖ్య ఉద్దేశ్యం అని విద్యార్థులు క్షేత్ర పర్యటన ద్వారా సంపూర్ణ జ్ఞానాన్ని పొందుతారని క్షేత్రస్థాయిలో ఏం జరుగుతుందో క్షుణ్ణంగా తెలుసుకునే అవకాశం ఉంటుందని విద్యార్థులను ఇలాంటి పర్యటనలు అవసరమని విభాగాధిపతి ఎం.సోమయ్య తెలియజేశారు.ఇండెల్ మనీ నర్సంపేట బ్రాంచ్ మేనేజర్ శ్యామల రాజు మరియు శాఖ సిబ్బంది విద్యార్థులకు ఆర్థిక సేవలు, రుణాల విధానం, బంగారం రుణాలు, కస్టమర్ సేవలు, మరియు శాఖ నిర్వహణ విధానాలపై సమగ్ర వివరణ ఇచ్చారు. విద్యార్థులు వాళ్లతో మమేకమవుతూ ఆసక్తిగా ప్రశ్నలు అడిగి తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు.ఈ సందర్భంగా వాణిజ్య విభాగం తరఫున ఇండెల్ మనీ నర్సంపేట శాఖ మేనేజర్ శ్యామల రాజు గారికి మరియు సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే ఈ విద్యా పర్యటనకు అనుమతి ఇచ్చిన కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ గారికి వాణిజ్య విభాగం తరుపున వాణిజ్య శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ ఎం సోమయ్య ధన్యవాదాలు తెలియజేశారు.ఈ ఫీల్డ్ ట్రిప్ ద్వారా విద్యార్థులకు ప్రాయోగిక అవగాహన పెరిగి, భవిష్యత్తులో వారి విద్యా ప్రయాణానికి ఉపయోగపడే విలువైన అనుభవం లభించిందని డాక్టర్ రాజీరు తెలియజేశారు.

# ఎస్ జి టి యు జిల్లా క్యాలెండర్ ఆవిష్కరణబి



**జహీరాబాద్,నేటిధాత్రి:** ఎస్ జి టి యు సంగారెడ్డి జిల్లా క్యాలెండర్ ను జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు చేతుల మీదుగా కలెక్టరేట్ కార్యాలయంలో ఆవిష్కరించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో అధికారులు డిసిఇబి కార్యదర్శి లింబాజి మరియు జిల్లా సైన్స్ కేంద్రం అధికారి సిద్దా రెడ్డి,జహీరాబాద్ మండల విద్యాధికారి మానయ్య మరియు ఎస్ జి టి యు జిల్లా అధ్యక్షులు ఆకుల ప్రభాకర్ , జిల్లా ప్రధాన కార్యదర్శి నిమ్మల కిష్టయ్య , రాష్ట్ర కార్యదర్శి అమృత్ ,జిల్లా మహిళా అధ్యక్షురాలు అరికెల నళిని, జిల్లా నాయకులు వసంత్, మొహమ్మద్, యూసుఫ్, శివ కుమార్ , నారాయణ , స్వర్ణలత , మహేశ్వరి , గురునాథ్, నారాయణ, వివిధ మండల అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు శివ శేఖర్, మొహమ్మద్, షెకీల్, సుకుమార్ , విశ్వనాథ్ , దయాకర్ , రాజేంద్ర ప్రసాద్ , కాశీనాథ్ , పాండు, విజయ్, ప్రశాంత్ ,రాధే శ్యామ్, తదితరులు పాల్గొన్నారు

# చేవెళ్ల నియోజకవర్గ ఫాస్టర్స్ నూతన కమిటీ ఎన్నిక

## సమాజానికి సేవలందించడంలో చర్చిల పాత్రను పెంచుతుంది

## అధ్యక్ష, కార్యదర్శిలు నర్సిములు, రాజేందర్



**చేవెళ్ల, నేటిధాత్రి:** చేవెళ్ల నియోజకవర్గ ఫాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం శంకర్పల్లిలోని షారోని ప్రార్థన మందిరంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చేవెళ్ల నియోజకవర్గ నూతన ఫాస్టర్స్ కమిటీని ఎన్నుకున్నారు. అనంతరం ఎన్నికైన కమిటీలో నియోజకవర్గ ఫాస్టర్స్ అధ్యక్షులుగా ఆసాపు ( నర్సింలు ), ఉపాధ్యక్షులుగా ఎం. అనంతరావు ( జేమ్స్), కార్యదర్శిగా దప్పు. రాజేందర్, సహాయ కార్యదర్శిజి. ప్రేమానందం, కోశాధికారి వై.మల్లేష్( ఇస్సాకు) గాఎన్నుకున్నారు. సలహాదారులు గా, ఎన్.కృష్ణ పి.యాదయ్య, పి.సంజీవరావు, పి.ఎం. సామ్యూల్,పి.అబ్రహం, ఎమ్.ఎమ్. సామ్యూల్, ఎన్.లింగం, వి. దానియేలు, ఎన్.సంజీవరావు, జి.సామ్యూల్,డి.జయకర్, వై.రమేష్ లతో నియోజకవర్గ ఫాస్టర్స్ నూతనకమిటీ ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షులు నర్సింలు (ఇస్సాకు )మాట్లాడుతూ..పాస్టర్లందరిని ఏకతాటిపైకి తెచ్చి, వారి హక్కుల కోసం పోరాడుతుందని, ప్రభుత్వ పథకాలు మరియు ఇతర సదుపాయాలను పాస్టర్లకు అందజేయడంలో కృషి చేస్తుందన్నారు. కమిటీ కార్యదర్శి దప్పు రాజేందర్ మాట్లాడుతూ..ఈ కమిటీ చర్చిల సమస్యలను ఆధ్యాత్మికంగా, సామాజికంగా సమాజానికి సేవలందించడంలో చర్చిల పాత్రను పెంచుతుందని, చర్చిల అభివృద్ధికి, మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకుంటుందని అన్నారు. పాస్టర్ల అవసరాలను తీర్చడంలో చురుకుగా వ్యవహరిస్తుందని, ఇది పాస్టర్ల సమాజానికి ఒక ఆశాకిరణంగా మారుతుందని అన్నారు. చేవెళ్ల నియోజకవర్గం కమిటీ సభ్యులుగా పాలకవర్గముగా నియమితులైన ఫాస్టర్లు ఈ నూతన కమిటీని ప్రభువు కృపలో దేవుడు బలపరిచి చేవెళ్ల నియోజకవర్గంలో అనేక కార్యాలు జరిపించాలని దేవుడిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మండలాల ఫాస్టర్స్, నూతన కమిటీ కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ డిప్యూటీ కలెక్టర్ సురేందర్ రెడ్డి బినామీ ఆస్తులపై న్యాయవిచారణ జరపాలి

**ప్రజా సంఘాల నాయకుల డిమాండ్**




**వరంగల్, నేటిధాత్రి:** వరంగల్ మున్సిపల్ కమిషనర్‌ను ఈరోజు పలువురు ప్రజా సంఘాల నాయకులు కలిసి మాజీ డిప్యూటీ కలెక్టర్ సురేందర్ రెడ్డి పై తీవ్రమైన ఆరోపణలతో ఫిర్యాదు చేశారు. శాయంపేట శివారులోని సర్వే నెంబర్ 320ను తప్పుడు విధంగా 306గా మార్చి, కుటుంబ సభ్యుల పేర్లతో నకిలీ రిజిస్ట్రేషన్ పత్రాలు సృష్టించి మున్సిపల్ అనుమతులు పొందినట్లు వారు ఆరోపించారు. ఈ అక్రమాల కారణంగా ఒక పేద కుటుంబం అన్యాయానికి గురైందని, తక్షణమే ఆ అనుమతులను రద్దు చేసి బాధితులకు న్యాయం చేయాలని కమిషనర్‌ను కోరినట్లు తెలిపారు. భూసర్వే నంబర్ల మార్పు, రిజిస్ట్రేషన్ ప్రక్రియలో జరిగిన అనుమానాస్పద మార్పులపై సమగ్ర విచారణ జరపాలని విజ్ఞప్తి చేశారు. ఫిర్యాదును స్వీకరించిన మున్సిపల్ కమిషనర్ సంబంధిత అధికారులకు ప్రాథమిక విచారణ జరిపి నివేదిక సమర్పించాలని ఆదేశించినట్లు సమాచారం. అదేవిధంగా, సురేందర్ రెడ్డి ఆర్డీవోగా పనిచేసిన కాలంలో సంపాదించిన ఆస్తులపై సమగ్ర న్యాయవిచారణ జరిపి, బినామీ ఆస్తుల వివరాలను వెలికితీయాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ప్రభుత్వ సేవలో ఉన్నత హోదాలో పనిచేసిన వ్యక్తిపై వచ్చిన ఆరోపణలు తీవ్రమైనవని, పారదర్శక విచారణ జరిపి నిజానిజాలు వెలుగులోకి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘీ ఎలేందర్ (తెలంగాణ దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి), సుంచు రాజేందర్ (దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర నాయకులు), కలకోటి మహేందర్ (అడ్వకేట్, అసైన్డ్ భూమి పరిరక్షణ సంఘం అధ్యక్షులు), బెజ్జంకి యాకంబ్ర చారి, మంద నవీన్, పోలేపాక మల్లేష్, నర్సింగరావు, రమేష్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్లను రద్దు చేయాలి ఉపాధి హామీ చట్టాన్ని పునర్దించాలి

**మోడీ సర్కార్ దిగి వచ్చేంతవరకు ఐక్య పోరాటాలను కొనసాగిస్తాం.....**

**కార్మికుల పోరాటానికి ప్రభుత్వాలు దిగిరాక తప్పదు......**

**కరకగూడెం,, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,,**




**భద్రాద్రి,నేటిధాత్రి:** 44 కార్మిక చట్టాలను తొలగించి నాలుగు లేబర్ కోడ్లతో కార్మికులకు మరణ శాసనాన్ని రాయాలని చూస్తున్న మోడీ నీ గద్దె దించే వరకు కార్మిక కర్షక ఐక్య పోరాటాలు ఆగవని మోడీ నిరంకుశ విధానాలపై కార్మికులకు ఉన్న వ్యతిరేకత దేశవ్యాప్త సమ్మెతో మరోసారి ప్రపంచానికి తెలిసిందని సిఐటియు మండల కన్వీనర్ కొమరం కాంతారావు స్పష్టం చేశారు. దేశవ్యాప్త కార్మిక సార్వత్రిక సమ్మె కరకగూడెం మండలం లో విజయవంతమైంది సమ్మెతో అన్ని స్కీం వర్కర్లైన ఆశ అంగన్వాడి మధ్యాహ్న భోజన ప్రభుత్వ శానిటేషన్ గ్రామపంచాయతీ కార్మికులు స్వచ్ఛందంగా సమ్మెలో కార్మిక ప్రదర్శన నిర్వహించి సమ్మెను విజయవంతం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో మోడీ అధికారం చేపట్టిన నాటినుండి ఒక్కొక్కటిగా కార్మిక హక్కులను కాలరాస్తూ చివరి అస్త్రంగా కార్మిక చట్టాలను సైతం రద్దు చేశారని అన్నారు. కార్మికులను కట్టు బానిసలుగా మార్చే లేబర్ కోడ్లను ఈ సంవత్సరం ఏప్రిల్ నుండి అమల్లోకి తీసుకురావాలని ఇప్పటికే రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం ఆదేశాలను జారీ చేసిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 8 గంటల పని విధానాన్ని రద్దుచేస్తూ 12 గంటల పని విధానాన్ని తీసుకురావటమే కాకుండా కార్మికులను విభజించి పాలించే విధంగా యూనియన్లు పెట్టే అవకాశాన్ని కూడా లేకుండా మోడీ సర్కార్ నిరంకుశంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలని స్కీం వర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రతివేసిన కార్మిక చట్టాలను పునర్దించాలని వారు డిమాండ్ చేశారు. మోడీ సర్కార్ దిగివచ్చేంత వరకు సిఐటియు ఆధ్వర్యంలో దశల వారి ఉద్యమాలను కొనసాగిస్తామని ఈ సమ్మెతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కళ్ళు తెరవకపోతే కార్మిక ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. అనంతరం తాసిల్దార్ వట్టం కాంతారావు కు సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారుఈ కార్యక్రమంలో అంగన్వాడి రంగం నాయకులు భవాని, స్వరూప, సుజాత, శిరీష, మంగతాయారు గ్రామపంచాయతీ రంగం కార్మికులు గుమ్మడవెల్లి కృష్ణ ధనుంజయ్ చర్ప సాంబశివరావు, రమాదేవి ,సావిత్రి , మంగమ్మ తదితరులు పాల్గొన్నారు

# శివరాత్రి మహోత్సవాలకు కట్టుదిట్టమైన భద్రత

**భక్తులకు ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు**

**భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్**

**కోటగుళ్లలో స్వామివారికి ప్రత్యేక పూజలు**



**గణపురం,నేటిధాత్రి:** గణపురం మండల కేంద్రంలో శివరాత్రి పర్వదినం సందర్భంగా ఈనెల 15న కోటగుళ్లలో నిర్వహించే శివ కళ్యాణ మహోత్సవానికి కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయనున్నట్లు భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ తెలిపారు. గురువారం ఆయన కోటగుళ్లను సందర్శించారు. ఈ సందర్భంగా కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారికి పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో స్వామివారికి ఎస్పి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పరిసరాలను పరిశీలించారు. గోశాలను సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మహాశివరాత్రి వేడుకల సందర్భంగా ఆలయం వద్ద చేపట్టాల్సిన భద్రతా ఏర్పాట్లు (బందోబస్తు) పై పోలీసు అధికారులతో సమీక్ష నిర్వహించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని, రద్దీని దృష్టిలో ఉంచుకుని కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని సూచించారు. అనంతరం కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించి ఆలయ చిత్రాన్ని బహుకరించారు. ఆయన వెంట భూపాలపల్లి డి.ఎస్.పి అవిరి నేని సంపత్ రావు, గణపురం సిఐ కరుణాకర్ రావు, ఎస్ఐ రేఖ అశోక్ తదితరులు ఉన్నారు.

# ఐదు మున్సిపాలిటీలలో గులాబీ జెండా ఎగరేస్తున్నాం

**ప్రతి ఓటు కీలకమే..**

**కౌంటింగ్ సమయంలో అప్రమత్తంగా ఉండండి..**

**కౌంటింగ్ ఏజెంట్లు, అభ్యర్థులతో ఎమ్మెల్యే జిఎంఆర్ సమీక్ష సమావేశం..**



**పఠాన్‌చెరువు,నేటిధాత్రి:** తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మార్గదర్శకత్వంలో .. మాజీ మంత్రి కేటీఆర్, హరీష్ రావుల నాయకత్వంలో పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని ఐదు మున్సిపాలిటీలలో గులాబీ జెండా ఎగురవేసి.. కెసిఆర్ గారికి గిఫ్టుగా అందిస్తామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. గురువారం పటాన్చెరు డివిజన్ పరిధిలోని జిఎంఆర్ ఫంక్షన్ హాల్ లో.. నియోజకవర్గం పరిధిలోని ఇంద్రేశం, ఇస్నాపూర్, గడ్డపోతారం, జిన్నారం,



గుమ్మడిదల మున్సిపాలిటీలలో బిఆర్ఎస్ నుండి బరిలో దిగిన కౌన్సిలర్ అభ్యర్థులు, సీనియర్ నాయకులు, కౌంటింగ్ ఏజెంట్లతో ఎమ్మెల్యే జిఎంఆర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేపు జరగనున్న మున్సిపల్ ఓట్ల లెక్కింపు లో కౌన్సిలర్ అభ్యర్థులు, కౌంటింగ్ ఏజెంట్లు నిర్దేశించిన సమయంలో గా హాల్ లోకి వెళ్లాలని సూచించారు. కౌంటింగ్ జరిగే సమయంలో ప్రతి ఓటును నిశితంగా పరిశీలించాలని.. ఏదైనా సందేహం అనిపిస్తే వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లాలని తెలిపారు. గెలుపు ధ్రువీకరణ పత్రం అందించే వరకు అప్రమత్తంగా ఉండాలని కోరారు. అధిష్టానం సూచనలకు అనుగుణంగా గెలిచిన అభ్యర్థులందరూ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన క్యాంపులకు చేరుకోవాలని కోరారు. ప్రతిపక్ష పార్టీల ప్రలోభాలకు ఎట్టి పరిస్థితిలో లోను కాకూడదని.. అధిష్టాన నిర్ణయాన్ని ఉల్లంఘిస్తే పదవి కోల్పోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ప్రతి మున్సిపల్ పరిధిలోని సీనియర్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు అభ్యర్థులతో సమన్వయం చేసుకోవాలని కోరారు. బూటకపు హామీలు. మోసపూరిత ప్రకటనలతో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గడచిన రెండున్నర సంవత్సరాలుగా ప్రజలకు చేసింది ఏమీ లేదని దుయ్యబట్టారు. 6 గ్యారంటీలను అమలు చేయకపోవడంతో పాటు ప్రజా వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటూ అభివృద్ధి సంక్షేమాలను తుంగలో తొక్కిందని ఆరోపించారు. ప్రజలు తిరిగి కెసిఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని.. ఇందుకు అనుగుణంగానే మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధించబోతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, డిసిసిబి మాజీ వైస్ చైర్మన్ మాణిక్యం, మాజీ ప్రజా ప్రతినిధులు శంకర్ యాదవ్, సపాన దేవ్, సుధాకర్ రెడ్డి, బాల్ రెడ్డి. గోవర్ధన్ రెడ్డి. కుమార్ గౌడ్. వెంకటేష్, అంజయ్య యాదవ్, దేవానందం, తుమ్మల పాండురంగ రెడ్డి, యాదగిరి యాదవ్, శ్రీశైలం యాదవ్, సుధాకర్ రెడ్డి, గూడెం మధుసూదన్ రెడ్డి, విజయ్ కుమార్, దశరథ్ రెడ్డి, నరసింహ గౌడ్, పృథ్వీరాజ్, లియకత్, హమీద్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# మార్చి 11 న అభ్యర్థులకు రీకన్సిలియేషన్ సమావేశం

**జిల్లా కలెక్టరేట్ లో సమావేశం**

**అభ్యర్థులు తప్పనిసరిగా హాజరు కావాలి**

**మున్సిపల్ కమిషనర్ ఎస్. వెంకటేశం**



**చేవెళ్ల, నేటిధాత్రి:** 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల అభ్యర్థులు తమ ఖర్చుల వివరాలను జిల్లా కలెక్టరేట్‌లో సమర్పించాలి. ప్రచార కాలంలో సభలు, వాహనాలు, పోస్టర్లు, ఇతర ఖర్చుల రికార్డులను పారదర్శకంగా నిర్వహించి, ఎన్నికల ఫలితాలు వెలువడిన 30 రోజులలోపు నివేదికను సమర్పించడం తప్పనిసరి. ఈ సందర్బంగా గురువారం చేవెళ్ల మున్సిపల్ కార్యాలయంలో ఎన్నికల్లో పోటీచేసిన అభ్యర్థులతో కమిషనర్ వెంకటేశం సమావేశం ఏర్పాటు చేశారు. ఖర్చు ఖాతాలకు సంబంధించి అవగాహన కల్పించారు. అనంతరం చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలో ఎన్నికల్లో ఎన్నికల వ్యయ ఖాతాల తుది సమర్పణ కోసం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని మీటింగ్ హాల్, ఐడిఓసి భవనంలో మార్చి 11 న ఉదయం 10 గంటలకు రీకన్సిలియేషన్ సమావేశం జరుగుతుందని, ఈ సమావేశానికి అందరు తప్పనిసరిగా హాజరు కావాలని మున్సిపల్ కమిషనర్ ఎస్. వెంకటేశం తెలియజేశారు.

# ఓట్ల లెక్కింపుకు భూపాలపల్లిలో ఏర్పాట్లు పూర్తి

**జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ రాహుల్ శర్మ**



**భూపాలపల్లి,నేటిధాత్రి:** 13వ తేదీన నిర్వహించనున్న పురపాలక సంస్థల ఓట్ల లెక్కింపు ప్రక్రియను పారదర్శకంగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలో ని డా బిఆర్ అంబేద్కర్ క్రీడా ప్రాంగణంలోని మిని ఫంక్షన్ హాలులో ఓట్లు లెక్కింపు ప్రక్రియపై రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, కౌంటింగ్ సూపర్ వైజర్లకు ప్రత్యేక శిక్షణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓట్లులెక్కింపు కేంద్రంలో అనుసరించాల్సిన నియమావళి, ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, టేబుల్‌వైజ్ కౌంటింగ్ విధానం, బాలెట్ పేపర్లు వేరు చేయుట, పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు విధానం తదితర అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు. ఈ సందర్భంగాజిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ మాట్లాడుతూ ప్రతి రౌండ్ లెక్కింపు పూర్తయ్యే సరికి ఫలితాలను సమగ్రంగా నమోదు చేసి, సంబంధిత అభ్యర్థుల ఏజెంట్లు సంతకాలు తీసుకోవాలని, తదుపరి పరిశీలకుల అనుమతితో విజేతలను ప్రకటించాలని అధికారులకు సూచించారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని, ఎన్నికల సంఘం నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. లెక్కింపు కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టినట్లు తెలిపారు. గుర్తింపు కార్డు కలిగిన వ్యక్తులకు మాత్రమే అనుమతి ఉంటుందని తెలిపారు. సిబ్బంది ఉదయం 7 గంటల వరకు లెక్కింపు కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. సీసీ కెమెరాల పర్యవేక్షణలో కౌంటింగ్ ప్రక్రియ కొనసాగుతుందని, అనుమతి పొందిన వ్యక్తులకే ప్రవేశం కల్పించబడుతుందని స్పష్టం చేశారు. లెక్కింపు సిబ్బంది సమయానికి కేంద్రాలకు హాజరై తమ విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని ఎలాంటి. పొరపాటుకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. 10 టేబుల్స్ 10 మంది ఆర్ ఓలు 12 మంది టేబుల్ సూపర్ వైజర్స్ అసిస్టెంట్స్ 20 మంది. ఆధర్ స్టాఫ్ 40 మంది3 రౌండ్స్ ఉంటాయని తెలిపారుఈ శిక్షణ సమావేశంలో ఎస్పి సంకీర్త్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఆర్డిఓ హరికృష్ణ, మున్సిపల్ కమిషనర్ జోనా, రిటర్నింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# హక్కుల సాధన కై కదం తొక్కిన కార్మికులు

**బిజెపి కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకించండి**

**గుగ్గిళ్ళ వెంకన్న, ఐ ఎఫ్ టి యు నాయకులు,బుర్కా వెంకటయ్య, ( ఏ ఐ కె ఎమ్ ఎస్ ) రాష్ట్ర నాయకుల పిలుపు**



**కొత్తగూడ,నేటిధాత్రి:** దేశవ్యాప్తంగా జరిగిన సార్వత్రిక సమ్మె సందర్భంగా ఐ ఎఫ్ టీ యు, సిపిఐ(ఎంఎల్ న్యూడెమోక్రసీ, ఆదర్శ గ్రామపంచాయతీ కార్మిక సంఘం, అంగన్వాడీ టీచర్స్, ఆయా, ఆశ వర్కర్స్ ల ఆధ్వర్యంలో కొత్తగూడ సెంటర్లో భారీ ర్యాలీ, మానవహారం నిర్వహించారు. అనంతరం గ్రూప్ మీటింగ్ ఇ, శ్రీశైలం, సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ డివిజన్ నాయకుల అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా గుగ్గిళ్ళ వెంకన్న,ఐ ఎఫ్ టీ యు ఆదర్శ గ్రామపంచాయతీ కార్మిక మరియు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్కా వెంకటయ్య అఖిలభారత రైతుకూలీ సంఘం(ఏఐకేఎంఎస్) రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ స్వేచ్ఛా వాణిజ్యం పేరుతో బీ జే పీ మోడీ ప్రభుత్వం అమెరికాతో చేసుకున్న ఒప్పందం దేశ రైతాంగాన్ని, వ్యవసాయరంగాన్ని నాశనం చేస్తుందని,కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న చట్టాలను,హక్కులను, స్వేచ్ఛను హరించివేస్తుందని,బీ జే పీ విధానాలు ఈ దేశ మెజారిటీ శ్రమ జీవులైన శ్రామిక ప్రజల జీవన విధానంను సర్వం అస్తవ్యస్తం చేస్తుందని,ఈ పరిస్థితిని అర్థం చేసుకొని ప్రజలు,రైతులు,కార్మికులు మోడీ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని లేకుంటే భవిష్యత్ అంధకారమే అని స్పష్టం చేశారు. బీ జే పీ మోడీ ప్రభుత్వం నాలుగు కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్ లను రద్దుచేయాలని, వి బి జీ రామ్ జీ చట్టాన్ని రద్దు చేసీ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యదావిధిగా కొనసాగించాలని,విత్తన, విద్యుత్ సవరణ బిల్లులను రద్దుచేయాలని, అంగన్వాడీ టీచర్స్ ఆయా, ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించి వారికి రిటైర్మెంట్ బెనిఫిట్స్ వెంటనే విడుదల చేయాలని ఆయాల నూతన రిక్రూట్మెంట్ నోటిఫికేషన్ విడుదల చేయాలని అదే విధంగా గ్రామపంచాయతీ కార్మికుల జీతాలను పెంచి వారి సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ తిరుపతి అక్క, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు జీవన్ లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి బూర్కా బుచ్చి రాములు, పిడిఎస్ యూ కొత్తగూడ మండలం కార్యదర్శి విష్ణు, ఈసం జగ్గారావు,మద్దెలవెంకటేశ్వర్లు, మోటర్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు రామ్ సింగ్, సాంబరాజు, రామచంద్రు, అంగన్వాడి టీచర్స్ మరియు ఆయా, ఆశ కార్మికులు లక్ష్మి, శోభ, శ్రీలత, సమ్మక్క, స్వరూప, స్వప్న ల తో పాటు గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

# ప్రజాపాలనలో క్రీడారంగానికి పెద్ద పీట

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**



**గణపురం,నేటిధాత్రి:** గణపురం మండలంసీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో క్రీడా రంగానికి పెద్ద పీట వేస్తున్నట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఈరోజు(గురువారం) భూపాలపల్లి నియోజకవర్గం గణపురం మండలం చెల్పూరు ప్రభుత్వ హైస్కూల్ మైదానంలో ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్ జిల్లా స్థాయి క్రీడా పోటీలను ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... క్రీడా రంగానికి ప్రజాపాలన ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని, గ్రామీణ ప్రాంతాల్లోని నైపుణ్యం కలిగిన క్రీడాకారులను ప్రోత్సహించేందుకు సీఎం కప్ పోటీలను ప్రభుత్వం నిర్వహిస్తుందని అన్నారు. విద్యార్థులు, క్రీడాకారులు ఈ పోటీల్లో తమ ప్రతిభలను కనపరిచి రాణిస్తే జాతీయ, రాష్ట్ర స్థాయిలో మంచి గుర్తింపుతో పాటు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరించి ముందుకువెళ్ళాలన్నారు.

# కౌంటింగ్ కేంద్రం పరిసరాల్లో నిషేధాజ్ఞలు అమలు




**వరంగల్ ,నేటిధాత్రి:** ఈ నెల 11 న జరిగిన మున్సిపల్ ఎన్నికలకు సంబంధించిన ఓట్ల లెక్కింపు శుక్రవారం 13 న వరంగల్ పోలీస్ కమిషనర్ పరిధిలోని జనగామ, ఘన్పూర్, వర్ధన్నపేట, పరకాల, నర్సంపేట ప్రాంతాల్లో కౌంటింగ్ నిర్వహిస్తుండడంతో శాంతి భద్రత పరిరక్షణలో భాగంగా పరిసరాల్లో నిషేధాజ్ఞలు అమల్లో ఉన్నట్లు వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ తెలిపారు. లెక్కింపు సమయంలో కౌంటింగ్ కేంద్రాలకు 200 మీటర్ల పరిధిలో బిఎన్ఎస్. ఎస్సిఆర్ పిసి 163 ప్రకారం ప్రజలు ఐదుగురుకంటే ఎక్కువ మంది గుంపులుగా చేరడం నిషేధించడం జరిగిందన్నారు. ఈ నిషేధం 13 శుక్రవారం ఉదయం 6 గంటల నుండి 14 వ తేదీ ఉదయం 6 గంటల వరకు 24 గంటల పాటు అమలులో వుంటుందని పేర్కొన్నారు. ఎవరైనా ఈ ఉత్తర్వులను అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ హెచ్చరించారు.

# చట్టాల స్పష్టతతోనే కార్మిక హక్కులకు భద్రత - ఎంపీ గురుమూర్తి...

**విశాఖ స్టీల్ ప్లాంట్ అనుభవమే చట్టాల స్పష్టత అవసరాన్ని చూపుతోంది...**




**తిరుపతి, నేటిధాత్రి:** పారిశ్రామిక సంబంధాల కోడ్ (సవరణ) బిల్లు 2026పై లోక్‌సభలో జరిగిన చర్చలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి పాల్గొన్నారు. ఈ బిల్లు పరిమాణంలో చిన్నదైనా ప్రభావంలో పెద్దదని ఆయన పేర్కొన్నారు. ఇది చట్టపరమైన స్పష్టతను తీసుకువచ్చినా కొన్ని లోపాలు ఇంకా మిగిలే ఉన్నాయని అన్నారు. సెక్షన్ 104 ద్వారా పాత మూడు కార్మిక చట్టాలు పూర్తిగా రద్దయ్యాయని ఈ సవరణ స్పష్టతనివ్వడం వల్ల అనవసర న్యాయ వివాదాలు, చట్టపరమైన అయోమయాలు తగ్గుతాయని తెలిపారు.ఒకే కోడ్, ఒకే రద్దు నిబంధన ఉండడం వల్ల పెట్టుబడిదారులకు స్పష్టత పెరుగుతుందని అన్నారు. విశాఖపట్నం, శ్రీసిటీ, కొప్పర్తి, కృష్ణపట్నం వంటి ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక కేంద్రాలకు ఇది దీర్ఘకాలిక పెట్టుబడులకు అనుకూలంగా మారుతుందని చెప్పారు. గత అవార్డులు, ఒప్పందాలు, కొనసాగుతున్న కేసులు యథాతథంగా కొనసాగుతాయనే భరోసాతో కార్మికుల హక్కులు భద్రమవుతాయని స్పష్టం చేశారు. ఈ రద్దు నిబంధన స్వయంచాలకంగా అమలులోకి రావడం వల్ల అంతర్జాతీయంగా అటు దేశం, ఇటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నమ్మకమైన పెట్టుబడులకు గమ్యస్థానంగా గుర్తింపు పెరుగుతుందని అన్నారు.అయితే ఈ సవరణ బిల్లు సాంకేతిక అంశాలకే పరిమితమై కాంట్రాక్ట్ కార్మికుల దుర్వినియోగం, వేతనాల ఆలస్యం, భద్రతా లోపాలు, అనౌపచారిక ఉపాధి వంటి సమస్యలను పరిష్కరించలేదని ఎంపీ గురుమూర్తి విమర్శించారు. శ్రమాధారిత రంగాల్లో పనిచేస్తున్న అస్థిర ఉద్యోగుల కోసం అదనపు రక్షణలు అవసరమని తెలిపారు. జాతీయ స్థాయిలో ఒకే కోడ్ అవసరమే అయినప్పటికీ, ఆంధ్రప్రదేశ్‌లో భూసేకరణ, పునరావాసం, ఎస్ఈజెడ్‌ల ఉపాధి వంటి అంశాలకు రాష్ట్ర స్థాయి బలమైన చర్చా వ్యవస్థలు అవసరమని అన్నారు. కార్మికులకు చట్టాలపై అవగాహన పెంచేందుకు సరళమైన సమాచార ప్రచారం, న్యాయ సహాయం ఉండాలని సూచించారు.విశాఖ స్టీల్ ప్లాంట్‌లో ఇటీవల నాలుగు నుంచి నాలుగున్నర వేల మంది కాంట్రాక్ట్ కార్మికులను ఒక్కసారిగా తొలగించిన సంఘటన గురించి ఎంపీ గురుమూర్తి ఈ సందర్భంగా ప్రస్తావించారు. చట్టాలపై స్పష్టత లేకపోతే కార్మికులు, యాజమాన్యాల మధ్య గందరగోళం పెరుగుతుందని అన్నారు. స్పష్టమైన, ఏకీకృత పారిశ్రామిక సంబంధాల కోడ్ అమలుతో సంస్కరణలు కార్మికుల జీవనాధారాలకు భంగం కలగకుండా సమతుల్యత సాధ్యమవుతుందని ఆయన స్పష్టం చేశారు...

# మహాశివరాత్రి సందర్భంగా కోట గుళ్లను సందర్శించిన జిల్లా ఎస్పీ

**రానున్న మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఐపిఎస్**





**గణపురం, నేటిధాత్రి:** గణపురం మండలంలోని ప్రసిద్ధ కోటగుళ్లను గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, దేవుడి ఆశీస్సులు పొందారు. మహాశివరాత్రి వేడుకల సందర్భంగా ఆలయం వద్ద చేపట్టాల్సిన భద్రతా ఏర్పాట్లు బందోబస్తు పై పోలీసు అధికారులతో సమీక్ష నిర్వహించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని, రద్దీని దృష్టిలో ఉంచుకుని కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి సంపత్ రావు,సీఐ కరుణాకర్ రావు,ఎస్సై రేఖ అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలి



**కార్మిక సంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె.... పట్టణంలో కార్మిక వర్గం భారీ ప్రదర్శన**

**నర్సంపేట, నేటిధాత్రి:** కార్మిక సంఘాలు దేశవ్యాప్త సమ్మె చేయాలని ఇచ్చిన పిలుపులో భాగంగా నర్సంపేట పట్టణంలో బిఆర్టియు, ఏఐఎఫ్టియు (న్యూ), ఏఐటియుసి, సిఐటియు, ఐఎఫ్టియు, టియుసి సంఘాల ఆధ్వర్యంలోలి వరంగల్ రోడ్డు కూడలి నుండి అంబేద్కర్ సెంటర్ వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం యాకూబ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఏఐఎఫ్టియు న్యూ రాష్ట్ర అధ్యక్షుడు మోడెం మల్లేష్, బిఆర్టియు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు,ఏఐటియుసి జిల్లా కార్యదర్శి గుంపెల్లి మునీశ్వరు,హమాలీ రాష్ట్ర కార్యదర్శి కొల్లూరి లక్ష్మినారాయణలు మాట్లాడుతూ ఎన్నో పోరాటాల త్యాగాల ఫలితంగా సాధించుకున్న కార్మిక చట్టాల సవరణ పేరుతో కార్పొరేటు బహుళ జాతి యాజమాన్యాలకు ఉపయోగపడే విధంగా 4 లేబర్ కోడులను తీసుకువచ్చారని కనీస వేతనం అమలు చేయాలని, కార్మికుల హక్కుల రక్షణ కోసం ఉన్న చట్టాలను సవరణలు చేయడం సరికాదని రైతాంగం హక్కులకు భంగం కలిగించే విధంగా ఉన్న నల్ల చట్టాలకు వ్యతిరేకంగా పోరాడి సాధించుకున్న విధంగా కార్మికుల కూడా ఐక్యంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి పాలడుగుల రమేష్ ఆశాల యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కలువల లలిత కార్యదర్శి సంధ్య సిఐటియు పట్టణ కార్యదర్శి కందికొండ రాజు, ఆయా సంఘాల నాయకులు రాజు, నాగులు,మంద మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి బాలాజీ కాలనీలో సందడిగా 'యుక్తా క్రియేషన్స్, ప్రారంభోత్సవం...

**ముఖ్య అతిథిగా హాజరైన తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి...**




**తిరుపతి, నేటిధాత్రి:** నగరంలోని బాలాజీ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన 'యుక్తా క్రియేషన్స్' సంస్థను తుడా చైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫీషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి గురువారం వైభవంగా ప్రారంభించారు.అనంతరం తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి, జ్యోతి ప్రజ్వలన గావించి యుక్త క్రియేషన్ మెడల్స్,మెమెంటో, ట్రోఫీస్ సంస్థను లాంఛనంగా ప్రారంభించారు. ఈసందర్భంగా తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ.. తిరుపతి వంటి వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరంలో యువత ఇలాంటి సంస్థలను నెలకొల్పడం శుభపరిణామమని కొనియాడారు. మారుతున్న కాలానికి అనుగుణంగా కొత్త ఆలోచనలతో, నాణ్యమైన సేవలను అందిస్తూ 'యుక్తా క్రియేషన్స్' ప్రజల మన్ననలు పొందాలని ఆయన ఆకాంక్షించారు. నగరంలో కొత్తగా వ్యాపారాలు ప్రారంభించే వారికి తమ వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని, స్థానిక సంస్థలు వృద్ధి చెందడం వల్ల ఎంతోమందికి ఉపాధి లభిస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సంస్థ నిర్వాహకులకు ఆయన శుభాకాంక్షలు తెలియజేసి, భవిష్యత్తులో ఈ సంస్థ మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు, స్థానిక నేతలు మరియు ప్రముఖులు పాల్గొన్నారు...

# హోమ్ గార్డ్‌లను దూషిస్తే సహించేది లేదు జగ్గారెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలి

**రాష్ట్ర ఉపాధ్యక్షులు అశోక్ కుమార్ డిమాండ్**



**శేరిలింగంపల్లి, నేటిధాత్రి:** సంగారెడ్డి మున్సిపల్ ఎన్నికల వేళ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ సీనియర్ నేత తూర్పు జగ్గారెడ్డి పోలీసు అధికారులపై, ముఖ్యంగా హోమ్ గార్డ్ సిబ్బందిపై ప్రదర్శించిన వైఖరిపై తెలంగాణ రాష్ట్ర హోమ్ గార్డ్స్ సంఘం నిప్పులు చెరిగింది. విధుల్లో ఉన్న సిబ్బందిని అత్యంత అసభ్యకర పదజాలంతో దూషించడం అమానవీయమని సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు అశోక్ కుమార్ తీవ్రంగా ఖండించారు.సంగారెడ్డిలోని 34వ వార్డు పోలింగ్ బూత్ వద్ద కాంగ్రెస్ అభ్యర్థిని పోలీసులు నియంత్రిస్తున్న క్రమంలో జగ్గారెడ్డి అక్కడకు చేరుకుని తీవ్రస్థాయిలో రెచ్చిపోయారు. ఇన్‌స్పెక్టర్ శివకుమార్‌ను దూరం తోసేస్తూ, ఒక హోమ్ గార్డును ఉద్దేశించి "అమ్మకు అయ్యకు పుట్టి ఉంటే రారా.." అంటూ అత్యంత దారుణమైన పదజాలంతో దూషించారు. "నిన్ను చూస్తా.. పోలింగ్ ఆపేస్తా" అంటూ విధులకు ఆటంకం కలిగిస్తూ జగ్గారెడ్డి చేసిన హెచ్చరికల వీడియోలు సోషల్ మీడియాలో దావాగ్నంలా వ్యాపించాయి.ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తే సహించం ఈ ఘటనపై స్పందించిన అశోక్ కుమార్.. "సమాజ భద్రత కోసం, శాంతిభద్రతల పరిరక్షణ కోసం క్షేత్రస్థాయిలో అహర్నిశలు శ్రమించే హోమ్ గార్డులను గౌరవించాల్సింది పోయి, ఇలా బహిరంగంగా బూతులు తిట్టడం రాజకీయ నాయకులకు తగదు. ఇది కేవలం ఒక వ్యక్తికి జరిగిన అవమానం కాదు, మొత్తం హోమ్ గార్డుల ఆత్మగౌరవంపై జరిగిన దాడి" అని ఆవేదన వ్యక్తం చేశారు.జగ్గారెడ్డి తన ప్రవర్తనకు తక్షణమే హోమ్ గార్డులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని అశోక్ కుమార్ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న హోమ్ గార్డ్స్ సంఘాలన్నింటినీ ఏకం చేసి, ప్రభుత్వంపై మరియు జగ్గారెడ్డిపై బలమైన పోరాటం చేస్తామని, ఆయనకు తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. రాజకీయ నాయకులు అధికారాన్ని అడ్డం పెట్టుకుని పోలీసు సిబ్బందిని కించపరచడం మానుకోవాలని ఈ సందర్భంగా హితవు పలికారు.

# కొల్లూరులో ఉపాధిహామీ కూలిలకు రాగి జావ పంపిని



**జహీరాబాద్, నేటిధాత్రి:** ఝరాసంగం మండలం కొల్లూరు గ్రామంలో గ్రామ సర్పంచ్ చింతలగట్టు శివరాజ్ అధ్యక్షన గ్రామ కార్యదర్శి శ్రీనివాస్, ఫీల్డ్ అసిస్టెంట్ చింతలగట్టు సుబాకర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాయికోటి నర్సింలు అధ్వర్యంలో రాగిజావ పౌష్టికరాన్ని ఉపాధి హామీ కూలీలకు పంపిని చేయడం జరిగింది...సర్పంచ్ చింతలగట్టు శివరాజ్ మాట్లాడుతు యెండ తీవ్రత పెరుగడంవల్ల తనవంతు సహకారంగా ఎనర్జిటిక్ ఆహారమైన రాగిజావా యొక్క లాబాలు తెలియచేసి ప్రతి గురువారం ఈ యొక్క రాగిజావను నా గ్రామ ప్రజలైన మీకు మీ ఆరోగ్యం కాపాడుకోవడం నా బాధ్యతగా భావించి ఈ యొక్క పౌష్టికాహారమైన రాగిజావను అందచేయడం జరుగుతుందని, ఇట్టి అవకాశాన్ని అందరు వినయోగించుకోవాలని ఆయన వారికి తెలియజేసారు... ఈ కార్యక్రమములో గ్రామ వార్డు సభ్యులు సి హెచ్ ష్టరమ్మ మాణయ్య, చింతలగట్టు ప్రకాష్,శారదమ్మ,,మాజీ వార్డు సభ్యులు ఎం విష్ణు,,గ్రామ పెద్దలు మంగలి మొగులయ్య,బీరయ్య,మాణయ్య,రమేష్,బాలప్ప,సిద్ధప్ప,దేశరత్,పత్రిక మిత్రులు చింతలగట్టు నర్సింలు,గ్రామ యువనాయకులు సాయి గౌడ్, సి హెచ్ సంగమేష్,హరి,గ్రామ ప్రజలు హనుమంత్, దేవదాస్, నర్సింలు,కాశీనాథ్,ఉమాకాంత్, అనిల్ మరియు మహిళలు, రైతులు పాల్గొన్నారు.

# కార్మిక హక్కులపై 'కోడ్' దెబ్బ శేరిలింగంపల్లి లో మిన్నంటిన నిరసన



**శేరిలింగంపల్లి, నేటిధాత్రి:** దేశవ్యాప్త సమ్మె పిలుపులో భాగంగా గురువారం శేరిలింగంపల్లి నియోజకవర్గం మియాపూర్ సర్కిల్ పరిధిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కార్మిక సంఘాలు భారీ నిరసన ప్రదర్శన చేపట్టాయి. కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న కొత్త లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కార్మికులు నినదించారు. ఈ సందర్భంగా ఐఎన్టీయూసీ, ఏఐటీయూసీ, సీఐటీయూ,ఏఐసీటీయూ,నాయకులు కొంగర కృష్ణ, చందు యాదవ్, సంజీవరెడ్డి, దానయ్య మాట్లాడుతూ, బిజెపి ప్రభుత్వం కార్మికుల సంక్షేమాన్ని తుంగలో తొక్కి, 29 కార్మిక చట్టాలను నాలుగు కోడ్‌లుగా మార్చడం దుర్మార్గమని నాయకులు మండిపడ్డారు. ఈ కొత్త చట్టాల వల్ల:సమాన పనికి సమాన వేతనం అందే అవకాశం లేకుండా పోతుంది.ఎనిమిది గంటల పని విధానాన్ని మార్చి, 12 నుండి 13 గంటల వరకు పని చేయించుకునేలా యాజమాన్యాలకు వెసులుబాటు కల్పించారు.కార్మికులు తమ హక్కుల కోసం యూనియన్లు పెట్టుకునే స్వేచ్ఛను హరిస్తున్నారు.కార్మికులందరికీ నెలకు కనీస వేతనం ?26,000 అందించాలి.ఈఎస్ఐ, పీఎఫ్, సౌకర్యాలతో పాటు రిటైర్మెంట్ బెనిఫిట్స్ అమలు చేయాలి.విధి నిర్వహణలో ప్రమాదవశాత్తు మరణించిన కార్మికుల కుటుంబాలకు ?25 లక్షల నష్టపరిహారం చెల్లించాలి, ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, మున్సిపల్, వాటర్ బోర్డ్ మరియు ఎలక్ట్రిసిటీ విభాగాలకు చెందిన కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ నాయకులు మోహన్ రెడ్డి, శ్రీదేవి, జయ, ఏఐటీయూసీ జిల్లా నాయకులు పర్వతాలు, రామకృష్ణ, శీను, రాములు, సీఐటీయూ జిల్లా నాయకులు మాణిక్యం, శ్రీను, పరమేష్, శాంతయ్య, ఏఐసీటీయూ నాయకులు నారాయణ, సుల్తానా బేగం మరియు రైతు సంఘం నాయకులు తుకారాం నాయక్ తదితరులు పాల్గొని తమ మద్దతు తెలిపారు.

# మున్సిపాలిటీ ఎన్నికలలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓట్లు



**మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి**

**నర్సంపేట,నేటిధాత్రి:** ఈ నెల 10 జరిగిన మున్సిపాలిటీ ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓట్లు వేశారని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు.మున్సిపాలిటీ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు, ఏజెంట్ లతో గురువారం మాజీ ఎమ్మెల్యే పెద్ది సమీక్షా సమావేశం నిర్వహించారు.ముందుగా మున్సిపాలిటీ ఎన్నికలలో ఓటు హక్కు వినియోగించుకున్నా ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ ఎన్నికలలో విజయం కోసం పోరాటం చేసినా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు,కార్యకర్తలకు,శ్రేణులకు,నాయకులకునా అభినందనలు తెలిపారు.ఈ మున్సిపల్ ఎన్నికలలో ప్రభుత్వ వ్యతిరేకత స్పష్టంగా కనిపించిందన్నారు.శుక్రవారం ఎన్నికల కౌంటింగ్ జరగనున్న నేపథ్యంలో అభ్యర్థులు, ఏజెంట్లు నిర్ణిత సమయానికి కౌంటింగ్ కేంద్రానికి చేరుకోవాలని,ఓట్ల లెక్కింపు వద్ద అభ్యర్థులు,ఏజెంట్లు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు,స్థానిక పోలీసుల ఒత్తిళ్లను తట్టుకొని బిఆర్ఎస్ పార్టీ విజయం కోసం పార్టీ శ్రేణులు పోరాటం చేశారన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ రాష్ట్ర మాజీ డైరెక్టర్ రాయిడి రవీందర్ రెడ్డి,నియోజకవర్గ కోఆర్డినేటర్ తక్కల్లపల్లి రవీందర్ రావు, పట్టణ పార్టీ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణ గౌడ్,మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మునిగాల వెంకట్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ బాధ్యులు, మాజీ ఎంపీపీ, జిల్లా నాయకులు,అభ్యర్థులు పాల్గొన్నారు.

# డోనాల్డ్ ట్రంప్, నరేంద్ర మోడీ దిష్టిబొమ్మలు దగ్ధం



**మేడ్చల్, నేటిధాత్రి:** విదేశాంగ విధానంలో భాగంగా అమెరికాతో స్వేచ్ఛ వాణిజ్య, వ్యాపార ఒప్పందాలను వ్యతిరేకిస్తున్నామని వామ పక్షాల నేతలు అన్నారు. భారతదేశ కార్మిక, రైతాంగ, పేద మధ్యతరగతి ప్రజలకు వ్యతిరేకంగా, పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థ లక్షణాలు కలిగిన ట్రంపు నాయకత్వాన్ని సమర్థించే విధంగా నరేంద్ర మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న నాలుగు లేబర్ కోడ్స్ ను నోటిఫై చేసింది. అభిప్రాయ సేకరణ చేయకుండానే ప్రజా ఆమోదం లేని విధివిధానాలను చట్ట రూపంలో తీసుకురావాలని ఆలోచనతో, అవలంబిస్తున్న మోడీ ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూ, జాతీయస్థాయి కార్మిక సంఘాలు, సంయుక్త కిసాన్ మోర్చా ఇచ్చిన పిలుపుతో గురువారం దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను శామీర్ పేట్ రాజీవ్ రహదారి పై తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర కోశాధికారి, డి.జి నరేందర్ ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సి.పి.ఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు డి.జి.సాయిలు గౌడ్ మాట్లాడుతూ విదేశాంగ విధానంలో భాగంగా అమెరికాతో స్వేచ్ఛ వాణిజ్య, వ్యాపార ఒప్పందాలను వ్యతిరేకిస్తూ, భారతదేశ ఆర్థిక వ్యవస్థలో అత్యున్నత భాగం కార్మిక, రైతాంగం, అలాంటి నాయకత్వాలను సంప్రదించకుండా వారితో చర్చలు జరగకుండా విదేశాంగ విధానంలో భాగంగా అమెరికాతో స్వేచ్ఛ వాణిజ్య, వ్యాపార ఒప్పందాలను వ్యతిరేకిస్తున్నామని వామ పక్షాల నేతలు అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సి.హెచ్ దశరథ్, జిల్లా కార్యదర్శి నిమ్మల నరసింహ, జిల్లా అధ్యక్షులు డి.జంగయ్య, గౌరవ అధ్యక్షులు సామల వెంకటరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు బి. రాజిరెడ్డి, సి.పి.ఐ మండల సహాయ కార్యదర్శి సొగ్గాడ రమేష్, సి.పి.ఐ సీనియర్ నాయకులు గొలుసుల మల్లయ్య, మహిళా సమైక్య నాయకురాలు పుట్ట మనెమ్మ , నరసింహ, ఎం.కొండయ్య, జిల్లా సి.ఐ.టి.యు ఎం. కిష్టప్ప, సిపిఎం మండల కన్వీనర్ గోపాల్ , సిపిఎం మండల కమిటీ సభ్యులు ఎల్లన్న , ఏ.ఐ.టి.యు.సి పారిశ్రామిక కార్మికులు సి.ఐ.టి.యు, పారిశ్రామిక కార్మికులు, పెద్దమ్మ కాలనీ ఇళ్ల పోరాట కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం అనంతరం పోలీసులు 26 మంది నాయకులను, కార్యకర్తలను అరెస్టు చేసి సొంత పూచికత్తుపై విడుదల చేశారు.

# కార్మిక సంఘాల సమ్మె: కేంద్ర ప్రభుత్వ విధానాలపై నిరసన



జహీరాబాద్, నేటిధాత్రి: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు లేబర్ కోడ్స్కు వ్యతిరేకంగా కార్మిక సంఘాల పిలుపు మేరకు సంగారెడ్డి జిల్లా, జహీరాబాద్ నియోజకవర్గంలో కార్మికులు గురువారం అంబేద్కర్ విగ్రహం నుండి సమ్మె చేపట్టారు. హెచ్ఎంఎస్ యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ నిరసనలో భారీ ర్యాలీ నిర్వహించారు. అల్ఫ జనరల్ సెక్రటరీ రాజ్ కుమార్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తోందని, కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేసే వరకు కార్మికులు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాకుల్, గోవర్ధన్ రెడ్డి, షుగర్ శ్రీనివాస్, అల్ఫ కార్మికులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనుల కోసం ప్రజల ఎదురుచూపులు.



**కారేపల్లి, నేటిదాత్రి:** ఖమ్మం జిల్లా సింగరేణి మండలం భాగ్యనగర్ తండా గ్రామ ప్రజలు రైతులు రైతు కూలీలు ఈ సంవత్సరం వ్యవసాయం ఆశించినంతగా దిగుబడి రాకపోవడంతో గ్రామస్తులు పల్లెలు విడిచి హైదరాబాద్ లాంటి నగరాలకు పనుల కోసం వలస వెళ్లవలసిన పరిస్థితి వస్తుందేమోనని ఆందోళన చెందుతున్నారు గత డిసెంబర్ నెలలో ప్రతి మిర్చి పనులు అయిపోవడంతోను ఏటువంటి కూలి పనులు దొరకక గ్రామ ప్రజలు 100 రోజుల ఉపాధి హామీ పనులు కోసం పై అధికారులను సంప్రదించిన ఎటువంటి ఫలితం లేకుండా పోయింది. ఇదివరకే ఉన్న ఉపాధి హామీ పనుల పాత పాస్ పుస్తకాలు పనిచేయడం లేదు కొంతమంది మాత్రమే ఉపాధి హామీ పనులు చేస్తున్నారు. మిగతా వారికి లిస్టులో మీ పేరు లేదు అని కొత్త ఉపాధి పుస్తకాలు తీసుకొని పనిలోకి రావాలని సలహా ఇస్తున్నారు.దయచేసి ఈ విషయమై పై అధికారులు స్పందించి ఉపాధి హామీ కొత్త పుస్తకాలు మంజూరు చేసి మాకు ఉపాధిహామి పనులు కల్పించి ఆదుకోవాలని రైతులు రైతుకూలీలు గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.

# దేశవ్యాప్త కార్మికుల సమ్మె.



**కల్వకుర్తి, నేటిధాత్రి:** కల్వకుర్తిలో గురువారం దేశవ్యాప్త సమ్మెలో వివిధ సంఘాల నాయకుడు పాల్గొన్నారు. యూనియన్ కల్వకుర్తి జరిగిన సమ్మెలో ప్రగతిశీల రైస్ మిల్ యూనియన్ వర్కర్లు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఏ.ఆంజనేయులు,అధ్యక్షుడు సాయిబాబు, బాలచంద్, శీను వెంకటయ్య, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటి జిల్లా అధ్యక్షుడిగా ఆంజనేయులు వివిధ సంఘ నాయకులు పాల్గొనడం జరిగింది. రైతు సంఘ నాయకులు ఆశ వర్కర్స్ అంగన్వాడి గ్రామపంచాయతీ వర్కర్ మధ్యాహ్నం భోజనం వర్కర్స్ కార్మికులు పాల్గొన్నారు. నరేంద్ర మోడీ ప్రధానమంత్రి చేసినటువంటి నాలుగు లేబర్ కోడ్ రద్దు చేయాలి. రద్దు చేయని వేళలో ఈ సమ్మె ఇంతటితో ఆగదు అని వ్యక్తం చేశారు.

# ఆరోగ్య ధాత్రి

## జోరు వర్షంలో..మొక్కజొన్నతో ఇలా ట్రై చేయండి!



నేటిధాత్రి,డెస్క్:
చిటపట వర్షంతో వాతావరణం కాస్త ఆహ్లాదకరంగా హాయిగా ఉంటుంది. ఈ చలిలో చక్కగా వేడి వేడి పకోడీలు లేదా అప్పుడే కాల్చిన మొక్కజొన్న కంకిలు తింటుంటే సామిరంగా..ప్రాణం భలే హాయిగా ఉంటుంది. ప్రస్తుతం ఉరుకులు పరుగులు జీవితం కారణంగా అలాంటి ఆనందాలే మరిచిపోతున్నాం. దీనికి తోడు అందరూ ఉద్యోగాలు, చదువులు పేరుతో పట్టణాల బాటపట్టడంతో..అవన్నీ మర్చిపోవాల్సి వస్తుంది.
ఐతే పట్టణాల్లో వాటి ప్లేస్లో మార్కెట్లో ఎక్కువగా స్వీట్కార్న్లు వచ్చాయి. కనీసం వీటితో ఈ జోరు వానలో నాటి జ్ఞాపకాలను నెమరువేసుకోవచ్చు హాయిగా. ఈ స్వీట్ నాటు మొక్కజొన్నలు స్థానంలో వచ్చిన ఈ స్వీట్ కార్న్తో అలనాటి ఆ సంతోషాన్ని ఆస్వాదిద్దామా! ఇక ఆలస్యం ఎందుకు వాటితో చేసే స్నాక్ ఐటెం ఏంటో చూసేద్దాం

స్వీట్ కార్న్ వడలు తయారీ విధానం
కావాల్సిన పదార్థాలు
స్వీట్ కార్న్ పెద్దది-ఒకటి
జీలకర్ర- 1 టేబుల్ స్పూన్
ఎండు మిర్చి పొడి-1 టేబుల్ స్పూన్
సెనగపిండి- 3 టేబుల్ స్పూన్
బొంబాయి రవ్వ-1 టేబుల్ స్పూన్
బియ్యపిండి-1 టేబుల్ స్పూన్
సన్నగా తరిగిన కొత్తిమీర, వెల్లుల్లి, పచ్చిమిర్చి, క్యాప్సికమ్ (సరిపడా) తయారీ విధానం: స్వీట్కార్న్ఉడికించుకుని వలిచి మెత్తగా రుబ్బుకోవాలి. ఆ తర్వాత పైన చెప్పినవి ఓ మిక్సింగ్ బౌల్లోకి తీసుకుని, రుబ్బిన స్వీట్కార్న్ మిశ్రమంలో కలుపుకోవాలి.,రుచికి సరిపడా ఉప్పు వేసి వడలు మాదిరిగా చేసుకోవాలి. ఆ తర్వాత వాటిని డీప్ ఫ్రై చేసుకోవాలి లేదా నాన్స్టిక్ పాన్లో కొద్ది మోతాదు. ఆయిల్ వేసుకుని డీప్ ఫై చేసుకోవాలి. ఆ తర్వత వాటిని టమాటా, పుదీనా చెట్నీ గానీ, టమాటా కెచప్తో గాని తింటుంటే ఆ రుచే వేరబ్బా!

### స్వీట్కార్న్.. మొక్కజొన్న.. రెండింటిలో ఏవి మంచివంటే..

దేశీబుట్ట అంటే మనకు వర్షాకాలంలో లభించే మొక్కజొన్న కంకులు అని అర్థం. అసలు చాలా మందిలో ఈ కంకులు తింటే మంచిదేనా అనే అనుమానం కలగడం సహజం. వీటితో పాటు స్వీట్కార్న్ కూడా ఎక్కువగా లభిస్తాయి.. ఈ రెండింటిలో ఏవి ఆరోగ్యానికి మంచివంటే..

### హైలైట్:

మొక్కజొన్నలో చాలా రకాలు స్వీట్ కార్న్, మొక్కజొన్నలో ఏది ఆరోగ్యమంటే..
మొక్కజొన్న కంకుల బిజినెస్ కూడా విస్తరిస్తుంది. చాలా చోట్ల రహదారుల పక్కన మొక్క జొన్న కంకులను అమ్ముతూ ఉంటారు. ఈ మొక్క జొన్న కంకులలో కూడా రెండు రకాలు ఉంటాయి. అవి 1) స్వీట్ కార్న్ 2) దేశీబుట్టా. స్వీట్ కార్న్ అనేది ఏడాది పొడవునా, సీజన్ లతో సంబంధం లేకుండా మనకు లభిస్తూ ఉంటుంది. కానీ దేశీబుట్టా మాత్రం మనకు కేవలం వర్షాకాలం సీజన్ లో మాత్రమే లభిస్తుంది. కావున అనేక మంది వర్షాకాలం సీజన్ లో దేశీబుట్టా మొక్క జొన్న కంకులను తినేందుకు ఆసక్తిని చూపిస్తారు. ఈ మొక్క జొన్న కంకులకు ధర కూడా అంతలా ఉండకపోవడంతో అనేక మంది ఈ వర్షకాలం సీజన్ లో వీటిని ఖరీదు చేసి రకరకాల ఆహార పదార్థాలు, పాయసాలు చేసుకుంటూ ఉంటారు. వర్షాకాలం వచ్చిందంటే చాలు మొక్క జొన్న కంకులు తినేందుకు ఎదురుచూస్తూ ఉంటారు. ఈ మొక్క జొన్న కంకులతో మనకు కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి పెద్దగా ఎవరూ పట్టించుకోరు. కేవలం ఈ మొక్క జొన్న కంకులను ఒక్క రోజు మాత్రమే తింటారు కనుక ఎటువంటి ఆందోళనలు, భయాలు పెట్టుకోకుండా తృప్తిగా వాటిని ఆరగిస్తారు. ఈ రెండు రకాల మొక్క జొన్న కంకులతో అనేక రకాల వెరైటీలను చేసుకోవచ్చు. కంకులతో పిండిలా చేసుకుని గారెలు లేదా వాటిని రుబ్బుకుని పాయసంలా చేసుకుని ఆరగిస్తారు. అంతే కాకుండా వేరే రకాల ఆహార పదార్థాలను కూడా చేసుకుంటారు.
కానీ కొంత మందిలో ఒక రకమైన సందేహం కలుగుతుంది. అసలు స్వీట్ కార్న్ మరియు దేశీబుట్టా జాతులలో ఏది ఆరోగ్యానికి మంచిది? అని. ఈ ప్రశ్నకు న్యూట్రీషియనిస్టులు ఏం చెప్పారో ఇప్పుడు చూద్దాం.
మనకు ఏడాది పొడవున లభించే స్వీట్ కార్న్ కానీ కేవలం వర్షాకాలంలో మాత్రమే లభించే దేశీబుట్టాను కానీ తీసుకున్నపుడు దేని ప్రయోజనాలు దానికే ఉంటాయి. దేని ఆకర్షణ విధానాలు దానికే ఉంటాయి. కావున ఈ రెండు వెరైటీలలో ఏది ఉత్తమం అని చాలా మంది ఆలోచిస్తారు. ఒక వ్యక్తి రెండు రకాల వెరైటీలను తీసుకున్నపుడు ఏ వెరైటీ ఉత్తమంగా పని చేస్తుందనే విషయం గురించి ప్రముఖ సెలబ్రెటీ న్యూట్రీషియనిస్ట్ ఒకరు ఈ విధంగా చెప్పుకొచ్చారు. ఆయన సోషల్ మీడియా వేదిక ఇన్స్టాగ్రామ్లో ఒక సుదీర్ఘ పోస్టును పంచుకున్నారు. ఆయన చెప్పిన దాని ప్రకారం..
స్వీట్ కార్న్ ను హైబ్రిడ్ విత్తనాల నుంచి పండిస్తారు. ఈ జాతి మొక్క జొన్న కంకులు పెరిగేందుకు చాలా రకాల పోషకాలు అవసరం ఉంటాయి. ఇది చాలా తీపిగా ఉండడం వలన దీనిలో ఉండే పోషకాల సాంద్రత కూడా తక్కువగా ఉంటుంది. ఇది పండేందుకు మనం చాలా రకాల పురుగు మందులను వాడాల్సి వస్తుంది. ఇది పెద్ద మొత్తంలో పండించడం వలన దానిలో ఉండే పోషక విలువలు దెబ్బతింటాయి. ఇలా పురుగు మందులను అధికంగా వాడడం వలన పర్యావరణం దెబ్బ తింటుంది. మరియు వీటిల్లో ఉండే పోషక విలువలు హరించుకుపోతాయి. మరియు ఇందులో అధిక మొత్తంలో షుగర్ కంటెంట్, తక్కువ మొత్తంలో ఫైబర్ కంటెంట్ ఉంటుంది. ఈ విషయాన్ని అంతగా ఎవరూ పట్టించుకోరని న్యూట్రీషియనిస్ట్ తెలిపారు.
మన దేశీయ మొక్క జొన్న రకం దేశీ బుట్టా విషయానికి వస్తే మాత్రం ఈ మొక్క జొన్న రకంలో దాదాపు 3000పై చిలుకు వెరైటీలు ఉన్నాయి. అంతే కాకుండా ఈ జాతి మొక్క జొన్న పంటను పెంచడం చాలా సులువు. ఇది కేవలం నీరు, ఎరువు లతో సులభంగా పెరుగుతుందని న్యూట్రీషియనిస్ట్ వివరించారు. ఈ మొక్క జొన్న జాతిని ఇతర పంటలలో అంతర పంటగా కూడా వేస్తారు. ఇలా అంతర పంటగా వేయడం వలన ఇవి ఎటువంటి తెగుళ్లు సోకకుండా ఉండేందుకు సహాయపడతాయి. కావున వీటికి పురుగుమందులు ఎక్కువగా పిచికారీ చేయాల్సిన అవసరం ఉండదు. ఈ మొక్క జొన్న పొత్తులు స్వీట్ కార్నా కాకుండా పరిపక్వత చెంది ఉంటాయి. ఇందులో ఉండే పోషకాల వలన శరీరంలోని బ్లడ్ షుగర్ అదుపులో ఉంటుంది. స్వీట్ కార్న్ లో అధికంగా ఉండే షుగర్ స్థాయిలు ఈ జాతి మొక్క జొన్న కంకులలోకి వచ్చేసరికి కాంప్లెక్స్ స్టార్చ్గా మార్చబడతాయి.





దేశీ బుట్టాలో ఉన్న అధిక ఫైబర్ కంటెంట్ వలన మన రక్తంలో ఉన్న గ్లూకోజ్ లెవల్స్ కూడా ఇంప్రూవ్ అవుతాయి. దీనివలన మన జీర్ణక్రియ కూడా మెరుగుపడుతుందని న్యూట్రీషియనిస్ట్ తెలిపారు. స్వీట్ కార్న్ అనేది ఏడాది మొత్తం పాటు లభిస్తుంది. కానీ దేశీ బుట్టా అనేది కేవలం రెయినీ సీజన్ లో మాత్రమే లభిస్తుంది కావున ఈ రెయినీ సీజన్ లో దేశీ బుట్టా మొక్క జొన్న కంకులను తినేందుకు మొగ్గు చూపమని న్యూట్రీషియనిస్ట్ తెలిపారు. స్వీట్ కార్న్ తో పోల్చుకుంటే, దేశీ బుట్టా జాతి కంకులతో శరీరానికి మాత్రమే కాకుండా పర్యావరణానికి కూడా మేలు కలుగుతుంది. అందువలన ఈ రెయినీ సీజన్ లో స్వీట్ కార్న్ కన్నా దేశీ బుట్టా కంకులను తీసుకోవడమే ఉత్తమంఅని న్యూట్రీషియనిస్టులు తెలిపారు.



స్వీట్ కార్న్ అనేది కేవలం రుచికరమైన స్నాక్ మాత్రమే కాదు, ఆరోగ్యానికి మేలు చేసే పోషక ఆహారంగా గుర్తింపు పొందింది. ఇందులో న్యూట్రిషన్ పరంగా ఎన్నో విలువైన అంశాలు ఉన్నాయి, ఇవి మన శరీరాన్ని శక్తివంతంగా, ఆరోగ్యంగా ఉంచేందుకు సహాయపడతాయి. శరీరానికి అవసరమైన పోషకాలు స్వీట్ కార్న్లో మెగ్నీషియం, ఐరన్, కాపర్, జింక్ వంటి ముఖ్యమైన ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరంలో హార్మోన్ల సమతుల్యత, రక్త సంచారం, కండరాల పనితీరు వంటి అనేక ప్రాథమిక కార్యకలాపాలను సజావుగా కొనసాగించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. జీర్ణక్రియకు సహాయపడుతుంది స్వీట్ కార్న్లో ఫైబర్ అధికంగా ఉండటం వలన జీర్ణక్రియ మెరుగవుతుంది. మలబద్ధకం, గ్యాస్, ఆమ్లపిత్తం వంటి సమస్యలను ఇది తగ్గించడంలో సహాయపడుతుంది. పేగుల ఆరోగ్యాన్ని బలోపేతం చేస్తుంది. ఎముకలు, గుండె, కిడ్నీలకు మేలు ఇందులో ఉన్న ఖనిజాలు ఎముకల బలాన్ని పెంచుతాయి. గుండె ఆరోగ్యంగా పనిచేయడానికి అవసరమైన పోషకాల్ని అందిస్తాయి. కిడ్నీల పనితీరుపైనా మంచి ప్రభావం చూపుతాయి. బరువు పెరగాలనుకునేవారికి ఉత్తమం ఒక కప్పు స్వీట్ కార్న్లో సుమారు 342 క్యాలరీలు ఉంటాయి. అధిక శక్తి అవసరమవుతున్నవారు లేదా బరువు పెరగాలనుకునే వారు తమ డైట్లో దీనిని చేర్చుకోవచ్చు. క్యాన్సర్ రిస్క్ తగ్గిస్తుంది స్వీట్ కార్న్లో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండటంతో శరీరంలో ఫ్రీ రాడికల్స్ ప్రభావాన్ని తగ్గించి, కోలన్ క్యాన్సర్ వంటి వ్యాధులను నివారించడంలో సహాయపడతాయి. షుగర్ ఉన్నవారికి ఉపయోగపడుతుంది స్వీట్ కార్న్లో ఉండే ఫైటోకెమికల్స్ రక్తంలో గ్లూకోజ్ స్థాయిని నియంత్రించడంలో సహాయపడతాయి. పేషెంట్లు తగిన పరిమితిలో తీసుకుంటే మంచి ఫలితాలు పొందవచ్చు. రోజువారీ ఆహారంలో స్వీట్ కార్న్ను చేర్చుకుంటే రుచి మాత్రమే కాదు, ఆరోగ్యానికి అనేక రకాల లాభాలు కూడా పొందవచ్చు. శక్తివంతమైన శరీరం, బలమైన ఇమ్యూనిటీ కోసం ఈ ఆరోగ్యకరమైన ఆహారాన్ని తప్పనిసరిగా డైట్లో చేర్చండి.

## వెల్లుల్లి రెబ్బలను ఇలా తయారు చేసి తాగండి



వెల్లుల్లిపాయలను మనం రోజూ వంటల్లో వేస్తుంటాం. వీటి వల్ల వంటకాలకు చక్కని రుచి, వాసన వస్తాయి. వెల్లుల్లి వంటకాలకు రుచిని అందించడమే కాదు, మనకు ఆరోగ్య ప్రయోజనాలను కూడా ఇస్తుంది. అందుకనే రోజూ ఉదయం 2 పచ్చి వెల్లుల్లి రెబ్బలను తినాలని చెబుతుంటారు. అయితే వెల్లుల్లి ఘాటుగా ఉంటుంది కనుక దాన్ని తినడం చాలా మందికి కష్టంగా ఉంటుంది. కానీ వెల్లుల్లి రెబ్బలను నీటిలో వేసి మరిగించి డికాషన్లా తయారు చేసి తాగవచ్చు. ఇందులోనే అవసరం అనుకుంటే రుచి కోసం కాస్త తేనె కలిపి తాగవచ్చు. ఈ వెల్లుల్లి రెబ్బల టీని రోజుకు ఒక కప్పు మోతాదులో తాగాలి. దీన్ని తాగడం వల్ల అనేక లాభాలు కలుగుతాయి. మనకు కలిగే పలు వ్యాధులను నయం చేయడంలో వెల్లుల్లి ఎంతగానో పనిచేస్తుంది.

## సపోటా పండ్లలో అనేక పోషకాలు



ఆరోగ్యంగా ఉండాలంటే పండ్లను రోజువారి ఆహారంలో భాగం చేసుకోవాలని వైద్యులు చెబుతుంటారు. అందులో భాగంగానే మనకు ఏడాది పొడవునా లభించే పండ్లతోపాటు సీజన్లను బట్టి లభించే పండ్లు కూడా మార్కెట్లో అందుబాటులో ఉంటాయి. అయితే కొన్ని రకాల పండ్లను చాలా మంది తినేందుకు అంతగా ఇష్టపడరు. అలాంటి పండ్లలో సపోటా పండ్లు కూడా ఒకటి. ఇవి తియ్యగా ఉన్నప్పటికీ చాలా మంది వీటిని తినరు. కానీ సపోటా పండ్లను రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటే అనేక ప్రయోజనాలను పొందవచ్చు. సపోటా పండ్లలో మన శరీరానికి కావల్సిన అనేక పోషకాలు ఉంటాయి. 100 గ్రాముల సపోటా పండ్లను తింటే సుమారుగా 140 క్యాలరీల శక్తి లభిస్తుంది. పిండి పదార్థాలు 34 గ్రాములు, చక్కెరలు 15 గ్రాములు, ఫైబర్ 9 గ్రాములు, ప్రోటీన్లు 1 గ్రాము, కొవ్వులు 2 గ్రాములు లభిస్తాయి.

## మన వంటల్లో చింతకాయలను ఉపయోగిస్తే ఎక్కువ మేలు

చింత పండను మనం వంటల్లో ఉపయోగిస్తూనే ఉంటాం. పప్పు, చారు, సాంబార్ వంటి వంటలతోపాటు పులిహోర, స్వీట్లు, పులుసు వంటి వంటల్లోనూ చింత పండును వేస్తుంటారు. ఇది చాలా పుల్లగా ఉంటుంది కనుక వంటల్లో వేసి పులుపు కోసం ఉపయోగిస్తుంటారు. చింత పండును వేస్తే వంటలకు చక్కని రుచి వస్తుంది. అయితే మీకు తెలుసా..? చింత పండు కన్నా చింత కాయల్లోనే అధిక ఔషధ గుణాలు ఉంటాయని ఆయుర్వేదం చెబుతోంది. మన శరీరానికి కావల్సిన అనేక పోషకాలు చింతకాయల్లో ఉంటాయి. చింతపండు కన్నా చింతకాయలను ఉపయోగిస్తేనే ఎక్కువ మేలు జరుగుతుందని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. చింత కాయలను నేరుగా తినలేరు. కానీ వీటిని వంటల్లో ఉపయోగించవచ్చు. వీటితో పచ్చడి, సూప్. కూరలు, పులిహోర వంటివి చేసి తినవచ్చు. దీంతో పలు ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి.

**అధికంగా విటమిన్ సి..**

చింతపండులో కన్నా చింతకాయల్లోనే విటమిన్ సి అధిక మొత్తంలో ఉంటుంది. అందువల్ల చింత పండు కాస్త తియ్యగా ఉన్నట్లు అనిపిస్తుంది. కానీ కాయ మాత్రం చాలా పుల్లగా ఉంటుంది. అందుకు అందులో ఉండే విటమిన్ సి నే కారణం అని చెప్పవచ్చు. విటమిన్ సి శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లా పనిచేస్తుంది. ఇది రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తుంది. కణాలకు జరిగే నష్టాన్ని నివారిస్తుంది. చర్మం ఆరోగ్యంగా ఉండేలా చేస్తుంది. మనం తిన్న ఆహారంలో ఉండే ఐరన్ను శరీరం సరిగ్గా శోషించుకుంటుంది. దీంతో రక్తం తయారవుతుంది. రక్తహీనత తగ్గుతుంది. మహిళలకు చింతకాయలు ఎంతగానో మేలు చేస్తాయి. అందుకనే గర్భంతో ఉన్న మహిళలను చింతకాయలు తినాలని చెబుతుంటారు. వారికి కూడా
ఆ సమయంలో పుల్లగా ఏమైనా తినాలని అనిపిస్తుంది. అందువల్ల
ఆ సమయంలో చింతకాయలను తింటే మేలు జరుగుతుంది.

**మలబద్ధకానికి చెక్..**

చింతకాయలను తింటే ఫైబర్ అధికంగా లభిస్తుంది. చింత పండులో ఇది తక్కువగా ఉంటుంది. చింతకాయలను తింటే పేగుల్లో మలం సులభంగా కదులుతుంది. దీంతో మలబద్దకం తగ్గిపోతుంది. చింతకాయల్లో కార్మినేటివ్ గుణాలు ఉంటాయి. ఇవి గ్యాస్, పొట్ట ఉబ్బరాన్ని తగ్గిస్తాయి. చింతకాయలు సహజసిద్ధమైన లాక్సేటివ్గా కూడా పనిచేస్తాయి. ఎంతటి తీవ్ర మలబద్దకాన్ని అయినా సరే తగ్గిస్తాయి. ఆహారం సులభంగా జీర్ణం అయ్యేలా చేస్తాయి. చింతకాయల్లో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ముఖ్యంగా చింత పండు కన్నా ఆకుపచ్చ రంగులో ఉండే కాయల్లోనే అధికంగా యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. కాయ పండుగా మారే కొద్దీ అందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్ల శాతం తగ్గుతుంది. చింతకాయల్లో ఉండే ఫ్లేవనాయిడ్స్, ఫినోలిక్ సమ్మేళనాలు యాంటీ ఆక్సిడెంట్ల మాదిరిగా పనిచేస్తాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్ను నిర్మూలిస్తాయి. ఆక్సీకరణ ఒత్తిడి తగ్గేలా చేస్తాయి. దీంతో గుండె పోటు, క్యాన్సర్ వంటి వ్యాధులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు.

**వాపులు, నొప్పులకు..**

చింతకాయల్లో యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు కూడా ఉంటాయి. ఇవి శరీరంలోని వాపులను తగ్గిస్తాయి. నొప్పుల నుంచి ఉపశమనం లభించేలా చేస్తాయి. ముఖ్యంగా ఆర్థరైటిస్ ఉన్నవారికి మేలు జరుగుతుంది. చింతకాయల్లో ఉండే సమ్మేళనాలు షుగర్ లెవల్స్ను తగ్గిస్తాయని సైంటిస్టుల అధ్యయనాల్లో తేలింది. ఈ కాయల్లో ఉండే యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు షుగర్ను నియంత్రిస్తాయి. అందువల్ల డయాబెటిస్
ఉన్నవారికి మేలు జరుగుతుంది. ఈ కాయల్లో యాంటీ మైక్రోబియల్, యాంటీ ఫంగల్ గుణాలు ఉంటాయి. అందువల్ల వీటిని తింటే ఇన్ఫెక్షన్లు తగ్గిపోతాయి. చింతకాయల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు లివర్ను సంరక్షిస్తాయి. ఈ కాయల్లో ప్రొ సయనైడిన్స్ అధికంగా ఉంటాయి. ఇవి లివర్లో ఉండే వ్యర్థాలను బయటకు పంపి లివర్ను క్లీన్ చేస్తాయి. దీంతో లివర్ పనితీరు మెరుగు పడుతుంది. ఇలా చింతకాయలను తరచూ ఆహారంలో భాగం చేసుకుంటే అనేక లాభాలను పొందవచ్చు. అయితే కొందరికి ఈ కాయలను తింటే గ్యాస్ సమస్య రావచ్చు. అలాంటి వారు చింతకాయలకు దూరంగా ఉండాలి.

## దానిమ్మ ఆకుల నీళ్లను రోజూ తాగితే ఎన్నో లాభాలు..

దానిమ్మ పండ్లు మనకు ఏడాది పొడవునా అన్ని సీజన్లలోనూ లభిస్తాయి. చూసేందుకు ఈ పండ్లు ఎంతో ఆకర్షణీయంగా ఉంటాయి. చాలా మంది ఈ పండ్లను ఎంతో ఇష్టంగా తింటుంటారు. అయితే దానిమ్మ పండ్లు మాత్రమే కాదు, దానిమ్మ ఆకులు కూడా ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. ఈ ఆకుల్లో ఎన్నో ఔషధ విలువలు ఉంటాయి. దానిమ్మ ఆకులను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను తాగుతుంటే ఎంతో లాభం కలుగుతుందని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. ఈ నీళ్లను తాగడం వల్ల పలు వ్యాధులను నయం చేసుకోవచ్చని అంటున్నారు. దానిమ్మ ఆకుల్లోనూ పోషకాలు అధికంగా ఉంటాయి. ఇవి మనకు పోషణను అందించడంతోపాటు రోగాల నుంచి బయట పడేలా చేస్తాయి. దానిమ్మ ఆకుల నీళ్లను రోజూ ఒక కప్పు మోతాదులో తాగినా అద్భుతమైన ప్రయోజనాలు కలుగుతాయని అంటున్నారు.

**నిద్రలేమి సమస్యకు..**

దానిమ్మ ఆకుల నీళ్లను తాగితే జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. ఈ ఆకుల్లో ఉండే సమ్మేళనాలు పొట్టలో ఉండే అసౌకర్యాన్ని తొలగిస్తాయి. కడుపు నొప్పి నుంచి బయట పడేలా చేస్తాయి. ఈ ఆకులతో తయారు చేసిన నీళ్లను తాగితే విరేచనాలు తగ్గుతాయి. అజీర్తి, గ్యాస్ సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. దానిమ్మ ఆకుల నీళ్లను తాగడం వల్ల ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. మైండ్ రిలాక్స్ అవుతుంది. మానసిక ప్రశాంతత లభిస్తుంది. దీంతో నిద్ర చక్కగా పడుతుంది. రాత్రి పూట పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు. నిద్రలేమి నుంచి బయట పడవచ్చు. దానిమ్మ ఆకుల్లో అనేక యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఈ ఆకులు యాంటీ ఇన్ ఫ్లామేటరీ, యాంటీ మైక్రోబియల్ గుణాలను కూడా కలిగి ఉంటాయి. అందువల్ల ఈ ఆకులతో తయారు చేసిన నీళ్లను తాగితే రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. ఇన్ఫెక్షన్లు తగ్గుతాయి. ముఖ్యంగా సీజనల్ గా వచ్చే దగ్గు, జలుబు, గొంతు నొప్పి వంటి సమస్యలు తగ్గిపోతాయి.

**చర్మ సంరక్షణకు..**



దానిమ్మ ఆకుల్లో ఉండే యాంటీ ఇన్ ఫ్లామేటరీ, యాంటీ ఆక్సిడెంట్ గుణాలు చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. ఈ ఆకులతో పేస్ట్ను తయారు చేసి రాస్తుంటే చర్మంపై కలిగే అసౌకర్యం, దురద, గజ్జి, తామర, మొటిమలు వంటి చర్మ సమస్యలు తగ్గుతాయి. చర్మం వాపుల నుంచి ఉపశమనం లభిస్తుంది. చర్మంపై ఉండే ఎరుపుదనం పోతుంది. దానిమ్మ ఆకుల నీళ్లను తాగడం వల్ల శరీరంలోని టాక్సిన్లు బయటకు పోతాయి. దీంతో కణాలు పునరుత్తేజం చెందుతాయి. ముఖ్యంగా చర్మం మృదువుగా మారి కాంతివంతంగా ఉంటుంది. యవ్వనంగా కనిపిస్తారు. ఈ ఆకుల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. దీంతో కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. శరీరంలో అంతర్గతంగా ఉండే వాపులు తగ్గిపోతాయి. దీంతో క్యాన్సర్, గుండె పోటు వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు.

**షుగర్ నియంత్రణకు..**

ఈ ఆకులతో తయారు చేసిన నీళ్లను తాగుతుంటే షుగర్ లెవల్స్ నియంత్రణలో ఉంటాయి. ప్రీ డయాబెటిస్ లేదా టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారికి ఈ నీళ్లు మేలు చేస్తాయి. రోజూ ఈ నీళ్లను తాగుతుంటే షుగర్ను అదుపులో ఉంచుకోవచ్చు. దానిమ్మ ఆకులతో నీళ్లను తయారు చేసిన తరువాత గోరు వెచ్చగా ఉన్నప్పుడు సేవించాలి. అవసరం అనుకుంటే రుచి కోసం తేనె, నిమ్మరసం కలుపుకోవచ్చు. గర్భిణీలు, పాలిచ్చే తల్లులు ఈ నీళ్లను తాగకూడదు. చిన్నారులకు ఈ నీళ్లను తాగించకూడదు. అలర్జీలు ఉన్నవారు కూడా ఈ నీళ్లను తాగడం మంచిదికాదు. దానిమ్మ ఆకులు చాలా శుభ్రంగా ఉండేవి తీసుకుని నీళ్లను తయారు చేసుకోవాల్సి ఉంటుంది. ఇలా ఈ నీళ్లను తాగితే అనేక లాభాలను పొందవచ్చు.

## బాదం టీ తో అనేక లాభాలు

రోజూ ఉదయం నిద్ర లేచింది మొదలు రాత్రి మళ్లీ నిద్రించే వరకు చాలా మంది టీ, కాఫీలను సేవిస్తుంటారు. టీ, కాఫీలను తాగడం వల్ల మైండ్ రిలాక్స్ అవుతుంది. శరీరం ఉత్తేజంగా మారుతుంది. ఉత్సాహంగా పనిచేస్తారు. తల నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. అయితే టీ, కాఫీలను అతిగా తాగడం ఆరోగ్యానికి అంత మంచిది కాదు. అందుకు బదులుగా ఆరోగ్యకరమైన పానీయాలను తాగాల్సి ఉంటుంది. అలాంటి వాటిల్లో బాదం టీ కూడా ఒకటి. బాదం పాలతో లేదా బాదం పొడితో బాదం టీని తయారు చేస్తారు. ఇది రుచిగా ఉండడమే కాదు, ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. ముఖ్యంగా బయట కాకుండా ఇంట్లో బాదం టీని తయారు చేసి తాగితే దాంతో అనేక లాభాలను పొందవచ్చు. బాదంపప్పును పోషకాలకు గనిగా చెబుతారు. అందువల్ల బాదం టీ ని తయారు చేసి తాగితే రుచికి రుచి, పోషకాలకు పోషకాలను పొందవచ్చు.

**చర్మ సంరక్షణకు..**

బాదంపప్పులో విటమిన్ ఇ అధికంగా ఉంటుంది. ఇది యాంటీ ఆక్సిడెంట్గా పనిచేస్తుంది. ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తుంది. కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. శరీరంలో అంతర్గతంగా ఉండే వాపులు తగ్గిపోతాయి. దీంతో గుండె పోటు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల నుంచి రక్షణ లభిస్తుంది. విటమిన్ ఇ శరీర రోగ నిరోధక శక్తిని సైతం పెంచుతుంది. దీంతో సీజనల్ గా వచ్చే దగ్గు, జలుబు వంటి సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. అలాగే జ్వరం నుంచి కూడా త్వరగా కోలుకుంటారు. క్యాన్సర్ కణాలను నాశనం చేసే శక్తి విటమిన్ ఇ కి ఉంటుంది. ఇది చర్మాన్ని సైతం సంరక్షిస్తుంది. చర్మంపై ఉండే ముడతలు, మచ్చలను తొలగిస్తుంది. దీంతో చర్మం మృదువుగా మారి కాంతివంతంగా ఉంటుంది. యవ్వనంగా కనిపిస్తారు.

**మెదడు ఆరోగ్యానికి..**



బాదంపప్పులో మెగ్నిషియం అధికంగా ఉంటుంది. ఇది నాడీ మండల వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. దీంతో మెదడు చురుగ్గా పనిచేస్తుంది. యాక్టివ్గా ఉంటారు. ఉత్సాహంగా మారుతారు. కండరాల నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. ముఖ్యంగా రాత్రి పూట కాలి పిక్కలు పట్టుకుపోయే వారు బాదం టీని తాగుతుంటే ఫలితం ఉంటుంది. ఈ టీని చక్కెర లేకుండా సేవిస్తే షుగర్ లెవల్స్ను కంట్రోల్లో ఉంచుకోవచ్చు. శరీరంలో రక్త సరఫరా మెరుగు పడుతుంది. బీపీ నియంత్రణలో ఉంటుంది. హైబీపీ ఉన్నవారికి ఎంతగానో మేలు జరుగుతుంది. గుండె ఆరోగ్యం మెరుగు పడుతుంది. బాదంపప్పులో ఉండే ఆరోగ్యకరమైన కొవ్వులు గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. ఈ పప్పులో పాలీ అన్శాచురేటెడ్, మోనో అన్శాచురేటెడ్ కొవ్వులు ఉంటాయి. ఇవి రక్త నాళాల్లో ఉండే కొవ్వును కరిగిస్తాయి. దీంతో గుండె పోటు రాకుండా నివారించవచ్చు.

**ఎముకల దృఢత్వానికి..**


ఈ టీని తాగితే ఫైబర్ కూడా అధికంగా లభిస్తుంది. ఇది జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది. తిన్న ఆహారం సులభంగా జీర్ణం అయ్యేలా చేస్తుంది. ఆహారంలో ఉండే పోషకాలను శరీరం సరిగ్గా శోషించుకునేలా చేస్తుంది. కొందరు భోజనం చేసిన తరువాత టీ తాగుతుంటారు. అది తాగితే అసిడిటీ వస్తుంది. కానీ బాదం టీని సేవిస్తుంటే ఆహారం సులభంగా జీర్ణం అవుతుంది. గ్యాస్ సమస్య తగ్గుతుంది. అజీర్తి నుంచి బయట పడవచ్చు. ఈ టీలో క్యాల్షియం కూడా అధికంగానే ఉంటుంది. ఇది ఎముకలను దృఢంగా, ఆరోగ్యంగా మారుస్తుంది. బాదం టీలో అనేక బి విటమిన్లు ఉంటాయి. ఇవి మెటబాలిజంను మెరుగు పరుస్తాయి. మెదడు యాక్టివ్గా ఉండేలా చేస్తాయి. బాదంపప్పులో ఉండే విటమిన్ ఇ, యాంటీ ఆక్సిడెంట్లు చర్మానికి ఎంతో మేలు చేస్తాయి. చర్మాన్ని సంరక్షిస్తాయి. కనుక మీరు రోజూ తాగే టీ, కాఫీలకు బదులుగా బాదం టీని తాగితే ఎన్నో ప్రయోజనాలను పొందవచ్చు.



# బండెడు బకాయిలు.. పిడికెడు వసూలు?




## సివిల్ సప్లై అధికారుల తీరు..మిల్లర్లకు రివాజు?


TELANGANA STATE CIVIL SUPPLIES CORPORATION LIMITED
VC & Managing Director.
To
The Additional Collector & DSEOs,
Sir/Madam,




మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి





చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888

## కమిషనర్ చౌహాన్ బదిలీకి కారణం ఆ నోటీస్ ఏనా?

- కొండలా పేరుకు పోతున్నా అధికారులు పట్టించుకోరు!
- కోడిగుడ్డంత వసూలు చేసి గొప్పలు చెప్పుకుంటారు?
- జీతాలు లక్షల్లో తీసుకుంటారు... కమీషన్లు కోట్లలో వెనకేసుకుంటారు?
- తిమింగాలాలటువంటి బకాయి మిల్లర్లపై కేసులు తక్కువ?
- చిన్న చిన్న బకాయి మిల్లర్లపై కేసులు ఎక్కువ?
- పై స్థాయిలో జరిగే నిర్ణయాలు మిల్లర్లకు లీక్ చేస్తుంటారు?
- పరోక్షంగా మిల్లర్లను కాపాడుతుంటారు?
- మన్నుతిన్న పాములా అమాయకం వెళ్లబోస్తుంటారు?
- తెలంగాణలో బాయిల్డ్, రా రైస్ మిల్లులు మొత్తం 3309!
- 12 సంవత్సరాల కాలంలో 800 మంది మిల్లర్లపై కేసులు నమోదు?
- కేసుల్లో వున్న కిరి కిరి విచిత్రం?
- అధికారులు చెప్పినట్టు అవినీతికి పాల్పడితే కేసులుండవు?
- నిజాయితీ గా ఉంటామనే మిలర్లపై కేసులు నమోదు?
- అధికారులకు సహకరించని వారిపైనే అధికంగా కేసులు నమోదు?
- అవినీతి అధికారులపై మిల్లర్లు వేసిన కేసులపై చర్యలుండవు?




## "మత్‌లబ్"క్యాహే"మంత్రి"జి?

### "మంత్రి గారు" జగిత్యాల జిల్లా మిల్లర్లపై ఎందుకంత ప్రేమ?

### 1000 కోట్ల బకాయిలు ఉండగా మళ్లీ 2025 2026 వానాకాలం పంట 700 కోట్ల వడ్లు ఎలా కేటాయించారు?

### ఆ కొంతమంది మిల్లర్ల పైనే ఎందుకు అంత ప్రేమ?

### త్వరలో మీ "నేటిధాత్రి"లో ఎక్స్‌క్లూజివ్‌గా

హైదరాబాద్, నేటిధాత్రి:

సివిల్ సప్లయ్ శాఖను గాడిలో పెట్టలేరా? పెట్టే అవకాశంలేదా? ఆ శాఖను గాడిలో పెట్టడం పాలకుల వల్ల కావడం లేదా? గత పదేళ్లు అంతే, ఇప్పుడూ అంతేనా? సివిల్ సప్లై శాఖ ఏమైనా తేనె తుట్టెనా? కదిలిస్తే, పాలకులకు ఏమైనా ఇబ్బందా? రైస్ మిల్లర్లు, అదికారుల కలిసి ఆడుతున్న నాటకాలు పాలకులకు తెలియదా? ముఖ్యంగా ఆ శాఖ మంత్రులకు తెలియదా? సివిల్ సప్లై శాఖ అంటే అంత ఉదాసీనత ఎందుకు? రైతులను మోస్తున్నారు? ఇటు ప్రభుత్వాన్ని మోసం చేస్తున్నారు? అయినా పాలకులకు కనిపించడం లేదా? జరుగుతున్న వ్యవహారం చూస్తూ వదిలేస్తున్నారా? ఇబ్బడి ముబ్బడిగా పెరుగుతున్న బకాయిలు కనిపించడం లేదా? కొండలా పెరుగుతున్నా వసూలు చేయడం ఇష్టం లేదా? ప్రభుత్వానికి జోక్యం చేసుకునే సమయం లేదా? అదికారులు పాలకులను తప్పుదారి పట్టిస్తున్నారా? ఇంతకూ ఏం సివిల్ సప్లైశాఖలో ఏం జరుగుతోంది? ఆరా తీసేవారే లేరా? ఆ శాఖ మీద దృష్టిపెట్టిన కమీషనర్లకు ఎందుకు స్ధాన చలనాలు జరగుతున్నాయి. అసలు ఆ శాఖలో వున్న లోతులు తెలుసుకునే లోపే కమీషనర్లను ఎందుకు మార్చుతున్నారు. తాజాగా కమీషనర్ చౌహన్‌ను కూడా ఇదే పరిస్దితుల్లో మార్చారా? ఒకప్పుడు సివిల్ సప్లై శాఖ అంటే ఉద్యోగులకు అంత క్రేజ్ లేదు. పాలకులు అంత దృష్టిపెట్టాల్సిన పని లేదు. కాని ఇప్పుడు రెవిన్యూ శాఖను మంచి పోయిన సివిల్ సప్లై గురించి పాలకులు కావాలనే పట్టించుకోవడం లేదా? గతంలో లాగానే అందులో ఏమీ లేదనుకుంటున్నారా? సివిల్ సప్లై మీద లోతుగా అద్యయనం చేయాలన్న ఆలోచన కూడా పాలకులులేదా? ఎందుకంటే గత పదేళ్ల కాలం నుంచి సివిల్ సప్లైశాఖలో బకాయిలు కొండలా పేరుతుకుపోతున్నాయి. సుమారు 25 వేల కోట్ల రూపాయల వరకు బకాయిలున్నట్లు తెలుస్తోంది. ఆ బకాయిలు వసూలు చేస్తే రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడానికి వీలౌతుంది. రాష్ట్ర ప్రభుత్వం మిగులు బడ్జెట్‌లోకి వెళ్తుంది. అయినా పాలకులు ఆ దిశగా దృష్టిపెట్టడం లేదు? కారణం తెలియడం లేదు? తెలంగాణ వాప్తంగా సుమారు 3వేలకు పైగా రైస్ మిల్లులున్నాయి. అందులో మెజార్టీ రైస్ మిల్లులు పారాబాయిల్డ్ మిల్లులున్నాయి. కొన్ని దశాబ్దాలుగా పాతుకపోయిన ఆ మిల్లర్లదే హవా. తెలంగాణలో సాగు విస్తీర్ణం గణనీయంగా పెరిగిన తర్వాత పంటలు విపరీతంగా దిగుబడులు రావడంలో అనేక మిల్లుల ఏర్పాటు జరిగింది. సంవత్సం మొత్తం పని వుండేంత వరి పండుతోంది. అలా అటు ప్రభుత్వానికి ఎంతో ఆదాయం సమకూరుతుంది. కాని అది ఖజానాకు చేరడం లేదు. కేవలం మిల్లర్లు, అధికారుల జేబుల్లోకి చేరుతోంది. ఇదంతా బహిరంగ రహస్యమే? అయినా ఎటు వంటి చర్యలు వుండవు. అసలు ఆ దిశగా పాలకుల ఆలోచనలే వుండవు. పంటలు మార్కెట్‌కు రాగానే ప్రభుత్వం రైతులకు సొమ్ము చెల్లిస్తుంది. అక్కడ ఎలాంటి జాప్యం జరగదు. వడ్లు తీసుకునే మిల్లర్లు అందుకు సమానమైన గ్యారెంటీలు చెల్లించాలి. దేశంలో అన్ని రాష్ట్రాలలో ఇదే విధనం అమలు జరుగుతోంది. కాని ఒక్క తెలంగాణ మాత్రం ఈ పద్దతి తూతూమంత్రంగా జరుగుతోంది. కుక్క తోకను ఆడించాలి గాని, తోక కుక్కను ఆడిస్తే వింతగా వుంటుంది. ఇక్కడ కూడా అదే జరుగుతుందా? అని అందరూ అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల తీరు విచిత్రంగా వుంటుంది. మిల్లర్ల వ్యవహారం అంత కన్నా చిత్రంగా వుంటుంది. గత కమీషనర్ చౌహాన్ తెల్చిన కొన్ని లెక్కల ప్రకారం తెలంగాణలో సుమారు 341 మంది మిల్లర్లు సుమారు 6వేల కోట్లకు పైగా బకాయిలు వున్నట్లు తేలింది. వారిపై చర్యలు తీసుకోవాలని మాజీ కమీషనర్ ప్రభుత్వానికి నివేదిక పంపించారు. వారిపై చర్యలు తీసుకోవాలనేదానిపై జీవో కూడా జారీ చేశారు. కాని ఏం జరిగింది? మిల్లర్లు బాగానే వున్నారు? కమీషనర్ చౌహాన్ మాత్రం స్దాన చలనం జరిగి వెళ్లిపోయారు? అంటే మిల్లర్ల లాబీయింగ్ ఎంత పవర్ ఫుల్‌గా వుంటుందో ఈ ఒక్క సంఘటనతో చెప్పొచ్చు. అంటే మిల్లర్ల వ్యవస్ధ ప్రభుత్వాన్ని కూడా శాసించే స్దాయికి చేరుకున్నదా? అందుకు బాధ్యులెవరు? మిల్లర్లు ప్రభుత్వాన్ని బెదించేంత స్థాయికి చేరుకోవడానికి కారకులెవరు? పాలకులా? లేక అధికారులా? అనేది కూడా తేలాల్సి వుంది. ఇక అదికారుల మరో విచిత్ర వైఖరి విడ్డూరంగా వుంటుంది. తెలంగాణలో చిన్నా చితకా బకాయిలు వున్న ఓ 800లకు పైగా మిల్లర్ల మీద కేసులు నమోదు చేశారు. నిజానికి వాళ్లంతా డిఫాల్టర్లు కాదు. కాని వారిని అదికారులే డిఫాల్లర్లుగా మార్చుతుంటారు? కొంత మంది అదికారుల చేష్టల మూలంగా న్యాయంగా, ధర్మంగా పనిచేసే మిల్లర్లు మాత్రమే కేసులు ఎదుర్కొంటున్నారనే వార్త నిజంగానే విచిత్రంగా వుంటుంది. అవునా అనే అనుమానం ఎవరికైనా కలుగుతుంది. కాని ఇది ముమ్మాటికీ నిజమని అలా కేసులు ఎదుర్కొంటున్న మిల్లర్లే అంటున్నారు. తాము ఎలాంటి అవకతవకలకు పాల్పడమని చెప్పడమే వాళ్లు చేసుకున్న పాపమైంది? తాము అడినంత ఇవ్వండి? మేం కేటాయించిన వడ్లు తీసుకోండి? వాటిని ఏం చేసుకున్నా ఫరవాలేదు? మాకు ఇవ్వాల్సింది ఇస్తే చాలు? అని కొంత మంది అధికారులు మిల్లర్ల మీద ఒత్తిడి తేవడం జరుతుందట! తర్వాత ఎలాంటి ఇబ్బందులు రాకుండాచూసుకుంటామని కూడా మాట ఇస్తారట? కాని అలా చేయడం ఎప్పటికైనా ముప్పే అన్న ఆలోచనతో కొంత మంది మిల్లర్లు ముందకు రారు. దాంతో వారిపై వెంటనే విలిలెన్స్ ఎంకొరీలు జరుతుంటాయి. వారిపై కేసులు నమోదు చేయబడుతుంటాయి. నిజాయితీగా వ్యహరించినందుకు అలా కేసులు పాలైన చిన్న చిన్న మిల్లర్లు 800 మంది వరకు వున్నారంటే పరిస్ధితి ఎలా వుందో అర్ధం చేసుకోవచ్చు. అదే పెద్ద పెద్ద మిల్లర్లు, యూనియన్ పేరుతో పెత్తనం చేసే మిల్లర్లు అ ంతా కలిసి సుమారు 341 మంది వుంటారు. వారంతా పెద్ద మొత్తంలో ప్రభుత్వానికి బకాయిలు పెడ్డట్లు మాజీ క మీషనర్ చౌహాన్ తేల్చారు. కాని ఆయన రిపోర్టు బుట్ట దాఖలైంది. ఈ 341 మంది సుమారు 15లక్షల టన్నుల బియ్యం ప్రభుత్వానికి బాకీ పడ్డారు. దాని విలువ సుమారు 6 వేల కోట్ల దాక వుండొచ్చని ఓ అంచనా? ఇంత పెద్ద మొత్తంలో వున్న బకాయి దారులను అధికారులు ముట్టుకోరు. ఎందుకంటే పెద్ద పెద్ద మిల్లర్లు పెద్దన లంచాలు ఇవ్వగలరు. అది లక్షలే కాదు, కోట్ల దాకా వుంటుంది. అందువల్ల ఆ మిల్లర్ల జోలికి ఎవరూ వెళ్లరు. ఇలా పెద్దఎత్తున బకాయిలు వున్న మిల్లర్లకు వచ్చే పంటకు వడ్లు కేటాయించొద్దని కూడా చౌహెూన్ ఆదేశాలు జారీ చేశారు. ఆ ఆదేశాలను అధికారుల బుట్ట దాఖలు చేశారు. మళ్లీ మళ్లీ వారికే వడ్లు కేటాయిస్తూపోతున్నారు. ఆ శాఖకు చెందిన ఉన్నతాదికారి మాటకు, ఆయన ఆదేశాలకు లెక్కలేదంటే ఇక ఈ విషయం ప్రభుత్వం దాకా వెళ్తు వెళ్తుంది. గత ప్రభుత్వంలో ఇదే జరిగింది. అప్పుడు కూడా సరిగ్గా మిల్లర్ల రాజకీయం మూలంగా అకున్ సబర్వాల్, సివి. ఆనంద్‌లు కూడా సివిల్ సప్లై శాఖను వదులుకోవాల్సి వచ్చింది. ఎంతో చిత్తశుద్దితో ఆ శాఖను గాడిలో పెట్టాలని ఆ సమయంలో ఇద్దరు అధికారులు ఎంతో కృషి చేశారు. ప్రభుత్వానికి బకాయిలు వసూలు చేయించేందుకు కసరత్తు చేశారు. మార్గాలు వేశారు. కాని ఆఖరుకు రాజకీయం పని చేసింది. ప్రభుత్వ పెద్దలు కూడా ఆనాడు మిల్లర్ల మాట విన్నారు. కమీషనర్ల నివేదికను ఆనాడు పట్టించుకోలేదు. ఇప్పుడూ పట్టించుకోవడ ంలేదు. ఆనాడు ఇద్దరు ఉన్నతాధికారులు, ఇప్పుడు చౌహాన్‌లో ట్రాన్స్‌ఫర్లు అయ్యారు. ఇక ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు సన్న బియ్యం ఇస్తోంది. ఎక్కడా ఆ పథకానికి ఇబ్బంది ఎదురౌతుందో అని ప్రభుత్వం మిల్లర్లకు భయపడుతోందన్న మాటలు వినిపిస్తున్నాయి. మిల్లర్ల మీద బకాయిల కత్తి వేళాడదీస్తే,మొదటికే మోసం వస్తుందన్న భయం ఎందుకు ఎదురౌతోంది? బకాయిలు చెల్లించకున్నా ఫరవాలేదు. వడ్లు ఇస్తాం బియ్యం ఇవ్వమంటే మిల్లర్లు సగం తింటున్నారు. అందులో సగం అధికారులకు పంచుతున్నారు. అరకొర బియ్యం ప్రభుత్వానికి అందిస్తున్నారు. ఇలా సివిల్ సప్లై అధికారుల అవినీతి తీరుతో మిల్లర్లు బలవంతులౌతున్నారు. ప్రభుత్వానికి రావాల్సిన బకాయిలకు ఎగనామం పెడుతున్నారు. ఇప్పటికైనా పాలకులు జోక్యం చేసుకోకపోతే మిల్లర్ల బకాయిలు గట్టలు,కొండలను మించిపోతాయేమో!!

**Printed, Published & owned by Katta Raghavender Rao,** Printed at S.V. Offset Printers, H. No. 4-6-65, S.T. Josephes High School,Kumarpalli Hanamkond, Warangal-01. Telangana State. & Published from, H.No.4-6-65, Opp. S.T. Josephes High School,kumarpalli, Hanamkonda, Warangal -506001. Telangana State.
**Editor : Katta Raghavender Rao, RNI No. APTEL / 2005/15537. E-mail :** netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999